



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త






epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346, పేజీలు : 12 వెల : 6.50


## సంక్రాంతి శుభాకాంక్షలు..

### జగనన్న పాలనలో..

# పరిశ్రమలు, ఉపాధి కల్పనలో క్రాంతి..
# రాష్ట్రానికి సంక్రాంతి..

గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బలభద్రపురం





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

మౌర్య ఆక్వెక్స్, భీమవరం



### భారీ, మెగా పరిశ్రమలు

గడచిన 55 నెలల్లో 311కి పైగా భారీ పరిశ్రమలు.. ఇప్పటికే 1.30 లక్షల మందికి ఉపాధి.. జీఐఎస్ సదస్సులో రూ. 13.11 లక్షల కోట్ల విలువైన 386 ఒప్పందాలు.. దీంతో మరో 6.07 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..

### ఎంఎస్ఎంఈలు

రాష్ట్రంలో 3.94 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు, రూ.30,000 కోట్ల పెట్టుబడులు.. 26.29 లక్షల మందికి ఉపాధి..! ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం రాష్ట్రంలో 54 క్లస్టర్ల ఏర్పాటు.. రీస్టార్ట్ ప్యాకేజీ ద్వారా ఎంఎస్ఎంఈలకు దాదాపు రూ. 2,087 కోట్ల ప్రోత్సాహకాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది..



రామాయపట్నం పోర్ట్



జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్

### పోర్టుల నిర్మాణం

పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఇప్పటికే ఉన్న 6 పోర్ట్‌లకు అదనంగా 4 క్రొత్త పోర్టుల నిర్మాణం.. సుమారు రూ. 16,000 కోట్ల వ్యయంతో శరవేగంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణం.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా అదనంగా 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 75,000 మందికి ఉపాధి..

### ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

మత్స్యకారుల ఉపాధికి ఊతమిస్తూ రూ. 4,000 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,00,000 మందికి ఉపాధి.. తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్ లేక ఒక ఫిషింగ్ హార్బర్..



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నమూనా



రామ్‌కో సిమెంట్, కొలిమిగుండ్ల, నంద్యాల

### ఎయిర్ పోర్టులు

రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా రూ. 3,200 కోట్లతో శరవేగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు.. ప్రత్యక్షంగా 5,000, పరోక్షంగా 80 వేల మందికి ఉపాధి.. గన్నవరం, కాకినాడ, వైజాగ్, రాజమహేంద్రవరం, తిరుపతి, కర్నూలు, కడప ఎయిర్ పోర్టుల విస్తరణ, అభివృద్ధి..

### పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల వెల్లువ..

గతంలో ఎన్నడూ లేని విధంగా భజంకాలు, బంగూర్లు, సింగ్వీలు, జిందాల్, బిర్లాలు, అదానీలు, ఆర్సిలర్ మిట్టల్, టాటాలు వీళ్లంతా మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు.. JSW స్టీల్, రాంకో సిమెంట్, సెంచురీ ఫ్యానల్స్, ATC టైర్స్, ఆదిత్య బిర్లా గార్మెంట్స్, డిక్సన్ టెక్నాలజీస్, గ్రీన్ లామ్ సౌత్, లారస్ ల్యాబ్స్, ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ మొ॥ భారీ, మెగా పరిశ్రమలు మరియు MSMEల ద్వారా రూ. 14.19 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 33.63 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..

**దేశంలో అత్యధిక GSDP వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వరుసగా 3 ఏళ్లు దేశంలోనే నెంబర్ 1 ర్యాంక్ సాధించడంతో పాటు మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులు..**

## మారుతున్న పారిశ్రామిక ముఖ చిత్రం.. రాష్ట్ర ప్రగతికి సోపానం...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం న్యూఢిల్లీలో పొంగల్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీ

ఆయన గోమాతకు పూలదండలువేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, నటి మీనా తదితరులు పాల్గొన్నారు. అలాగే లోక్‌కల్యాణ్‌మార్గ్ నివాసంలో ప్రధానిమోడీ గోవులకు ప్రత్యేక పూజలునిర్వహించారు. అంతేకాకుండా అక్కడకు వచ్చిన గోవులకు పశుగ్రాసం తినిపించారు. ప్రధాని హరిత లాన్లలో గోవులు సందడి సందడిగా తిరిగాయి. సాదాసీదాగా క్యాజువల్ డ్రెస్‌లో ఉన్న మోడీ గోవులకు దగ్గరుండి తినిపిస్తున్న దృశ్యాలు ఆయన నమోయాప్‌లో వైరల్ అయ్యాయి.

భోగి రోజున గోవులకు పశుగ్రాసం తినిపిస్తే సంవత్సరం అంతా మేలు జరుగుతుందని హిందూ సాంప్రదాయంలో అనాదిగా వస్తోంది. అందుకు అనుగుణంగానే మోడీ సంక్రాంతి సందర్భంగా గోవులకు తన నివాసంలో పశుగ్రాసం తినిపించారు.

# 'న్యాయ్' పోరాటం

మణిపూర్‌నుంచే రాహుల్‌గాంధీ ముంబయి వరకూ నిర్వహించతలపెట్టిన భారత్‌జోడోన్యాయ్ యాత్రను ఆదివారం ప్రారంభించారు. 2004లో తాను రాజకీయాల్లో చేరినప్పటినుంచి కూడా ఇలాంటి పాలనా విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని మోడీ ఇప్పటికీ మీ కన్నీరు తుడిచేందుకు ఈరాష్ట్రానికి రాలేదని, మీతో చేతులు కలిపి నడిచేందుకు ఆయన సుముఖంగా లేరని అన్నారు. బిజెపి రాజకీయాలవల్లనే మణిపూర్ తనపట్టును కోల్పోతున్నదని ఆయన గుర్తుచేసారు. 2004లో తానురాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత మొదటిసారిగా ఈప్రాంతానికి వచ్చానని చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇక్కడి పాలన యంత్రాంగం కుప్పకూలిందని, వ్యవస్థ పనిచేయడంలేదని ఆరోపించారు. గత ఏడాదిజూన్ 29వ తేదీ తర్వాతమణిపూర్ మణిపూర్‌లా లేదని రాష్ట్రాన్ని తెగలమధ్య చిచ్చుపెట్టి రెండుగా చీల్చారని, విద్వేషాలను రగిల్చారని, లక్షలాది మంది ప్రజలు ఎన్నో కష్టనష్టాలు అనుభవించారన్నారు. తమ కళ్లముందే తమ వారిని హత్య చేయడం చూసిన ప్రజలు ఈ దురాగతాలను ఇప్పటికీ మరువలేకపోతున్నారన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ సంక్రాంతి

తన లక్ష్యమన్నారు.ప్రతి ఒక్కరికి కచ్చితంగా సంక్షేమాన్ని అందిస్తామన్నారు.ఎన్ని సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటిని దాదాపు పూర్తి చేసానన్నారు.మెనిఫెస్టోలో చెప్పకుండానే అనేక పథకాలను అమలు చేసామన్నారు.కులం,పార్టీ ,ప్రాంతం చూడమన్నారు.గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వ సర్వీసులను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించామన్నారు.సంక్షేమ పథకాలతో సహా ప్రభుత్వంతో ఏ పని అయినా అర్హత ఉన్న ఎవరైనా రైట్ రాయల్‌గా వెళ్లి తమ పనిచేయమని కోరవచ్చున్నారు,వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు ఏళ్ల పూర్తయిన సందర్భంగా సిఎం జగన్ ట్వీటరు వేదికగా చేసిన ట్వీట్‌లోను,సీఎంవో ద్వారా విడుదలైన ప్రకటనల్లో సిఎం జగన్ తన నాలుగేళ్ల పాలనకు ఎంతగానో సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించి, సంక్షేమ పాలన పూర్తి చేయడం వెనుక నిరంతరం మీఅండ ఉండటం సంతోషంతోగా ఉందన్నారు.మీరు చూపిన ప్రేమ,మీరు అందించిన ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు అవుతోందన్నారు.మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గడిచిన నాలుగేళ్లలో 95శాతానికిపైగా హామీలు అమలు చేసామన్నారు. రాబోయే రోజుల్లో మీకు మరింతగా సేవ చేస్తానన్నారు. మీ ప్రేమాభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు మరొక్కసారి అందరికి కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నానని ట్వీట్‌లో స్పష్టం చేసారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.ఈ నాలుగేళ్లలో పజల ఖాతాల్లోకి నేరుగా రూ.రెండు లక్షల కోట్లు వరకు ,పరోక్షంగా సుమారు రూ.1లక్షకోట్లు వరకు జమ చేసామన్నారు. రాష్ట్రంలోని 98శాతం ఇళ్ళకు ఏదో ఒక విధంగా ప్రభుత్వ పథకాలు అందాయని సీఎం జగన్ వివరించారు.ప్రజలకు ఏ కష్టమెచ్చినా ప్రభుత్వం అండగాఉంటుందన్న భరోసా ఇవ్వగలిగామన్నారు.ఇంకా మంచి చేయడానికి మీ ముఖ్యమంత్రిగా, కుటుంబసభ్యుడిగా మరింత తాపత్రయ పడుతున్నామన్నారు.ప్రజా శ్రేయస్సు,రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పరిపాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలియచేసారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్దికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజవేయదని స్పష్టం చేసారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఆ ఉద్దేశంతోనే రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నా మనా న్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు..గత ప్రభుత్వంలో మాదిరిగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా,మీ ఊరిలోనే మీ ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందిస్తున్నా మన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్,ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రతి పిహెచ్ సీలో ఇద్దరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నా మన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఒక్క పోస్టు ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా 53,126 మందికిపైగా వైద్యసిబ్బందిని నియమించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సగటున దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4శాతం మాత్రమే కావడం మనకకు గర్వకారణమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా వచ్చే జనవరి1 నుంచి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తా మన్నారు. ఫ్యామిలీ డాక్టర్ సూచనమేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజీ క్లినిక్కులకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్‌ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే ప్రపంచ ఆరోగ్య సంస్థ,జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామన్నారు.ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాల సందర్భంగా కళా సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి,పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు సీఎంజగన్‌కు సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి,డిప్యూటీ సీఎంలుకొట్టు సత్యనారాయణ, నారాయణస్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్, వైకాంగ్రెస్ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి,ఎంపీ నందిగం సురేష్ పలువురు ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఆదివారం అహ్మదాబాద్‌లోని జగన్నాథ ఆలయాన్ని సందర్శించి గోపూజ చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# పల్లెల అభివృద్ధి

చేస్తున్న ఇ- క్రాపింగ్ వంటి డేటాను కుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు,ఇలా గ్రామాల్లోని ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఇంటర్నెట్ పనితీరుపై అధికారులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలన్నారు.పనితీరు సమర్థవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, యునెస్కోవంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సి వుందన్నారు.ఈ క్రమంలో మనం ఎంత వరకుఎంత వరకు లక్ష్యాలను చేరుకుంటున్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు.లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు.వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి విషయంలో నిశిత పరిశీలన చేయాల్సి వుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు.ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.ఇదే సందర్భంలో డేటాను సేకరించడంతో పని పూర్తయిందనుకోకూడదన్నారు.సేకరించిన డేటా ద్వారా మనం తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయన్నారు. 600లకు పైగా సేవలు అందుబాటులో ఉంచామన్నారు.ఇప్పుడు వాటిని విస్తరించామ న్నారు. కనీసంగా 300వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నా మన్నారు. అయితే ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసర మన్నారు. ప్రభుత్వపరంగా ప్రజలకు అందవలసి సేవలన్నింటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండా లన్నారు. అలా జరిగినప్పుడు వ్యవస్థ గాటిలో ఉంటుందన్నారు.ఈ విషయంలో స్థానిక సంస్థల, జిల్లా,మండల పరిషత్తు చైర్మన్లు,ఎంఎల్‌ఎలుఎంపీలు,ఎంఎల్‌సీలు, మంత్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇక్కడే సచివాలయ వ్యవస్థను మనం ఎంతప్రణాళికాయుతంగా ఒక నిర్మాణాత్మాకంశంగా నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్.డిజిటల్ వ్యవస్థలను పటిష్టంగా, నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అమలు చేస్తామన్నారు.

పల్లెకు పట్టణానికి తేడా లేకుండా సాంకేతిక మార్పులు గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు. ఈ వ్యవస్థకు మంచి గుర్తింపును తీసుకున వచ్చే దిశలో వాలంటీర్లు పనిచేస్తున్నారన్నారు.ఈ క్రమంలోనే గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వారి సేవలకు,వారు చేస్తున్న పనికి అత్యంత గుర్తింపును ఇవ్వాలన్నారు.ఈ క్రమంలోనే గ్రామస్థాయి నుంచి వాలంటీర్లను ప్రభుత్వం సముచిత రీతిన ప్రతి ఏటా సత్కరిస్తుందన్నారు.ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచా మన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు.ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామ సచివాలయసిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు..ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలవద్ద ఆ నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:14/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 763957
2nd Prize Rs.7000/- 45838
3rd Prize Rs.3500/-
37002 39001 40063 42015 60560
62978 72725 74981 84118 94916
4th Prize Rs.200/-
1790 2434 4687 4899 5718 5763 6769
8476 8533 8842
5th Prize Rs.100/-
0517 1391 2979 4424 5070 5462 5734
8089 8463 9904
6th Prize Rs.50/-
0066 1607 2773 3860 5478 6794 9213
0070 1646 2796 4113 5517 6946 9319
0090 1935 2841 4167 5666 7003 9457
0189 1969 2931 4259 5680 7011 9460
0288 2041 2971 4416 5742 7059 9606
0354 2139 3138 4432 5786 7067 9647
0456 2162 3179 4646 6315 7102 9654
0530 2169 3303 4682 6334 7235 9687
0612 2174 3358 4785 6417 7526 9690
0660 2183 3440 4855 6479 8556 9945
0899 2234 3551 4864 6502 8631
0926 2255 3633 4921 6506 8637
0931 2316 3668 4976 6512 8667
0944 2457 3799 5298 6718 9067
1549 2547 3848 5413 6786 9135

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 233246
2nd Prize Rs.7000/- 62616
3rd Prize Rs.3500/-
09645 11044 40409 40562 45607
48948 71339 72234 75433 96109
4th Prize Rs.200/-
1059 1288 2874 2957 3382 5453 5921
7262 7976 9336
5th Prize Rs.100/-
2150 3093 4079 4790 5099 6220 6261
6488 7032 9094
6th Prize Rs.50/-
0073 1206 2253 4100 5611 7594 9306
0168 1208 2442 4221 5615 7736 9329
0265 1213 2551 4254 5638 7829 9451
0299 1249 2564 4262 5701 7859 9478
0315 1251 2589 4391 5974 8008 9655
0399 1307 2748 4625 6036 8029 9716
0493 1376 2765 4725 6305 8162 9793
0550 1409 3101 4828 6370 8297 9806
0568 1436 3458 4879 6649 8409 9814
0618 1498 3649 4964 6892 8566 9835
0742 1502 3780 5025 6971 8635
0896 1705 3843 5220 7150 8902
0912 1941 3952 5258 7182 8942
1010 1958 4022 5470 7185 8999
1129 2195 4046 5577 7374 9071

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:14/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 752198
2nd Prize Rs.7000/- 00374
3rd Prize Rs.3500/-
00726 17927 28943 37202 45804
57172 75528 79008 85921 92293
4th Prize Rs.200/-
0668 0820 2454 2513 2796 3224 5428
5889 8907 9981
5th Prize Rs.100/-
0531 1329 1535 3479 4003 4407 5624
8697 8917 9596
6th Prize Rs.50/-
0102 1687 3565 4945 5728 7068 8958
0161 1840 3569 4964 5831 7251 8985
0208 1935 3603 5105 6055 7434 9062
0297 2094 3759 5126 6073 7492 9166
0384 2132 3866 5187 6127 7512 9235
0523 2150 3930 5207 6406 7599 9361
0637 2155 3948 5450 6552 7635 9636
0646 2230 4087 5457 6592 7757 9728
0662 2243 4122 5501 6636 7777 9916
0774 2504 4206 5542 6687 7873 9998
1017 2604 4273 5566 6765 7902
1321 2683 4347 5591 6767 7984
1338 2905 4592 5630 6814 8341
1481 2977 4638 5652 6871 8406
1571 3514 4863 5726 7001 8673

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 528862
2nd Prize Rs.7000/- 48245
3rd Prize Rs.3500/-
03328 05627 30728 31261 32250
34383 43653 73433 73936 80538
4th Prize Rs.200/-
2064 2495 3216 3230 4277 4384 6038
7043 8314 8522
5th Prize Rs.100/-
3249 4779 6036 6074 6449 6506 6980
7663 8768 8941
6th Prize Rs.50/-
0107 1937 2859 4286 6373 7612 9422
0591 1962 2982 4606 6383 7687 9430
0612 2042 2998 4891 6451 7974 9452
0613 2082 3188 4949 6452 8121 9514
0654 2239 3291 5085 6571 8198 9565
0754 2289 3330 5130 6621 8399 9642
1086 2360 3352 5156 6639 8527 9751
1191 2375 3445 5284 6653 8791 9762
1212 2381 3577 5526 6957 8803 9964
1214 2428 3658 5853 7004 8890 9986
1427 2465 3774 5967 7023 8905
1550 2560 3934 6068 7091 9010
1727 2651 4044 6201 7093 9122
1925 2680 4096 6337 7168 9158
1931 2848 4274 6367 7246 9304

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:14/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 214342
2nd Prize Rs.7000/- 12686
3rd Prize Rs.3500/-
13295 30813 53727 69701 72471
84593 85441 86645 91171 97921
4th Prize Rs.200/-
0161 1778 1989 4043 4613 6282 7390
8729 8890 9405
5th Prize Rs.100/-
0110 1109 2899 3582 3736 4767 4891
5918 8408 9065
6th Prize Rs.50/-
0033 1540 2782 4772 6239 7705 9110
0045 1640 2940 4826 6413 7746 9239
0195 1656 3059 4943 6420 7759 9252
0261 1701 3124 5050 6429 7828 9312
0407 1750 3139 5084 6523 8007 9381
0433 1853 3728 5278 6541 8016 9428
0441 1958 3777 5346 6575 8188 9438
0518 2076 3801 5541 6745 8289 9643
0784 2080 3878 5551 6784 8318 9892
0793 2169 4053 5634 6869 8624 9931
0897 2182 4109 5674 6971 8827
0921 2458 4221 5912 7080 8886
1024 2543 4255 5936 7255 8918
1470 2551 4384 5974 7550 8952
1530 2609 4628 6100 7628 9011

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 948634
2nd Prize Rs.7000/- 54874
3rd Prize Rs.3500/-
05966 08707 26722 29346 41030
44764 89615 93492 95490 96527
4th Prize Rs.200/-
1209 1617 1643 2014 3682 4179 5381
5853 5879 7759
5th Prize Rs.100/-
1071 1640 4998 5150 5904 5954 6886
8374 8770 8798
6th Prize Rs.50/-
0127 1464 2821 4364 5761 7559 8966
0188 1534 2936 4501 5783 8150 9024
0385 1605 2939 4507 5916 8204 9031
0745 1620 3009 4570 6100 8229 9096
0806 1639 3159 4652 6126 8352 9334
0816 1680 3309 4732 6360 8557 9565
0875 1757 3329 4820 6727 8616 9602
0897 1803 3596 4867 6835 8643 9719
0914 1927 3607 4893 7034 8666 9757
0961 2244 3676 4961 7089 8681 9897
0963 2328 3826 5016 7121 8704
1115 2373 3852 5431 7135 8742
1249 2529 3993 5510 7156 8807
1274 2718 4038 5523 7439 8930
1320 2778 4113 5593 7460 8936

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:14/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 189325
2nd Prize Rs.7000/- 06929
3rd Prize Rs.3500/-
01512 04726 06354 26097 28540
48887 70230 73352 96206 98595
4th Prize Rs.200/-
1768 2935 3146 4722 5640 7101 7337
8038 8238 8927
5th Prize Rs.100/-
0082 0305 1452 4398 5280 6480 7475
8897 9506 9838
6th Prize Rs.50/-
0096 1179 2725 3961 5467 7071 8674
0173 1283 2765 4001 5473 7072 8734
0181 1354 3056 4036 5481 7122 8735
0185 1542 3195 4157 5510 7154 8875
0187 1576 3252 4549 5575 7306 9307
0225 1729 3271 4561 5597 7312 9320
0264 1837 3426 4595 5866 7402 9389
0457 2088 3571 4653 5986 7454 9399
0471 2122 3574 4819 6028 7522 9489
0528 2153 3613 4925 6053 7535 9654
0772 2163 3657 4941 6514 7824
0981 2225 3743 4982 6553 7940
1009 2264 3843 5061 6672 7946
1153 2455 3908 5329 6942 8351
1164 2560 3953 5361 7033 8545

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 859833
2nd Prize Rs.7000/- 53214
3rd Prize Rs.3500/-
15093 17831 31141 41274 42967
53900 77857 81513 86778 91648
4th Prize Rs.200/-
1355 2142 2844 5275 6363 6612 8179
9146 9391 9714
5th Prize Rs.100/-
0132 0599 1068 1399 1468 2191 2758
3677 5463 9959
6th Prize Rs.50/-
0042 1899 3637 5027 6339 8081 9165
0054 1999 3640 5034 6349 8146 9199
0077 2247 3714 5059 6391 8168 9224
0217 2399 3735 5342 6540 8186 9235
0362 2597 3868 5371 6745 8224 9398
0376 2705 3895 5402 6757 8493 9637
0417 2751 3914 5601 6877 8557 9661
0726 2877 4133 5606 6930 8600 9847
0865 2900 4181 5658 7009 8631 9854
1023 2953 4190 5717 7587 8652 9970
1181 2962 4346 5825 7590 8755
1411 2963 4459 5864 7642 8819
1665 3055 4598 6034 7799 8890
1738 3460 4794 6201 7919 8915
1860 3532 4928 6302 8080 9108

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:14/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 432200
2nd Prize Rs.7000/- 83500
3rd Prize Rs.3500/-
04418 12788 20546 39178 39221
42197 44548 51419 52455 73015
4th Prize Rs.200/-
2824 4382 4998 5563 5762 5991 6051
6531 6596 9731
5th Prize Rs.100/-
0785 1088 3236 3247 3969 4206 6256
7172 8767 9079
6th Prize Rs.50/-
0011 1707 3209 5170 6279 7697 9233
0057 1842 3282 5293 6377 7778 9266
0089 2145 3588 5301 6417 8025 9345
0203 2307 3789 5319 6454 8042 9370
0419 2354 3959 5411 6469 8131 9392
0497 2435 4020 5446 6546 8511 9460
0519 2548 4035 5461 6635 8596 9497
0548 2631 4037 5663 6728 8664 9560
0624 2643 4099 5712 6813 8888 9646
0827 2658 4116 5749 6913 8926 9977
0915 2706 4335 5931 6983 8941
1114 2898 4357 6046 7138 9003
1270 2969 4721 6119 7145 9059
1431 3008 4770 6134 7335 9132
1586 3114 5146 6250 7424 9219

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 632965
2nd Prize Rs.7000/- 57129
3rd Prize Rs.3500/-
12561 15437 18620 26641 33381
48554 57298 62499 68363 71320
4th Prize Rs.200/-
0755 3928 4102 5432 5799 5908 7137
7338 8665 8877
5th Prize Rs.100/-
2658 3291 6124 6162 6236 6740 7231
7481 8585 9054
6th Prize Rs.50/-
0172 1801 3131 4687 5479 7909 9367
0297 1828 3184 4759 5521 8014 9424
0429 1969 3321 4824 5605 8071 9451
0494 2094 3378 4828 5658 8139 9463
0631 2259 3401 4831 6083 8253 9566
0820 2390 3479 4843 6397 8339 9642
0851 2534 3545 4861 6651 8352 9682
0873 2682 3780 4937 6890 8436 9698
0902 2711 3893 4987 6896 8541 9729
0941 2726 4057 5008 6970 8568 9912
1324 2795 4229 5075 6994 8635
1415 2805 4277 5076 7011 8710
1455 2898 4404 5088 7121 9200
1473 3076 4550 5199 7601 9217
1538 3083 4605 5317 7816 9273

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:14/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 351809
2nd Prize Rs.7000/- 95598
3rd Prize Rs.3500/-
16421 16950 27641 38235 49871
51167 51948 73435 84366 84945
4th Prize Rs.200/-
0955 1258 2443 3289 5677 6501 8644
8880 8925 9487
5th Prize Rs.100/-
0533 1162 1283 1911 4509 6457 6645
7058 9277 9969
6th Prize Rs.50/-
0121 1422 2833 4607 5875 7567 8700
0367 1427 2922 4710 5939 7623 8830
0536 1693 2950 4981 6022 7667 9027
0701 1710 3104 4997 6058 7675 9147
0752 1821 3138 5103 6134 7680 9240
0764 1933 3155 5137 6178 7876 9468
0821 1939 3188 5172 6553 8027 9583
0877 2025 3228 5197 6607 8104 9708
0987 2084 3274 5322 7137 8107 9776
0997 2115 3348 5417 7138 8141 9783
1106 2147 3534 5634 7167 8207
1113 2355 3792 5636 7221 8365
1196 2361 3901 5764 7254 8411
1324 2618 4003 5809 7421 8450
1372 2637 4577 5832 7498 8627

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 315991
2nd Prize Rs.7000/- 83416
3rd Prize Rs.3500/-
15481 26417 26916 37424 48361
59725 61772 72670 83764 94435
4th Prize Rs.200/-
0420 1137 2349 5049 5910 6177 6518
7485 8467 8987
5th Prize Rs.100/-
0458 1878 3168 6125 6743 6904 8481
8484 8887 9483
6th Prize Rs.50/-
0176 1251 2559 4341 5285 6559 8321
0231 1373 2604 4361 5323 6644 8497
0471 1400 2857 4365 5384 6774 8626
0514 1456 2944 4382 5405 6823 8699
0632 1700 3006 4465 5551 6943 8862
0748 1760 3065 4554 5773 7090 9007
0764 2030 3228 4585 5811 7137 9089
0782 2067 3230 4777 5829 7438 9180
0825 2148 3363 4846 6080 7464 9189
0954 2221 3368 4939 6186 7467 9282
1042 2276 3377 4970 6276 7496
1069 2411 3507 5048 6315 7502
1079 2443 3632 5069 6333 7625
1105 2470 3765 5137 6419 7957
1150 2478 3933 5156 6444 8317

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' తీర్పు రేపు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా తనపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కొట్టేయాలంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 16 తీర్పు వెలవరించనుంది.ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన కేసును, స్కిల్ డెవలప్‌మెంట్ కేసుల చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లు ఈ నెల 17,19వ తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణకు రానున్నాయి. సుప్రీం కోర్టు వాటికంటే ముందే 17-ఏపై నిర్ణయాన్ని వెలువరించనున్నది. హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి గడిచిన ఏడాది సెప్టెంబరు22న తీర్పు ఇచ్చారు. దీనిపై ఆ మరుసటి రోజేచంద్రబాబు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసారు.దాన్ని త్వరగా విచారణకు స్వీకరించాలని చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ్ లూథ్రా సీజెఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందుకు వెళ్లారు.ఈ కేసు అదే నెల 27న జస్టిస్ సంజీవ్ ఖన్నా,జస్టిస్ ఎస్‌వీఎస్ భట్‌ల ధర్మాసనం ముందుకు వచ్చింది.

# కోడి గెలిచింది!

డబ్బులు వసూళ్లు చేశారు. మొదటి రోజు కావడంతో కొంత సందిగ్ధత నెలకొన్న ఆలస్యంగా ప్రారంభమైన పందాలు క్షణాల్లోనే ఊపందుకున్నాయి. పందెం రాయుళ్లకు కావాల్సిన సకల సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పందెం రాయుళ్లతో పాటు కొందరు నేతలు కూడా వీటిని తిలకించేందుకు తరలివచ్చారు. సంక్రాంతి సంబరాలకు పేరెన్నికగన్న జిల్లాల్లో వందల సంఖ్యలో పందాలు జరగ్గా లక్షల్లో చేతులు మారాయి. ముందుగా కఠిన చర్యలు పూనుకున్న పోలీసులపై చూసి చూడనట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో జంకూ బొంకూ లేకుండా బహిరంగంగానే పందాలు నిర్వహించారు. కోడి పందాలు, గుండాట, పేకాట ఆడుతూ మొత్తంగా కోట్లల్లో చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పందాలు రెండో రోజు మరింత ప్రతిష్టాత్మకంగా జరిగేందుకు అవకాశం ఉంది. పందాలవద్ద స్టాల్స్‌ని కూడా ఏర్పాటు చేసి అధికార పార్టీ నేతలే వాటిని ప్రారంభించారు.

# చంద్రబాబు

శ్రీమాన్, కనుమూరి హైమావతి, సుచరిత నారావారిపల్లికి చేరుకున్నారు. ఆదివారం వీరంతా భోగి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చంద్రబాబు రాకను పురస్కరించుకుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధరరావు, మాజీ ఎంఎల్‌ఏ సుగుణమ్మ, మాజీ ఎంఎల్‌సి దొరబాబు, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్, పలువురు టిడిపి నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

తేది : 15-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం, శ్రావణ కార్తె
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.చవితి తె.04.59, పంచమి రా.2.17
శతభిష ఉ.8.06, వ.మ.1.59-3.27
దు.మ.12.47-1.32, 2) మ.3.01-3.46
శుభసమయం - ఉ.6.00-6.50,
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు.

**వృషభం:** మీపై మీ వైరి వర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు.

**మిథునం:** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. అదృష్టం కలిసి వస్తుంది.

**కర్కాటకం:** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వాటిని నేర్పుగా ఉపయోగించుకోండి.

**సింహం:** వృత్తి ఉద్యోగ వ్యాపార సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి.

**కన్య:** ఒకానొక ప్రయాణం మీకు అనుకూలంగా మారుతుంది. నరఘోష అధికంగా ఉంటుంది.

**తుల:** విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.తలపెట్టిన కార్యంలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఇతరులను మెప్పించి మీ పనులు సానుకూల పరచుకుంటారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి.

**ధనుస్సు:** ఒక ఆహ్వానానికి, ప్రకటనకు లేదా ఉత్తరానికి మీరు ప్రతిస్పందిస్తారు.

**మకరం:** కార్యాలయంలో నూతనోత్సాహంతో శ్రమించి మంచి ఫలితాలు సాధిస్తారు.

**కుంభం:** సాంకేతిక లోపాల వలన మీకు అందవలసిన సమాచారం సకాలంలో మీకు చేరకపోవచ్చు.

**మీనం:** వృత్తి సంబంధమైన అభివృద్ధిలో ఆటంకాలు తొలగిపోతాయి. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది :16-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం, శ్రావణ కార్తె
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.11.58, పూర్వాభాద్ర తె.6.09
ఉత్తరాభాద్ర తె.4.38,వ.మ.3.09-4.38
దు.ఉ.9.03-9.48, 2) రా.10.28-11.13
శుభసమయం-ఉ.7.10-7.40,
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా ముందు జాగ్రత్త వహించండి.

**వృషభం:** ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు.

**మిథునం:** వ్యాపారానికి, ఉద్యోగానికి సంబంధించిన ఒక ఉపయోగకరమైన సమాచారాన్ని మీరు అందుకుంటారు.

**కర్కాటకం:** మాట తొందరపాటు మిమ్ములను ఇబ్బందులకు గురి చేసే సూచనలు ఉన్నాయి.

**సింహం:** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**కన్య:** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. దైవానుగ్రహం అన్ని వేళలా అండగా ఉంటుంది.

**తుల:** గృహ సమస్యల నుండి బయటపడతారు. వెన్నునొప్పి బాధించే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం:** కనిపించని కృతజ్ఞత కొరకు ఎదురు చూసి నిరాశ పడతారు. ఆర్థికంగా బాగుంది.

**ధనుస్సు:** మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి. శుభవార్తా శ్రవణం చేస్తారు. వస్తు కొనుగోలు.

**మకరం:** కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆర్థికంగా లాభాలు పొందుతారు.

**కుంభం:** సంస్థలో మీ సహచరుల సౌజన్యంతో కలిసి కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం:** వివాదాలకు విభేదాలకు దూరంగా ఉండండి. కుటుంబంలో ఒకరి ఆరోగ్యం నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

షిండే శివసేనలో చేరిన కేంద్ర మాజీమంత్రి మిలింద్ దేవర 9లో

రేపు ప్రధాని మోడీ లేపాక్షి సందర్శన 10లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346, పేజీలు : 12 వెల : 6.50






## శుభాకాంక్షలు

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ బుధవారం

# రాష్ట్రంలో సంక్షేమ సంక్రాంతి

### కుటుంబ సమేతంగా పండుగ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్
### రైతులకు పూర్తిస్థాయిలో సాయం అందిస్తున్నామన్న సిఎం
### అలరించిన గోదాకల్యాణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఒక కుటుంబం సుఖఃసంతోషాలతో ఉండాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వరునికి సిఎం జగన్ దంపతులు తొలిపూజలు చేసారు. శ్రీతిరుమల వెంకన్న ఉత్సవ మూర్తి పూజలు చేసారు. అపూర్వంగా జరిగిన ఈ వేడుకలో చిన్నారులతో సిఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన కళాకారులను స్వయంగా సిఎం జగన్ దంపతులు అభినందించారు. గంగిరెద్దులను ముద్దాడారు. నవజాత శిశువు ఒక తల్లి సిఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయ సిద్దంగా నామకరణం చేసారు. హరిదాసులకు సిఎం జగన్ దంపతులు మేర(సారే) సమర్పించారు. భారతీ రెడ్డి పావురాలు ఎగురవేసారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు.
ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సిఎం జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి


ఆదివారం విజయవాడలో భోగి వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్ దంపతులు, ఎమ్మెల్యేలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వ్యవసాయరంగానికి చెందిన అధికారులు, సిఎంవో అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికి మంచి జరగాలన్నదే ≫2


ఆదివారం న్యూఢిల్లీలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా గోపూజ చేస్తున్న ప్రధాని మోడీ

## సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 14:** దేశ రాజధానిలో ప్రధానిమోడీ కేంద్ర మంత్రి ఇంట జరిగిన సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారు. కేంద్ర మంత్రి తమిళనాడుకు చెందిన ఎల్ మురుగన్ నివాసంలో తమిళ సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ప్రధాని తమిళ సాంప్రదాయాలను గౌరవిస్తూ పంచెకట్టులో రావడం విశేషం. కేంద్రమంత్రి మురుగన్ నివాసంలోనే ≫2

# నగరాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

### గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగం
### ప్రతి సంక్షేమ కార్యక్రమం లక్ష్యాలు సాధించే దిశలో సాగాలి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పల్లెను పట్టణాలకు, నగరాలకు దీటుగా సమస్త ఆధునీక సదుపాయాలు కల్పించే దిశలో ఎపి ప్రభుత్వం చర్యలుచేపట్టింది. ప్రతి పల్లెలోను విధిగా అంతర్జాలయం వ్యవస్థ, డిజిటల్ గ్రంథాయాలను ఏర్పాటు చేసేందుకు నిర్దిష్ట వ్యవధిని ఏర్పాటు చేసుకుంది. పల్లెల ప్రగతి కోసం అమలు చేస్తున్న కార్యాచరణను సిఎం జగన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ వ్యవస్థ అందిస్తున్న సమాచారాన్ని అనుసరించి అధికారులతో సిఎం టచ్‌లో ఉంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో మెరుగైన సేవలను అందించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతో పాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు బాగుండేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజా ఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ వ్యవస్థలో మౌలిక దిశలో మార్పులు అమలుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు.
ఈ క్రమంలో అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్దాయి సంస్దల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్ద నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు.
మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ≫2


ఆదివారం నారావారిపల్లెలో చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

## సొంతూరు సంబరాలకు చంద్రబాబు

**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సొంతూరు నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లికి చేరుకున్నారు. సంప్రదాయానుసారం ప్రజలంతా ఏడాదికి ఒక మారు తమ స్వగ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలనే చంద్రబాబు ముందుగా తను ఆచరిస్తూ వస్తున్నారు. సంక్రాంతి సంబరాలకు ఇప్పటికే నారా భువనేశ్వరీ, నందమూరి వసుంధర, నారా దేవాన్ష్, నందమూరి రామకృష్ణ, నారా ఇందిర, తేజశ్వనీ, లోకేశ్వరీ, ≫2


ఆదివారం మణిపూర్‌లో భారత్ జోడో యాత్రను ప్రారంభిస్తున్న ఖర్గే, రాహుల్ గాంధీ

## మోడీ అన్యాయ పాలనపై 'న్యాయ్' పోరాటం

### మణిపూర్‌లో మలిదశ భారత్ జోడోయాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీ
### మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేది కాంగ్రెస్సే: రాహుల్
### తౌబాల్‌లో ప్రారంభసభకు భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకి, ఆపార్టీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్‌కు మణిపూర్ భారత్‌లో అంతర్భాగంగా కనిపించడంలేదని, అంతర్గత సమస్యలతో రాష్ట్రంలో వందలాదిమంది నిరాశ్రయులు కాగా, లెక్కకుమించిన ప్రజలు మరణించినా ఇప్పటికీ ఆ రాష్ట్రంవైపు ప్రధానిమోడీ కన్నెత్తి చూడలేదని వాయనాడు ఎంపి ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఇంపాల్‌కు దక్షిణాన ఉన్న తౌబాల్‌లో భారత్‌జోడో న్యాయ్ యాత్రనుప్రారంభించిన తర్వాత హాజరయిన కార్యకర్తలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. హింసతో అట్టుడికిపోతున్న ≫2



# కోడి గెలిచింది!

### ● పత్తాలేని పోలీసులు ● అడ్డు అదుపు లేని జూదాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:** అనుమతులు లేవంటూ హెచ్చరించిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు పత్తా లేకపోవడంతో కోడి పందాల రాయుళ్లు చెలరేగిపోయారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న సంక్రాంతికి అనధికార అనుమతులుతో యదేచ్ఛగా పందాలు జరుగుతున్నాయి. కోడిపందాలతో పాటు మద్యం, గుండాట, పేకాట శిబిరాలతో తిరునాళ్ళను తలపించాయి. ఎక్కడికక్కడ పందాలు నిర్వహణకు బరులను ఏర్పాటు చేసిన జూదరులు అనుమతి లేదంటూ హెచ్చరికలు జారీ చేసినా ఏమాత్రం ఖాతరు చేయలేదు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా తరలివచ్చి పందాల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సిపి నాయకులు పట్టుబట్టి అనుమతులు ఇప్పించేందుకు ఒత్తిళ్లు తేవడంతో పోలీసులు చేతులెత్తేశారు. దీంతో కోడిపందాలవద్ద బడాబాబులు కార్లతో పాటు, వేలాది వాహనాలు బారులు తీరాయి. సందడిగా మారిన పందాల బరువు నిర్వాహకులు కోడి పందాలతోపాటు పేకాట, గుండాట, మద్యం అమ్మకాలకు పెద్ద మొత్తంలో ≫2

# ఓడలరేవు తీరంలో 'కైట్ ఫెస్టివల్'

### కళకళలాడిన సాగర తీరం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ మొదటి రోజైన ఆదివారం అంబేద్కర్ కోనసీమలోని ఓడలరేవు తీరంలో బీచ్ కైట్ ఫెస్టివల్ కోలాహాలంగా సాగింది. సాగర తీరంలో చిన్నారులు మొదలుకొని పెద్ద వారి వరకు పతంగులను ఎగురవేస్తూ ఉత్సాహంగా కనిపించారు. ఓ వైపు సాగర హోరు మరోవైపు పతంగుల జోరుతో ఓడలరేడు. తీరం కళకళలాడింది. మొన్నటి వరకు తెలంగాణాలో ఉన్న పతంగులు సంస్కృతి గోదావరి జిల్లాలకు విస్తరించింది. ఏడేళ్ల క్రితం ఓ చిరు ప్రయత్నంగా ప్రారంభమైన ఓడలరేవు బీచ్ కైట్ ఫెస్టివల్ నేడు కోనసీమకే కేంద్ర బిందువుగా మారింది.
కోనసీమ నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చిన పర్యాటకులతో ఓడరేవులో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ విజయవంతంగా సాగింది. ఫైట్ ఫెస్టివల్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాడి ధర్మారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అగ్నికుల క్షత్రియ సంఘం అమలాపురం తాలుకా అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ


ఆదివారం సందర్శకులతో నిండిపోయిన ఓడలరేవు తీరం

మూర్తి ప్రారంభించారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా మరింత ముందుకు వెళ్లే అవకాశంఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఓడలరేవు గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్న పెమ్మాడి రమేష్ ఈ బీచ్ కైట్ ఫెస్టివల్ విజయవంతానికి ప్రతీ ఏటా దాదాపు రెండువేల గాలిపటాలను ఉచితంగా బీచ్‌లో పంపిణీ చేస్తూ నిలుస్తున్నారని గ్రామస్థులు కొనియాడారు. బీచ్ కైట్ ఫెస్టివల్‌కు వచ్చిన పర్యాటకులకు ఆహార ఇబ్బంది కలక్కుండా దాదాపు రెండు వేల మందికి ఉచితంగా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమణ, పాల వెంకటేశ్వరరావు, కలిగిత ఏసురత్నం, మధుర లక్ష్మణ్, తాడి ధనుంజయ, తారడి ఉమా మహేశ్వరరావు, కొల్లు సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి14:** ఉన్నత చదువుల కోసం కోటీ ఆశలతో అమెరికా విమానం ఎక్కిన ఓయువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. అమెరికా వెళ్లిన రెండు వారాల్లోనే అనుమానస్పద స్థితిలో చనిపోయాడు. రూమ్‌లో ఆ యువకుడితో పాటు మరో యువకుడి మృతదేహాలను గుర్తించిన పోలీసులు.. ఇండియాలోని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. బాధిత కుటుంబం వెల్లడించిన వివరాల ప్రకారం. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గట్టు వెంకన్నకు ఒక కొడుకు, ఒక కూతురు... డిగ్రీ పూర్తి చేసిన కొడుకు గట్టు దినేశ్ ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లాడు.
16 రోజుల క్రితం వెంకన్న కుటుంబంతో సహా ఎయిర్‌పోర్టుకు వెళ్లి కొడుకుకు సెండాఫ్ ఇచ్చాడు. ఇంతలోనే దినేశ్ చనిపోయాడంటూ అమెరికా పోలీసుల నుంచి సమాచారం అందిందని వెంకన్న చెప్పాడు. దినేశ్ ఉంటున్న రూమ్‌లో ఇద్దరు యువకుల మృతదేహాలను గుర్తించామని చెప్పారన్నాడు. తన కొడుకు దినేశ్‌తో పాటు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరో యువకుడు చనిపోయాడని ఏం జరిగిందనే విషయం ఇంకా తెలియలేదని వివరించాడు.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస

# అనుకూలించని దౌత్యబంధం


అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్ అంటే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలకే కాదు ద్వీపకల్ప దేశాలకు సైతం అక్కసు పెరిగిపోతోంది. ఈర్ష్య అనుకోవాలో, లేక ఎదిగిపోతున్నదన్న దుగ్ధ అనుకోవాలో తెలియదు కానీ పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌నుంచి ఆసియాలోని అగ్రరాజ్యం చైనా దగ్గర్నుంచి అన్నింటికీ కూడా భారత్ కంటిలో నలుసే. తాజాగా భారత ప్రధాని లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు నోరుపారేసుకోవడం ఈకోవలోకే వస్తుంది. చిన్న దేశం అయినా ద్వీపకల్పం ప్రత్యేకించి పర్యాటకరంగంపైనే ప్రధాన ఆదాయ వనరుగా కొనసాగుతున్న దేశం. ఒక్క భారత్ నుంచే సాలీనా నాలుగైదు లక్షల మంది పర్యాటకులు వెళుతుంటారు. భారతీయులు పరిశుభ్రత పాటించరని ఆ చిన్న దేశం మంత్రులు చేసిన వ్యాఖ్యలకు వారు భారీ మూల్యమే చెల్లించుకున్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఓపక్క లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్ సైతం మా ద్వీపంలో మా ప్రధాని పర్యటిస్తే మీకేంటి నొప్పి అని ఘాటుగానే స్పందించినా మాల్దీవులు మాత్రం తన దౌత్యబంధాన్ని తెంచేసుకునే దిశలోనే వెళుతోంది. వాస్తవానికి ఆ దేశంలో గత ఎన్నికల నుంచీ కూడా భారత్‌పై అధికార పార్టీకి గుర్రుగానే ఉంది. ప్రత్యేకించి ఈ దీవుల్లో భారత మిలిటరీ స్థావరాలు సుదీర్ఘకాలం కొనసాగడంపైనే ఆదేశానికి సుతరాము నచ్చడంలేదు. తమ దేశసార్వభౌమ త్వంపై ఇతర దేశాల పెత్తనం ఏమిటని అదే నినాదంతో ప్రస్తుత అధ్యక్షుడు ఎన్నికల్లో గెలిచాడు. ఇండియా ఔట్ అనే నినాదాన్ని మొయిజ్జు బలంగా ఎన్నికల్లో వినిపించాడు. మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ వమ్మద్ సోలేహ్ ఇండియాఫస్ట్ అంటూ నినాదాలిచ్చారు. అధ్యక్షుడుగా వచ్చిన మహ్మద్‌మొయిజ్జు మొదటినుంచీ కూడా భారత్‌కంటే చైనావైపే మొగ్గుచూపిస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన మొదటినుంచీ కూడా భారత్ వ్యతిరేక చర్యలకు దిగుతూనే ఉన్నాడు. ఆదేశంలో ఉన్న భారత బలగాలు వెళ్లిపోవాలనే బలంగా చెపుతున్నాడు. ఇక చైనా పరంగా చూస్తే ఈ చిన్న ద్వీపకల్పంలో తన స్థావరాలను పటిష్టం చేసుకోవడం కోసం చైనా తనకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను సైతం అన్వేషిస్తున్నాడు. తన సతీమణి సాజీదా మహ్మద్‌తో కలిసి ఆయన చైనాకు వెళ్లాడు. ఈ వివాదానికి కేంద్ర బిందువులుగా మారిన ప్రజాప్రతి నిధులు సస్పెండ్ అయినా ఈ వివాదం మాత్రం ఎక్కడా సద్దుమణగలేదు. సరికదా రెండుదేశాల దౌత్యబంధంపై ప్రభావం చూపిస్తోంది. పర్యాటకరంగంపై ప్రభావం చూపించింది. ఎవ్వరూ మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు ప్రత్యేక ఉద్యమంగానే ప్రారంభించారు. అంతేకాకుండా ఈజ్‌మై ట్రిప్ వంటి సంస్థలు తమ విమాన బుకింగ్‌లను కూడా నిలిపివేసాయి. ఫలితంగా మాల్దీవుల పర్యాటక ఆదాయం మరింతగా పడిపోయింది. ఇంత జరుగుతున్నా అధ్యక్షుడు మొయిజ్జుకు తెలిసిరాలేదనే చెప్పాలి. చైనాకు వెళ్లి తమ దేశానికి పర్యాటకులను పంపించాలని, మా దేశంలో అన్ని వసతులు కల్పిస్తామంటూ ప్రాధేయపడటం ఆ దేశ సార్వభౌమత్వాన్ని మరొకరి వద్ద తాకట్టుపెట్టినట్లే భావించాలి. అందువల్లనే నష్టనివారణ కోసం మొయిజ్జు దంపతులు ఐదురోజులపాటు అధికారిక పర్యటనకు వెళ్లారు. భారత్ అంటే గిట్టని చైనా సహజంగానే మాల్దీవులను అక్కున చేర్చుకుంది. భారత్‌కు వ్యతిరేకంగా ఏచిన్న అవకాశం లభించినా చైనా వదులుకోదన్న సంగతి తెలిసిందే. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌ను చేర్చుకుంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సైతం పాక్‌కు వెన్నుదన్నుగా నిలుస్తోంది. భారత్ ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానానికి మోకాలడ్డుతోంది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు నిధులు ధారాళంగా ఇస్తామని ఎరవేసింది. ఇప్పుడు భారత్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగే మాల్దీవులను తనవైపునకు తిప్పుకుంది. దౌత్యపరమైన అంశాల్లోకూడా చైనా జోక్యం ఆదేశం పతనానికి అడ్డంపడుతున్నదని స్పష్టం అవుతోంది. పైకి ఈ మూడుదేశాలమధ్య త్రైపాక్షిక సంబంధాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని నీతులు చెపుతున్న చైనా భారత్‌పై మాల్దీవుల ప్రజాప్రతినిధులు చేసిన వ్యాఖ్యలను ఇప్పటివరకూ ఖండించలేదు. పైగా ఏదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా సహించబోమంటూ హెచ్చరికలు జారీచేసింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా చేయాల్సిన కుట్రలన్నీ చేస్తోంది. చైనా మాల్దీవుల మధ్య ఉన్న సంబంధాలు మరింత మెరుగుపడతాయని, కొత్త శిఖరాలకు చేరతాయంటూ ఆదేశానికి భరోసా కూడా ఇచ్చింది. భారత్‌పై వ్యతిరేకత వెళ్లగక్కిన మాల్దీవుల అధికార పార్టీకి గడ్డుకాలం దాపురిస్తోందన్నది మాత్రం మరిచిపోయింది. ఏకంగా అధ్యక్షుడిని పదవీచ్యుతి చేసేందుకే అక్కడి ప్రతిపక్షాలు నడుంబిగించాయి. మొయిజ్జుపై అవిశ్వాస తీర్మానానికి పిలుపు నిచ్చారు. మాల్దీవుల్లో స్థిరమైన విదేశాంగ విధానం కొనసాగాలంటే మొయిజ్జు గద్దెదిగిపోవాలన్న ఏకైక సందేశంతో ప్రతిపక్షాలు అవిశ్వాసంపై పనిచేస్తున్నాయి. ఆ దేశ పార్లమెంటరీ మైనార్టీ నాయకుడు ఆలీ అజీమ్ కనుసన్నల్లో ఈ అవిశ్వాసం వ్యవహారం నడుస్తోంది. అదే జరిగితే ప్రస్తుత అధ్యక్షుడు మొయిజ్జు తనంతతానుగా రాజీనామా చేయడమే ఆయన గౌరవాన్ని ఇనుమడింప చేసుకున్నట్లవుతుంది. అయితే మొయిజ్జు వ్యవహారశైలి చూస్తే విదేశీ జోక్యంతో అయినా తన పదవిని కాపాడుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే భారత్‌పై అనవసర వ్యాఖ్యలు చేసి మాల్దీవులు తన కొరివితో తానే తలగోక్కున్నట్లయిందనడం అతిశయోక్తి కాదనిపిస్తోంది.

తెలివిగలవారు ఎప్పుడూ కూడా ఇతరులు వైఫల్యం చెందిన చోట నుంచి విజయాన్ని సాధించడం ప్రారంభిస్తారు.



ఎల్‌స్టోన్

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



షేక్‌స్పియర్

# ప్రజావాక్కు



## హోమియోవైద్యంపై అవగాహన అవసరం

**ఒకప్పుడు** హోమియో వైద్యం చాలా చౌకగా లభించేది. ఇప్పుడు కార్పొరేట్ స్థాయికి వెళ్లింది. ప్రభుత్వాలు హోమియో ఆస్పత్రులు స్థాపించాలి. ఉచితంగా మందులు ఇవ్వాలి. సాధారణంగా ఇంగ్లీషు వైద్యంలో వ్యాధి తగ్గకపోతే, ప్రజలుహోమియో వైద్యాన్ని అనుసరిస్తారు. చాలా మొండి వ్యాధులు హోమియో వైద్యంతో చికిత్స చేయడం జరిగింది. కనుక ప్రతీజిల్లాలోనూ హోమియో ఆస్పత్రి తెరవాలి. హోమియో డాక్టర్లని నియమించాలి. ప్రైవేట్ హోమియో వైద్యానికివేలల్లో ఖర్చుఅవుతోంది. కెజిహెచ్‌లో హోమియో విభాగం ఉన్నప్పటికీని ఆశించినవిధంగా పని చేయడంలేదు. హోమియో వైద్యం చాలానెమ్మదిగా పనిచేస్తుందని చాలామంది ఆరోపిస్తుంటారు. కాని హోమియో మందు చాలా త్వరగా పనిచేస్తాయని రుజువు అయింది.

-వి.వివెకి, విశాఖపట్నం

## నిధులు కేటాయించాలి

**సంక్షేమ** పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులు కానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంత కన్నాకానేకాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది.

-వి.భాస్కర్‌రావు, బొబ్బిలి

## ప్రత్యామ్నాయ పార్టీలు ఉండాలి

**తాము** దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్రమోడీ. తాము గెలిచామన్న అహం కారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. హోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి.

-ఎం.శివరాజు, హైదరాబాద్

## పెరుగుతున్న వృద్ధుల సంఖ్య

**కాలం మారుతోంది.** వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. కొందరు వృద్ధులను చాలా మంది పిల్లలు రోడ్లపై, బస్టాండ్లలో వదిలేసి వెళ్లిపోతున్నారు. వారికి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు కట్టించాలి. ప్రైవేట్ వృద్ధాశ్రమాలు కట్టి, ప్రైవేట్ వ్యక్తులు బాగా ధనం సంపాదిస్తున్నారు. ఒకరి అవసరం, ధనం ఆర్జనకి పనికి రాకూడదు. డబ్బున్న వాళ్లసంగతి సరే. పేదవారి సంగతి ఏమిటి? ప్రతి జిల్లాలోనూ వృద్ధాశ్రమం, ఉచిత వైద్యం కల్పించాలి. పార్టీలు, కేంద్రరాష్ట్రాలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు నెలకొల్పి, ఆసరా లేని వృద్ధులను ఆదుకోవాలి. శరీరం పడిపోయినప్పుడు, అన్ని లాంచనాలతో మహాప్రస్థానం కలిగించాలి. ఎవ్వరూనిత్యయవ్వనునిగా ఉండిపోరని వృద్ధాప్యం బాల్యం యవ్వనంతరువాతవచ్చే స్థితినిఅందరూ గ్రహించాలి.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## గ్రంథాలయాలపై దృష్టి పెట్టండి

**రాష్ట్రంలో** ఉన్న పలుజిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల పరిస్థితి పాఠకుల్లో గుబులు పుట్టిస్తోంది. శిధిలావస్థలో కొన్ని గ్రంథాలయాలున్నాయి. బోర్డుసీలింగ్ ఊడటంతో పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే న్యూసిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా సరిపడే సిబ్బంది ఉండేలా ప్రభుత్వ అధికారులు స్పందించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## చదువులపై ఆంక్షలు ఎత్తివేయాలి

**అఫ్ఘానిస్థాన్** తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. నాటో, అమెరికా సేనలు అఫ్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలు పెట్టింది. ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్య ఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలను నిరాశకు గురిచేస్తుంది.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వ్యవసాయంలో ప్రైవేటు జోక్యాన్ని నివారించాలి

***రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి, దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి.***

**బొల్లిముంత సాంబశివరావ**

దేశంలో కార్పొరేట్ సంస్థల అధిపతులు ప్రపంచ ధనవంతుల జాబితాలో స్థానం పొందితే, దేశానికి అన్నం పెట్టే రైతులు మాత్రం ఆత్మహత్యల జాబితాలోకి చేరుతున్నారు. ఈ జాబితా నిరంతరం పెరుగుతూ ఉండి ప్రజాతంత్రవాదులు, రైతాంగ ప్రయోజనాలు కోరుకునే మేధావులు, జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎవరు కాదన్నా ఔనన్నా భారతదేశం వ్యవసాయక దేశం. 68% ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో నేడు కూడా 14.5%వాటా కలిగి ఉంది. 2020 లెక్కల ప్రకారం దేశ మొత్తం కార్మికుల్లో 41.48% వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. భారతదేశంలో జరిగిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 12% రైతుల ఆత్మహత్యలున్నాయి. దాదాపు 68% మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తున్న దేశ వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడానికి, రైతులు బలవన్మరణాల పాలు కావడానికి కారణమేమిటి? ఆ కారణాలు తెలిసినప్పుడే సంక్షోభ మూలాలు అర్థమౌతాయి. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికారాన్ని చేతులుమార్చుకున్న దేశీయ పాలకులు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు, విదేశీ గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు అధికార మార్పిడితోనే ప్రారంభించారు. దేశీయ బడాబూర్జువా వర్గం సామ్రాజ్యవాదానికి దళారీ వర్గంగా వలసపాలన దగ్గర నుంచి నేటి వరకు పనిచేస్తూనే ఉంది. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని దేశీయ ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించటానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. 1951 సెప్టెంబర్ 27న వ్యవసాయ శాఖ నిర్వహించిన సదస్సులో దేశంలోని భూములు, పంటలు, వాతావరణాలను పరిగణలోకి తీసుకుని భారతీయ వ్యవసాయాన్ని పునరుజ్జీవింప చేయటానికి కార్యక్రమం రూపొందించారు. ప్రతిగ్రామంలోని ప్రతి సెకను పరిగణలోకి తీసుకోవటం అత్యంత అవసరమనిగుర్తించారు. భారత దళారీపాలకులు అలాంటి విధానాలు అమలు జరపకుండా సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు ప్రవేశపెట్టారు. అమెరికా నమూనా వ్యవసాయాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టటానికి అమెరికా ఫౌండేషన్లు, అమెరికా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ముఖ్యపాత్రను నిర్వహించాయి. వ్యవసాయ విస్తరణలోనూ 1952నుండి ఫోర్డ్ ఫౌండేషన్ పని చేసింది. భారత వ్యవసాయానికి సరికొత్త రూపం ఇవ్వటానికి 1953 నుండి రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ పనిచేసింది. 1905లో ఏర్పడిన భారత వ్యవసాయ పరిశోధనాసంస్థను 1958లో పునరుద్ధరించారు. భారతీయులను అమెరికన్ సంస్థలకు పంపించటానికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని రాక్ ఫెల్లర్ సంస్థ అందజేసింది. ఇలా వెళ్లిన వారు అమెరికా వ్యవసాయ విధానాలను ప్రచారం చేయాలి. మూడవ ప్రపంచ దేశాలకు చెందిన రైతులు, శాస్త్రవేత్తలు అవమానించారు. ఆ విధంగా భారత వ్యవసాయ రంగంపై అమెరికా ఆధిపత్యానికి పునాదులు పడ్డాయి. భారత పాలకులు కూడా దేశంలోని వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన విత్తనాలు అభివృద్ధి చేసి ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులను ప్రోత్సహించే విధానాలు చేపట్టలేదు. అమెరికా నుండి ఆహార ధాన్యాల దిగుమతికి ప్రాధాన్యత ఇచ్చారు. దానిపై ఆహార ధాన్యాలకు ఆధారపడ్డారు. ఫలితంగా దేశం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. దాని నుండి బయటపడటానికి పిఎల్ ఒప్పందం ద్వారా అమెరికా నుండి గోధుమలను దిగుమతి చేసుకున్నారు. తమ కంపెనీల విత్తనాల, ఎరువుల, పురుగుల మందుల వ్యాపారం కోసం ప్రపంచ బ్యాంక్ ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం ప్రారంభించామని భారత ప్రభుత్వంపై అమెరికా వత్తిడి చేయించింది. 1967-68 అధికారికంగా భారత దేశం హరిత విప్లవాన్ని ప్రారంభించారు. విదేశాల



నుంచి హైబ్రీడ్ విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల నివారణకు పురుగు మందులు దిగుమతి అయ్యాయి. హరిత విప్లవానికి ముందు వ్యవసాయోత్పత్తులు అంత తక్కువగా ఏమీ లేవు. హరిత విప్లవంలో ప్రవేశించిన విత్తనాల వలన ఉత్పత్తులు విపరీతంగా పెరిగిందీ లేదు. హరిత విప్లవం ద్వారా కొద్ది దిగుబడి పెరిగినా, అంతకన్నా ఎక్కువగా పంట ఖర్చులు పెరిగాయి. దేశీయ విత్తనాల అభివృద్ధి ఆగిపోయింది. రసాయనిక ఎరువుల వాడకంతో భూమి గుల్లబారి సారం కోల్పోయింది. రసాయనిక ఎరువులు వాడందే దిగుబడి రాని పరిస్థితి ఉత్పన్నమైన దేశంలో విదేశీకంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారం, లాభాలు మాత్రం విపరీతంగా పెరిగింది. పాలకులు విధానాలతోపాటు, బహుళ జాతి సంస్థలు వ్యవసాయ రంగంలో చొరబడటం వలన సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. 1952లో దేశంలోఎకరా సేద్యపు ఖర్చు 56రూపాయలు అయితే నేడు 40వేలకు పెరిగింది. సేద్యపు ఖర్చులకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, ప్రభుత్వమద్దతు ధరలు రైతులప్రయోజనాలను విస్మరించటంవల్ల రైతాంగం అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2014ఎన్నికల ప్రచారంలో మోడీ రైతుల గురించి అన్నమాటలు గమనిద్దాం. మన రైతులను ఉచ్చులోకి నెట్టగూడదు. రైతులు భారీ రుణాలు తీసుకోగూడదు. షావుకారు తలుపులు తట్టాల్సిన అవసరం లేదు. రైతుల రుణాలు రద్దుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? రైతుల పరిస్థితి మెరుగుపడితే, వారికే కాకుండా పొలాల్లో పని చేసే చాలామందికి ఉపాధిఇస్తుంది. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఇవన్నీ జరుగుతాయని అన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ, అందుకు చర్యలు తీసుకోలేదు. దేశంలో రైతులపై సగటు రుణభారం లక్షపైగా ఉంది. రుణమాఫీ దేశానికి నష్టం అన్నాడు. రైతులు బడా వ్యాపారుల చేతుల్లో పెట్టే విధంగా మూడు వ్యవసాయ చట్టాలు చేశాడు. వాటిని రైతాంగం వీరోచితంగా తిప్పికొట్టారు. పాలకుల విధానాల వలన అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులబలవన్మరణాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మోడీ పాలనలో ఇంకా ఎక్కువయ్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో, భారత హోంమంత్రిత్వశాఖ కార్యాలయం 1950నుండి ఆత్మహత్యల గణాంకాలను నివేదికగా సేకరించి ప్రచురిస్తున్నది. వీటి లెక్కల్లో వెలుగులోకి రానివి చాలా ఉంటాయి. నేషనల్ క్రైమ్ రికార్డులబ్యూరో ప్రకారం 1995-2014 మధ్య2,96,438 మంది రైతులు బలవన్మరణాలకు గురైనారు. అత్యధికంగా మహారాష్ట్రలో 60,750 మంది రైతులు ఈ జాబితాలో ఉన్నారు. 2010-11లో 15,964మంది రైతులుబలవన్మరణాలకు గురైనారు. 2001 నుండి ప్రతి సంవత్సరం 15వేలమంది రైతులు బలవన్మరణాల పాలైయ్యారు. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో ఎక్కువ మంది 30నుండి 59 సంవత్సరాల మధ్యవయస్సు గలవారే. ఆత్మహత్యలకు అత్యంత ప్రభావవంతమైన రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, సరళీకరణ తర్వాత30సంవత్సరాల్లో 3లక్షల, 50వేల మంది రైతులు బలవన్మరణాల పాలై మొత్తం లక్షా, 474 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు దేశం మొత్తం మీద 33లక్షల మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. విత్తనాల, ఎరువుల, పురుగుమందుల, డీజిల్ ధరలు పెంచి సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగేలా చేసి సేద్యం దండగ అన్న అభిప్రాయం వారిలో కలిగేలాచేసి, వారి భూములను కార్పొరేట్, కాంట్రాక్ట్ సేద్యానికి అప్పగించటం లేదా అమ్మివేసే పరిస్థితులు కల్పిస్తున్నది. మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలు కూడా అందులోభాగమే. భారత దేశంలో రైతాంగం ఆత్మహత్యలకు కారణాలపై నిపుణులుచెబుతున్న విషయాలు ఇలా ఉన్నాయి. ఉత్సా పట్నాయక్, జయంతి ఘోష్, ప్రభాత్ పట్నాయక్ వంటి ఆర్థిక వేత్తలు ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణకు అనుగుణమైన ఆర్థిక విధానంలో మార్పులే రైతుల ఆత్మహత్యలకు కారణమని చెబుతున్నారు. అనేక మంది సామాజిక కార్యకర్తలు సమూహాలు, అధ్యయనాలు ఖరీదైన జన్యపరంగా మార్పుచెందిన పంటలు రైతుల బలవన్మరణాల మధ్య ఉన్న సంబంధాన్ని పేర్కొన్నాయి. బీటీ విత్తనాలు, సాధారణ విత్తనాలకంటే ఖరీదు రెండురెట్లు ఎక్కువ. అధిక ఖర్చుల కారణంగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవటం రైతుల మరణాలకు కారణాలని చెబుతున్నాయి. దేశంలో రైతుల బలవన్మరణాలు ఆగాలన్నా, రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలోసామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. ●

# ఆన్‌లైన్ ఆటలతో జీవితాలు బలి!


**మోటె చిరంజీవి**

ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలామంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో ఆటలుఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బులకోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనుకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా ఆదమరచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20నుండి35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటుపడి జీవితాన్ని బలితీసుకునే దిశగా వెళ్తున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్‌గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొనిపోతున్నారు. కరోనా సమయంలో పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులుసంపాదించాలనే యావతో ఆన్‌లైన్ ఆటలకు ఆడిక్ట్‌అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్‌చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్‌ఆడితే సంపాదించవచ్చు అన్నఆశలతో అప్పులుచేసి, అప్పుల ఊబిలో చిక్కుకొని కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్లు మొదట్లో కావాలనే కొంతడబ్బును యూజర్లు గెలుచుకునేలా చేశారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్న మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తుంటారు. ఇలా నిండా మునిగిపోతుంటారు. కొద్దిరోజులుగా రాష్ట్రంలో చాలా మంది యువత ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు, వెబ్‌సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్‌పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీవంటి గేమ్‌లకు రూ.50నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్‌ఆడేవారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతోపాటు గేమ్‌లకు రివార్డ్స్ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి20లు వన్డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్‌మ్యాచ్లు, ప్రోకబడ్డీ, రమ్మీ, పేకాట, వీడియో గేమ్స్ ఇలా ఆన్‌లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలుదోచేస్తున్నారు. నేటి యువతీ యువకులు పలురకాల ఆటలపై ప్రజల్లో ఉన్నమోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటిద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు ఈ బెట్టింగ్ ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా. ఇంకా కొన్ని యాప్‌లను గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లివారే రుణాలుఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ●

# వర్సిటీల్లో ఎంఫిల్ కోర్సు రద్దు సబబేనా?

**డాక్టర్.కోలాహలం రామ్ కిషోర్**

ఈ అకాడమిక్ ఇయిర్‌లో మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్ కోర్సులో చేరాలని ఉత్సాహపడుతున్నవిద్యార్థుల అభిలాషను నిరుత్సాహపరుస్తూ గతనవంబర్ 2022న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆ కోర్సును రద్దు చేసినట్లు చేసినప్రకటన వారిని తీవ్రనిరాశకు గురిచేసింది. అయితే దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈఎంఫిల్ కోర్సు ఎందుకు రద్దు చేశారో కారణాలను మాత్రం యూజీసీ ప్రకటించలేదు. ఒక కోర్సును కొనసాగించాలా? తిరస్కరించాలా? దాని స్థానంలో మరో నూతన కోర్సును ప్రవేశపెట్టాలా అనే విషయంలో అంతిమనిర్ణయం తీసుకొనే అధికారం యూజీసీకి ఉంది. దానిని ఎవరూ ప్రశ్నించటం లేదు. అయితే ఒక కోర్సును ప్రారంభించటానికి లేదా అర్థాంతరంగా రద్దు చేయటానికి సహేతుక కారణాలను వెల్లడించడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎంఫిల్ అనేది పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత పరిశోధన కోసం చేసి షార్ట్‌టరమ్ కోర్సు. ఇది పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు డాక్టోరల్ కోర్సుల మధ్య ఉన్నటువంటి మిడ్‌వే కోర్సు. పీహెచ్‌డీ అనేది దీర్ఘకాలిక పరిశోధన కోర్సు. ఇది సైన్స్ సబ్జెక్టులలో దాదాపు నాలుగు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది. (అవసరమైతే రీసెర్చ్ సూపర్‌వైజర్ అనుమతితో కాలపరిమితి యూనివర్సిటీ పొడిగిస్తుంది. అలాగే ఫీల్డ్ డేటాకలెక్షన్‌పై ఆధారపడిన ఆర్ట్స్, సోషల్ సైన్స్, హ్యుమానిటీస్ సబ్జెక్టులకు 4-5 సంవత్సరాలకు మించి కాలపరిమితి ఉంటుంది. పిహెచ్‌డీ వంటి దీర్ఘకాలిక కోర్సును కొనసాగించలేని వారు కేవలం మూడు సెమిస్టర్‌ల వరకు మాత్రమే ఉండే ఎంఫిల్‌ని రీసెర్చ్ స్కాలర్లు ఎంచుకోవచ్చు. గతంలో యం.లిట్ కోర్సు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ తర్వాత అనేక విశ్వవిద్యాలయంలో ఉనికిలో ఉండేవి. కానీ, 1970లలో, ఈ కోర్సుకు బదులు కొత్తగా ఎంఫిల్‌తో దానిని భర్తీ చేశారు. ఆవిధంగా పరిశోధన ద్వారా పేరుమాత్రమే ఎంఫిల్ డిగ్రీకి మార్చబడింది. తత్వశాస్త్రం సాహిత్యంతో సహా అనేక రంగాలకు కలిగి ఉన్నందున ఇది మాస్టర్ ఆఫ్ లిటరేచర్ కాదు, పిహెచ్‌డిలోవలె మాస్ట్ఆఫ్ ఫిలాసఫీ చేపట్టాలనుకుంటే ఎంఫిల్ వంటి షార్ట్‌డ్యూరేషన్ కోర్సును ఎంచుకుంటారు. యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంలు, ఇతర జాతీయ పరిశోధనా సంస్థలో టీచింగ్/పరిశోధనా పొజిషన్‌లను స్వీకరించడానికి, పీహెచ్‌డీ అవసరం. అయితే, ఇటీవల కాలంలో యూజీసీ ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల్లో ఫ్యాకల్టీగా పనిచేయటానికి ప్రవేశస్థాయిలో పీహెచ్‌డీ అర్హత తప్పనిసరి కాదని యూజీసీ తెలిపింది. నిజానికి టీచింగ్, రీసెర్చ్, అనేవి ఒకే నాణేనికి ఉండే రెండు పార్శ్వాలు వంటివి. టీచింగ్ ప్రొఫెషన్‌లో పనిచేసే ప్రతిఒక్కరికీ చక్కటి బోధనా




నైపుణ్యాలతోపాటు పరిశోధనా దృక్పథం ఉండటం అవసరం. ఇవి రెండూ పరస్పర ఆధారితాలు. పోషకాలు కూడా. వీటిని విడివిడిగాచూడలేం. ఇంటర్మీడియట్ స్థాయిలోబోధించే లెక్చరర్లకు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చాలావరకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇంటర్ విద్యార్థులు 15-16 సంవత్సరాల టీన్ ఏజ్‌లో ప్రవేశిస్తారు. ఆ వయసులోని వారి మానసికస్థితి భిన్నంగా ఉంటుంది. మలుపు తిప్పే పరిస్థితి ఉంటుంది. కనుక వారికి బోధించటానికి జూనియర్ కాలేజీల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లకు ఎడ్యుకేషన్ సైకాలజీలో శిక్షణ పొందటం అవసరం. కానీ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆ నిబంధన విధించలేదు. ఇక అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వందశాతం బోధనే ఉంటుంది. పరిశోధనా అవకాశాలు, వనరులు, వసతులు ఉండవు. కనుక వారికి పీజీతోపాటు పరిశోధనా దృక్పథం కోసం ఎం.పిల్ డిగ్రీ ఉంటే సరిపోతుంది. ఇవి మైనర్, మేజర్ రీసెర్చ్‌లను పూర్తి చేయటానికి అధ్యాపకులకు ఉపయోగపడతాయి. యూనివర్సిటీ సర్వీసులలోకి వెళ్లదలచిన వారికి పి.హెచ్.డీ తప్పనిసరిగా అవసరం అవుతుంది. అక్కడ పీజీ విద్యార్థులకు బోధనతోపాటు పరిశోధనా నైపుణ్యాలు అలవాటుకావాలి. అంతేకాకుండా యూనివర్సిటీలుపీహెచ్‌డీ కోర్సులతోపాటు అనేకవిషయాల్లోరిసెర్చ్ ప్రాజెక్టులనుకూడా అనుబంధంగా చేపడతాయి. యూనివర్సిటీలు ప్రధానంగా పరిశోధనా కేంద్రాలుగా ఉంటాయి. ఏదైమైనా, పరిశోధన అనేది ఇప్పటివరకుఅన్వేషించని అంశాన్ని ఎంచుకున్న సరికొత్త విషయం. దాన్ని క్రమబద్ధమైన విచారణచేసి, పరిశోధనతో కొత్త జ్ఞానాన్ని వెలికితీయడం కావచ్చు లేదా ఇప్పటికే ఉన్న జ్ఞానావిష్కరణ ఈసమాజానికి భౌగోళిక సరిహద్దులు లేని మానవ కళ్యాణానికి తోడ్పడాలి. బోధనకోసం పరిశోధన అనేక స్వాభావిక ప్రయోజనాలను అందిస్తుంది. పరిశోధన తనంతట తానుగా నిలబడగలిగినప్పటికీ, బోధనకు పరిశోధనతో విలువను నూతనంగా జోడిస్తుంది. పరిశోధనా డిగ్రీని కలిగి ఉన్న ఉపాధ్యాయుడు తన బోధనకు క్లిష్టమైన, విశ్లేషణాత్మక విధానాన్ని అభివృద్ధి చేస్తాడు. అతడు విద్యార్థులలో హేతుబద్ధత, ప్రశ్నించేవైఖరిని పెంపొందించగలగుతాడు. విద్య ఉద్దేశ్యం దాని సంపూర్ణతలోజ్ఞానాన్ని పొందటం. పరిశోధనా బోధనను అత్యంత ప్రభావవంతమైన మార్గంలో భర్తీచేస్తుంది. విశ్వవిద్యాలయాలు, జాతీయఉన్నత విద్యాసంస్థలో అధ్యాపకులుగా పరిశోధకులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది కారణం. ఎంఫిల్‌అవశ్యకత పీహెచ్‌డీ వంటి పరిశోధనా కోర్సులకు ఎక్కువ సమయం పడుతుందికాబట్టి, కాలేజీ స్థాయిలో టీచింగ్ పొజిషన్‌లను చేపట్టాలనే ఆసక్తి ఉన్నవారు ఎంఫిల్‌వంటి సంక్షిప్తకోర్సుతో బాగా రాణించగలుతారు. గతంలో విద్యానిపుణుల తమ విజ్ఞతతో ఎంఫిల్ కోర్సును రూపొందించారు. విదేశాల విశ్వవిద్యాలయాలు సైతంఎంఫిల్‌ను ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఎంఫిల్ కోర్సులో పరిశోధన మూలాధార సూత్రాలు పరిశోధకుడికి అందించబడతాయి. పరిశోధన సాధారణ సూత్రాలు ప్రతిబ్రాంచ్‌కు సాధారణం. ఇది ఎంఫిల్ కోర్సు కళాశాల స్థాయిలో కాబోయే ఉపాధ్యాయుడు సమర్థవంతమైన ఉపన్యాసకుడిగా రాణించటానికి తగినంత సమాచారం అందిస్తుంది. ●

# వైకాపా ప్రభుత్వంలోనే ఉద్యోగులకు గుర్తింపు: మంత్రి రజనీ

గుంటూరు, జనవరి 14,ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగులందరికీ తగిన గుర్తింపు,గౌరవం దక్కేలా వైసిపి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.పలు సమస్యల పరిష్కారం కోరుతూ 104,108వాహనాల ఉద్యోగులు తాజాగా సమ్మె నోటీసులు ఇచ్చారు.ఈనెల 22నుంచి సమ్మె నిర్వహించాలని ఉద్యోగులు నిర్ణయం తీసుకోవడంతో ఆయా ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రి విడదల రజిని చర్చలు జరిపారు.గుంటూరు



కొరిటెపాడు రోడ్డు చంద్రమౌళినగర్‌లోని తన కార్యాలయంలో మంత్రి విడదల రజిని ఉద్యోగులతో శనివారం చర్చలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 108, 104 వాహనాల ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చాలనే వినతిని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళతామని చెప్పారు.104,108ఉద్యోగులకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని సంఘాల నాయకులు కోరగా..వేంటనే ప్రతిపాదనలు తయారుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఉద్యోగులు కోరుతున్న వాటిలో ప్రధానమైన శా ్లబ్ పద్ధతిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రతినెలా ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలు అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వాలు 104,108 ఉద్యోగుల జీతాలను సమయానికి అందించేవి కావని పేర్కొన్నారు.ఇప్పుడు ప్రతి నెలా జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.ఇకపై కూడా ప్రతినెలా మొదటి వారంలోనే ఉద్యోగులందరికీ జీతాలు అందేలా కృషిచేస్తామన్నారు.

**--ఉద్యోగులకు ఏ కష్టం రాకుండా చూస్తున్నాం..**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 108ఉద్యోగులు సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు.అత్యవసర సేవలు అందించే విషయంలో 108సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో గొప్పదని చెప్పారు.జగనన్న ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటున్నామని తెలిపారు.సీఎం జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 104,108వాహనాలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలను ప్రజలకు అందిస్తున్నాయని తెలిపారు.ప్రజలకు ఎలా రాజీ లేకుండా సేవచేస్తున్నామో,అలాగే ఉద్యోగులకు కూడా ఏ సమస్యలు రానీకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి సానుకూలంగా స్పందించారని,సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారని ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశం అనంతరం తెలిపారు.సమ్మె నిర్ణయాన్ని వెనక్కితీసుకుంటున్నామన్నారు.మంత్రిని కలిసినవారిలో 108ఉగ్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్‌కుమార్,సంఘ రా ష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మహేష్,సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు,104ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఫణికుమార్,ఉపాధ్యక్షుడు రాంబాబు,అరబిందో సంస్థ నుంచి ప్రాజెక్టు మేనేజర్ ఎం.వి.సత్యనారాయణ,జోనల్ మేనేజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసిన మహారాష్ట్ర శాసనసభ స్పీకర్'

గుంటూరు కల్చరల్, జనవరి 14,ప్రభాతవార్త : శివసేన చీలిక బృందానికే పార్టీ అధికార గుర్తింపును కట్టబెడుటూ మహారాష్ట్ర శాసనసభ సీ ్పకర్ రాహుల్ నార్వేకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామిక విలువలను అపహాస్యం చేస్తుందని అవగాహన సంస్థ సభ్యుల చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు.అవగాహన సంస్థ కార్యాల యంలో "గవర్నర్లు,స్పీకర్ల రాజ్యాంగ విరుద్ధ పోకడలు" అంశంపై చర్చ జరిగింది. కార్యక్రమంలో విద్యావేత్త,విశ్లేషకులు ఇ.చంద్రయ్య మాట్లాడుతూ మహారాష్ట్ర గవర్నర్ కోషియార్,స్పీకర్ నార్వేకర్‌లు తమ రాజ్యాంగ విరుద్ధ పోకడలతో ప్రజాస్వామిక విలువలను మంటకలి పారన్నారు.సీనియర్ సిటిజన్స్ నాయకులు కె.సాంబయ్య మాట్లాడుతూ మహారాష్ట్ర సీ ్పకర్ తనముందుకు వచ్చిన అనర్హత పిటిషన్లను సంవత్సరాల తరబడి నానబెట్టి చివరాఖరికి ఆయన చెప్పిన తీర్పు పక్షపాతవైఖరికి పరాకాష్టగా నిలిచిపోతుందన్నారు.కార్యక్రమంలో ఇంజనీర్ సదాశివమ్,కోటేశ్వరరావు,శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

## ఇజ్రాయేల్ సాగిస్తున్న జాతి హనన యుద్ధానికి ముగింపు పలకాలి

--దళిత,బహుజన,ముస్లీ మైనార్టీ ,ప్రజాసంఘాల నాయకులు

గుంటూరు కల్చరల్, జనవరి 14,ప్రభాతవార్త : పాలస్తీనా ప్రజలు తమ మాతృభూమి విముక్తికోసం చేస్తున్న న్యాయమైన పోరాటం పై ఇజ్రాయేల్ చేస్తున్న దురాక్రమణ,ఏకపక్ష యుద్ధాన్ని ఆపాలని తక్షణమే శాంతి నెలకొల్పాలని దళిత,బహుజన,ముస్లీం మైనార్టీ,ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ఆదివారం స్థానిక అంబేడ్కర్ కూడలివద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పెద్దఎత్తున



తమ నిరసన గళాన్ని వినిపించాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై పసిపిల్లలపై ఇజ్రాయేల్ సైన్యం సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో కొనసాగిస్తున్న మారణహోమం వలన గాజా ప్రాంతం పూర్తిగా నేలమట్టమైందని వేలాదిమంది మృత్యువాత పడ్డారని,అనేకమంది క్షతగాత్రులయ్యారని,లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు,కెవిపిఎస్‌కె కృష్ణ, కె.నాగేశ్వరరావు, రాజశేఖర్,ఎన్.బ్రహ్మయ్య,షేక్ ఖాజావలి, కోటేశ్వరరావు, కే.దేవా, డి.సుధాకర్,ఎన్ నీలాంబరం, మంచాల జోసఫ్ ,ఎం.జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కచేరి సెంటర్లో భోగి మంటల వేడుక



పెదకూరపాడు, జనవరి 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కచేరి సెంటర్లో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సంక్రాంతి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచకపాలన అంతమొందాలని ప్రజా పాలన గెలుపొందాలని కోరారు. అనంతరం మండల టిడిపి నాయకులతో కలిసి భోగిమంట వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, ముంతాజ్, రామ్‌గోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, మౌలాలి పాల్గొన్నారు.






### నవ్వే ఆరోగ్యానికి అసలైన చిట్కా

గుంటూరు కల్చరల్, ప్రభాత వార్త : మనిషికీ,మనస్సుకీ ఆహ్లాదాన్ని పంచేవి చిరునవ్వు లేనని, పొట్టచెక్కలయ్యేలా నవ్వం చడమే ఆరోగ్యానికి అసలైన చిట్కా అని అవగాహన సంస్థ ఆరోగ్య సభలో డాక్టర్ రమణ యశస్వి,వివి రామ్‌కుమార్ అన్నారు.






# గుంటూరు వార్త



ఆదివారం రాజధాని గ్రామం మందడంలో భోగి వేడుకల్లో పాల్గొన్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

# కమనీయం.. గోదా రంగనాథుల కళ్యాణం

గుంటూరు కల్చరల్, జనవరి 14,ప్రభాతవార్త : నగరంలోని పలు వైష్ణవాలయాల్లో విశేష పుష్పాలంకరణతో ప్రత్యేక పూజలతో గోదా రంగనాథుల కళ్యాణం జరిగింది.ధనుర్మాస ప్రారంభం నుంచి గోదా అమ్మవారు ప్రతిరోజు ఒక శ్లోకంతో ముప్పైరోజుల పాటు తిరుప్పావై పాశురాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతం ఆచరించి స్వామివారి సాక్ష్యాత్కారంతో ఆ స్వామిని పరిణయం చేసుకున్న విధాన్ని అనేక మంది ఆధ్యాత్మికవేత్తలు నిర్వచించిన విధంగా కనుల పండువగా కళ్యాణం జరిగింది.కళ్యాణానంతరం కళ్యాణమూర్తులకు విశేష హారతి భక్తులకు కల్యాణ అక్షింతలు,తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాద వితరణ జరిగింది.





## హిందూ ఫార్మసీలో ఘనంగా భోగి, సంక్రాంతి సంబరాలు

గుంటూరు విద్య, జనవరి 14,ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో సంక్రాంతి సంబరాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.కళాశాల ఆవరణలో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేటట్లుగా బొమ్మల కొలువు,బోగిపండ్లు,గొబ్బెమ్మలు,భోగిమంటలు,విద్యార్థులకు ముగ్గుల పోటీలు,గాలి పటాల



తయారీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.కళాశాల అధ్యాపకులు జి.ఇందిరాప్రియదర్శిని,వి.మౌనిక,డాక్టర్ ఏ.ప్రత్యూష పర్యవేక్షణలో ఆటల పాటలతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,తదితర అధ్యాపకులు,అధ్యాకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి



గుంటూరు, జనవరి 14,ప్రభాతవార్త : తెలుగు వారి తొలి పర్వదినం సంక్రాంతి తెలుగు ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు.భోగి ,సం క్రాంతి,కనుమ, పర్వదినాలు తెలుగు ప్రజల జీవితాల్లో సరికొత్త మార్పుకు నాంది పలకాలని కంచర్ల ఆకాంక్షించారు.రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ దుష్ట పాలనను భోగిమంటల్లో వేసి చరమగీతం పాడాలని ఆయన కోరారు.

## కనువిందుగా గోదారంగనాథుల తిరుకళ్యాణం

గుంటూరు కల్చరల్, జనవరి 14,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు తిరుపతి గోదాదేవి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భోగి సందర్భంగా



శ్రీకృష్ణుని అందంగా అలంకరించి డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి చిన్నారులకు భోగిపండ్లను పోసి వేడుకగా జరిపారు.అనంతరం చివరి పాశురం ప్రవచనానంతరం అన ్నమయ్య కళావేదికపై టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో 30రోజులపాటు నిర్వహించిన తిరుప్పావై ముగింపుగా బొల్లేపల్లి సత ్యనారాయణ లలితాంబ,ఆలయ పాలకమండలి వారు కోగంటి వెంకట శ్రీరంగనాయకిని ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు,కార్యదర్శి బొర్రా ఉమామహే శ్వరరావు ,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకర్‌రావు, పర్యవేక్షించారు.

## ఇంటింట్లా భోగ సంక్రాంతి



కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త: పండుగల్లో ముఖ్యమైంది సంక్రాంతి. ఎంత దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు, చదువు, జీవనం సాగిస్తున్నా పండుగకు మాత్రం తమ గ్రామాలకు వచ్చి ఘనంగా జరుపుకుంటారు. సంక్రాంతి శోభతో ప్రతి ఇలఖ్లు కళకళలాడింది. కొత్త అల్లుళ్లతో సంక్రాంతి పండుగ వన్నె తెచ్చింది. ఆదివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు రంగవల్లులు రకరకాల ముగ్గులతో కళకళలాడిపోతున్నాయి. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు పల్లెలకు కొత్త శోభను తెచ్చాయి. భోగి మంటలు వేసి ప్రతి ఇల్లు భోగభాగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

### మండల కాపునాడు అధ్యక్షునిగా బుచ్చిబాబు ఎంపిక



పెదకూరపాడు, జనవరి 14 ప్రభాతవార్త : మండల కాపునాడు అధ్యక్షుడిగా సిద్దంశెట్టి బుచ్చిబాబును ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ నియామకానికి కృషి చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని, కాపుల ఐక్యత కోసం వారి సమస్యల కోసం పోరాడుతానని అన్నారు. అన్ని విషయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ గ్రామాల్లోని కాపుల సమస్యల పట్ల స్పందిస్తూ కాపుల అభ్యున్నతికి తోడ్పడతానని ఆయన అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లోని పాలు నిర్వీర్యం

పెదకూరపాడు, జనవరి 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని 75 తాళ్ళూరు ఐసిడిఎస్ అంగన్‌వాడీలకు అందించే పాలు, గుడ్లు గత నాలుగు నెలలుగా నిల్వ ఉంచి వాగులో పారబోశారని స్థానిక ప్రజలు ఆరోపించారు. గత నాలుగు రోజులుగా స్టోర్ రూమ్‌లో పాలు వాసన రావడంతో స్థానికులు ఏంటని ప్రశ్నించగా కాంట్రాక్టర్ విషయం బయటకు పొక్కకుండా తాళ్ళూరు, పరసా మధ్యలో చెరువుకట్టన వాగులో పారబోసిన వైనం శనివారం సాయంకాలం నెలకొంది. సుమారు రూ.10 లక్షల విలువ గల పాలు నీటి పాలయ్యాయని అన్నారు.



## 'వార్త' -2014 క్యాలెండర్ ఆవిష్కరణ

గురజాల, జనవరి 14, ప్రభాతవార్త : తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త'-2014 క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం గురజాలలో ఘనంగా జరిగింది. నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు, గురజాల సిఐ బాలకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొని వార్త నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు.'వార్త' గురజాల విలేకరి యేచూరి మణిదీప్, మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం, నాగుల్ మీరా, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## కాకాని ఆలయంలో పాలకమండలి మహిళాసభ్యుల పూజలు



పెద కాకాని, జనవరి14 ప్రభాత వార్త: పెదకాకానిశివాలయంలో సంక్రాంతి సంబరాలు భాగముగా అదివారము భోగిరోజన అలయములో ఉదయం గోపూజ,పొంగళ్ళు, శ్రీస్వామివార్ల గ్రామోత్సవంని నిర్వహించారు ధర్మకర్తలమండలి మహిళసభ్యులు కొమ్మూరి శివరత్నాలు,చీడిపూడి అరుణ, మందాలిజ్యోతి, కాట్రోతు పార్వతి,ఆలయ ప్రాంగణములో పొంగళ్ళు వండి శ్రీస్వామివార్లకు నివేదన చేసినారు గ్రామోత్సవము లో గంగిరెద్దులు,హరిదాసులు,ప్రత్యేక సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా కాకాని పురవీధులలోఉత్సవము నిర్వహించినారు. భక్తులకు ఉత్సవము వెంటప్రసాదములు పంపిణీచేసినారు. సాయంత్రం గం.4.00లకు చిన్నారులకు ప్రత్యేకపూజలు నిర్వహించి,శ్రీస్వామివారి అశీస్సులతో సహయకమీషనర్ శ్రీనివాసరెడ్డి చిన్నారులకు భోగి పండ్లు పోసినారు.ఈకార్యక్రమములో చిన్నారులు పెద్దసంఖ్యలో ఉత్సహంగా పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు



పెదకాకాని,జనవరి14ప్రభాతవార్త: చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని పెదకాకాని ఎస్.వినోద్‌బాబు అన్నారు.ఆదివారం పెదకాకానిపోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం జరిగినది. ఎస్ఐవినోద్‌బాబు మాట్లాడుతూ మండలపరిధిలో కోడిపందాలు, పేకాట,అల్లర్లు సృష్టించిన,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు.కోడిపందాలకు ఎటువంటి పరిమిషన ్లేదని, సంక్రాంతిపండగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో ఎక్కడకోడిపందాలు అడిన కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుతం సీఐ,మరో ఇద్దరు ఎస్ఐలు రావాల్సి ఉందన్నారు.మండలంలోఅన్నిచోట్ల నిఘా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.






## 16నుంచి వర్సిటీ హాస్టల్స్ ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 14,ప్రభాతవార్త : వర్సిటీలోని బాలుర వసతి గృహాలను ఈనెల 16నుంచి ప్రారంభిస్తున్నట్లు బాలుర వసతి గృహాల చీఫ్ వార్డన్ ప్రొఫెసర్ జి.నాగరాజు తెలిపారు.ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈనెల 17నుంచి హాస్టల్స్ ప్రారంభం కావాల్సి ఉండగా వర్సిటీ ఆదేశాల మేరకు 16వ తేది సాయంత్రం నుంచి హాస్టల్స్‌లో భోజన సౌకర్యం కల్పిస్తున్నరని వివరించారు.విద్యార్థులు 16వ తేదిన వసతి గృహాలకు వచ్చే విధంగా ప్లాన్ చేసుకోవాలని నాగరాజు సూచించారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కళ్యాణ మందిర సంఘం, దేవాలయ కమిటి సభ్యులు మంత్రి రజినికి, రాజేష్‌నాయుడుకు స్వాగతం పలికారు. స్వామివారి శేషవస్త్రాలతో వారిని సత్కరించి తీర్ధప్రసాదాలు అందచేశారు. అనంతరం రాజేష్‌నాయుడు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబి ంచారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండప కమిటి చైర్మన్ మాజేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టి శ్రీరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, ఆలపాటి వెంకట్రావు, రావిక్రింది శ్రీనివాసరావు, మాజేటి నరేంద్రకుమార్, పోలిశెట్టి మస్తాన్‌రావు, చిలకల రామలింగేశ్వరరావు, పెన్నా సాంబశివరావు, కెవిఎస్ కృష్ణుడు, వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు పఠాన్ తలహాఖాన్, షేక్ దరియావలి, వెంగళరాయుడు, సింగారెడ్డి కోటిరెడ్డి, గాలి బుచ్చయ్య, బేరింగ్ మౌలాలి, తులం సుధాకర్, కొండవీటి ఆంజనేయులు, గంటా శంకర్, యం ఎడుకొండలు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు భోగిపండుగ శుభాకాంక్షలు తెలియచేసిన మల్లెల



చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: శాసనమండలి సభ్యుడు, గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌ను ఆదివారం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు కలసి పుష్పగుచ్చం అందించి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. రాజేష్‌నాయుడుతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకులు వెంగళరాయుడు, గాలి బుచ్చయ్య, పోలిశెట్టి మస్తాన్, తులం సుధాకర్, బొంతా తిరుపతయ్యలు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఘనంగా భోగి వేడుక

చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: యడ్లపాడు గ్రామంలో పుడమిబిల్డర్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భోగిమంటల వేడుకలనుతెలంగాణా శేరిలింగంపల్లి శాసనసభ్యుడు అరికెపూడి గాంధి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆరికెపూడి గాంధి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. కాగా సాయంత్రం చిన్నారులకు భోగిపండ్లతో ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అరికెపూడి శ్యామలాదేవి, ముత్తవరపు అరుణకుమారి, డాక్టర్ భార్గవిచౌదరి, అరికెపూడి పృధ్వీ దంపతులతో పాటు ముత్తవరపు రామారావు, ముత్తవరపు పద్మారావు, జరుగుల శంకరరావు, నంబూరి శ్రీనివాసరావు, విజయ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జిఓలను భోగిమంటల్లో వేసి దహనం



చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఇబ్బందిపెట్టే అడ్డగోలు జిఓ కాపీలను భోగి పండుగ సందర్బంగా పట్టణంలో టిడిపి కార్యాలయం సమీపంలో రహదారిపై ఆదివారం ఉదయం టిడిపి, జనసేన కార్యకర్తలు భోగిమంటలలో వేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా నేతకు ఘననివాళి



చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్‌సిసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జరుగుమల్లి చిన్నయ్య ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చిన్నయ్య పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేశారని వారి సేవలు చిరస్మరణీయం అని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. కాగా వారి నివాసానికి ప్రత్తిపాటి సతీమణ వెంకటకుమారి వెళ్లి చిన్నయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభాని, రాష్ట్ర పార్టీ నాయకులు ఇనగంటి జగదీష్‌బాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, పలువురు పార్టీ నాయకులు వెళ్లి చిన్నయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## దేవాలయాల్లో పరిశుభ్రత చేపట్టిన బిజెపి నాయకులు



చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు ఆదేశాలమేరకు దేవాలయ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోదండరామస్వామి ఆలయంలో దేవతా విగ్రహాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కో కన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం, జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, మీడియా ఇన్‌చార్జి వంకాయలపాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో నూతన వస్త్రాల పంపిణీ

చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: చిలకలూరిపేట ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఆదివారం పట్టణంలోని విజ్ఞాన విహార్ పబ్లిక్



స్కూల్‌నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా 50మంది బ్రాహ్మణు లకు నూతన వస్త్రాలను బహుకరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన కొటక్ బ్యాంక్ మేనేజర్ ఆత్మకూరి శ్రీధర్‌ను సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి నాయకులు చల్లా విజయకుమార్, ఏకా మారుతీ రామశర్మ, రామచంద్రమౌళి, వారణాసి శరత్, శనగల హనుమత్‌శాస్త్రి, మల్లేశ్వరరావు, పావులూరి శేషగిరిరావు, అబ్బరాజు ప్రసాద్, కోనంకి పవన్, పి ప్రసాద్, లక్కరాజు రాము, మహిళా కార్యదర్శి ధూళిపాళ్ల పద్మజ, ఏకా లలితకుమారి, వావిలాల రాజేశ్వరి, హరిత తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : ముగ్గుల పోటీలలో విజేతాలకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బహుమతులు అందించారు. స్దానిక 25వార్డు పరిధిలోని పెద్దచెరువు 6వ లైన్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. కార్యక్రమంలో విజేతలకు బహుమతులుఅందించిన అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ చిన్ని టెలి కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో గత 8సంవత్సరాలుగా ఈపోటిలు నిర్వహిం చటం సంతోషమని తెలిపారు. పోటీలకు 140మంది హాజరుకావటం విశేషంగా ఆయన పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సహక బహుమతులను నిర్వహకులు అందిస్తున్నారని తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేవిధంగా ముగ్గులు వేసారన్నారు. వార్డులో ఐక్యమతంగా ముందుకు సాగేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, నిడమనూరు సురేంద్ర, డాక్టర్ వసంతరాయ, చేగు వెంకటేశ్వరరావులతో పాటు నిర్వహకులు చిన్ని శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



## ఊరూ-వాడా జోరుగా సంక్రాంతి సంబరాలు

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : ఊరూ-వాడా జోరుగా సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి భోగి మంటల కార్యక్రమంలో పట్టణంలోని రిక్షాసెంటర్, పార్టీ కార్యాలయం, డాక్టర్ కంజులజగన్ మోహన్‌రెడ్డి, స్టేడియంలలో పాల్గొన్నారు. జిల్లా అధికారులు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సంయుక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కల్పశ్రీ, డిఆర్ఓ వినాయకం, వైకాపా నాయకులు ఆయనతో పాటు ఉన్నారు. ఎమ్మెల్యే భోగి మంటలను ప్రారంభించారు. పండుగ సంబరాలలో పాల్గొని ఆయన సందడి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలిపారు. మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము, సంక్రాంతి అంటారని తెలిపారు. పల్లె వాతవారణం ఏర్పాటు చేసి రైతుల గొప్పదనం, గంగిరెద్దు, బసవన్న వేషదారులు ఆకట్టుకున్నాయి. అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలను నింపాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అకాంక్షించారు.





## పట్టణంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : పట్టణంలోని వరవకట్టలో ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. వరవకట్ట అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.గౌస్, కరిముల్లా, సుభాని, బాజీ తదితరులు పాల్గొన్నారు.



**ఈ సంక్రాంతితో కొత్త సంతోషాలు:** నియోజకవర్గ ప్రజలకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అన్నారు. గ్రామాలలో ఈ పండుగతో కొత్త సంతోషాలు వస్తాయన్నారు. ఇంటి ముందు అందమైన రంగవల్లులు, ఊరంతా బంధువుల ఆత్మీయ పలకరింపులు, అడుగుల మీద చిన్ననాటి స్నేహితుల ముచ్చట్లు ఎంతో ఆనందాన్ని ఇస్తాయన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆజాద్ ఫౌండేషన్, ఎంఐఎం ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : ఆజాద్ ఫౌండేషన్, ఎంఐఎం పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ట్యూషన్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి నాయకులు



పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు షేక్.దరియావలి, షేక్.మౌలాలి, మస్తాన్‌వలి, బాదుగున్నల శ్రీనివాసరావు, గోదా జాన్‌పాల్, జయరాం, గోదా బాల తదితరులు మాట్లాడారు. తొలుత వారు మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్చిలో పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ క్లాసులను, అవసరమైన వారికి ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 18 నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.

## లింగంగుంట్ల కాలనీలో ముగ్గుల పోటీలు

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : లింగంగుంట్ల బ్యాంక్ కాలనీలో జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, ప్రముఖులు రాయల శ్రీనివాసరావు, జి.వి.ఎస్.ప్రసాద్, గోవిందు, షేక్.అద్రూఫ్, అచ్చుల సాంబశివరావు, మిరియాల సుబ్బమ్మ, శ్రావణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన వారికి బహుమతులను పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో కొత్త కాంతులు తీసుకురావాలన్నారు. పేద, ధనిక వర్గం తేడా లేకుండా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. నిర్వాహకులకు అభినందనలను సయ్యద్ జిలానీ తెలియజేశారు.

## లూథరన్ హైస్కూల్ పాఠశాల 1986-87 విద్యార్థుల సమ్మేళనం

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : లూథరన్ హైస్కూల్ ఉన్నత పాఠశాల 1986-87 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి అమెరికా, చెన్నై, హైదరాబాద్ నుండి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఐక్యతతో నిలిచి పేద విద్యార్థులకు అండగా నిలవాలని నిర్ణయించారు. అదే విధంగా సంక్రాంతి శుభాకాంక్షలను ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిఓ కాపీలను భోగి మంటల్లో దహనం చేసిన యూటిఎఫ్ నాయకులు




చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు భోగిపండుగ సందర్బంగా పట్టణంలోని గ్రంధాలయం వద్ద ఉపాధ్యాయులపై ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ భోగిమంటలలో ప్రభుత్వం వివిధ సందర్బాలలో ఉపాధ్యాయ ఉద్యమాలను అణిచివేసే జిఓ కాపీలను, జారీ చేసిన నోటీసులను వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడుజిల్లా అధ్యక్షుడు కె శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి కె తిరుపతిస్వామి, యూటిఎఫ్ నాయకులు షేక్ మహ్మద్ యాసిన్, ఎ చెన్నకేశవ్, టి సత్యనారాయణ, బిట్రా నాగేశ్వరరావు, బి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

యడ్లపాడు, జనవరి 14, ప్రభాతవార్త : గోదాదేవి కళ్యాణ మహోత్సవం అదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సొలస, లింగారావుపాలెం, వంకాయలపాడు, ఉన్నవ గ్రామాలలో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సొలస రంగనాయక స్వామివారి దేవాలయ పూజారి పరుచూరి రామకృష్ణమాచార్యులు వివరిస్తూ భోగిపండుగనాడే శ్రీ గోదారంగనాధుల కళ్యాణము జరుపటం అనవాయితీగా వస్తున్న అచారమని, ధనుర్మాసం నెలరోజులూ వ్రతంలో భాగముగా అమె అనుగ్రహించిన తిరుప్పావైని అనుసంధించి అఖరున కళ్యాణంతో ముగించి శ్రీ గోదారంగనాధుల కృపకు పాత్రులుకావటం జరుగుతుందన్నారు. వంకాయలపాడు గ్రామంలో యడ్లపాటి లక్ష్మీనారాయణ, సావిత్రి గార్ల అధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాలలో నూతన దంపతులు, దంపతులు కూర్చొని అమ్మవారి కళ్యాణం నిర్వహించటం జరిగింది. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్ధప్రసాదాల వితరణ చేయటం జరిగిందన్నారు.



## ఆనందోత్సాహాలతో భోగి వేడుక

యడ్లపాడు, జనవరి 14, ప్రభాతవార్త : సంక్రమణ మహాపర్వదినానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అనిపేరు. అయితే భోగము అనే మాటకు అర్ధం ఏమిటంటే అనుభవము అని, అనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల అనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజును భోగి



అంటారు. నిజమైన అనందాన్ని అనుభవిం చడమే నిజమైన భోగం. సంక్రాంతి పర్వదినానికి రైతులకు వారు వేసిన పంటలు చేతికందే సమ యం కావటంతో ఇంటిల్లి పాది సంక్రాంతి పండు గను ఘనంగా జరుపు కుంటారు. రకరకాల పిండివంటలతోపాటు బంధుమిత్రుల కలయికలతో అనందోత్సవాలతో కాలం గడుపుతారు. భోగి రోజు తెల్లవారుజామునే లేచి నాలుగు బజారుల కూడళ్ళలో భోగిమంటలు వేసి సంబరాలను నిర్వహించుతారు. నేటికి గ్రామీణ ప్రాంతాలలో కొనసాగుతూనే ఉంది. అన్ని గ్రామాలలో తెల్లవారుజామునే భోగి మంటలను వేడుకల్ని నిర్వహించారు. అదేవిధంగా యడ్లపాడు గ్రామానికి చెందిన పుడమి బిల్డర్స్ గ్రూప్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు అధ్వర్యంలో నిర్వహించిన భోగిమంటల కార్యక్రమంలో తెలంగాణ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దంపతులు పాల్గొన్నారు. భోగిమంటల వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.

## పురాతన పెంకుటిల్లు అగ్నికి ఆహుతి



యడ్లపాడు, జనవరి 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ ప్రధాన సెంటరు వద్ద నున్న ఏటియం సమీపంలో పురాతన పెంకుటిల్లు అగ్నికి అహుతి అయిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్దానిక పోలీసులు తెలుపుతున్న వివరాల ప్రకారం బోయపాలెం గ్రామానికి చెందిన అకి వీరబ్రహ్మంకు సంబంధించిన పురాతన పెంకుటింటిలో గత పది సంవత్సరాల నుండి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి టెంటుసామాన్లు పెట్టుకొని అద్దెకు ఉంటున్నాడని, అతని ప్రక్కనే వేరే కుటుంబం ఉంటుందని, అయితే అర్ధ రాత్రి సమయంలో మంటలు ఒక్కసారిగా వ్యాపించటంటో స్దానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు మంటలను అదుపులోకి తీసుకురావటం జరిగిందన్నారు. అయితే అప్పటికే లోపల ఉన్న విలువైన టెంటుసామాన్లు సుమారు పదిలక్షల వరకు ఉంటుందని నిర్వాహకుడు తెలిపాడని, అది పూర్తి దగ ్గమైందని తెలిపారు.

## నేడు మహిళలకు సంక్రాంతి క్రీడా పోటీలు



యడ్లపాడు, జనవరి 14, ప్రభాతవార్త : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పుడమి గ్రూప్స్ అధినేత ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు యడ్లపాడు గ్రామంలోని రచ్చబండ సెంటర్లో పోటీలు ప్రారంభమవుతాయన్నారు. అయా పోటీల్లో గెలుపొందిన మహిళలకు నగదు బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు. విజేతలందరికీ షీల్డులు అందజేస్తామన్నారు.

## అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిపై రోడ్డు ప్రమాదం : హోంగార్డు మృతి



నకరికల్లు, జనవరి 14 ప్రభాతవార్త : అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గుండ్లపల్లి గ్రామానికి చెందిన సాయిబాబా అనే పోలీస్ హోంగార్డు మృతిచెందారు. డ్యూటీకి హాజరయ్యేందుకు నరసరావుపేటకు బయల్దేరిన ఆయన మార్గమధ్యంలో నకరికల్లు వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే తుదిశ్వాస విడిచారు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేటకు తరలించారు.

**ప్రజాసంఘాల నివాళి...** ట్రాఫిక్ హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ మృతిచెందిన షేక్.సాయిబాబాకు ప్రజా సంఘాల నాయకులు నివాళి తెలిపారు. ఎంఐఎం, జై భీమ్ భారత్‌పార్టీ, బిసి సంఘాల నాయకులు ఆయనకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు. కుటుంబసభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.మస్తాన్‌వలి, మౌలాలి, బాదుగున్నల శ్రీనివాసరావు, గోదా జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఆదివారం తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని అన్నారు.. గ్రామాలలో ఈ పండుగ ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. అయితే గ్రామాలు ప్రస్తుత వైకాపా పాలనతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వ అసమర్ధ విధానాలతో రైతుల కష్టాలు రెట్టింపుగా ఉన్నాయన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరగడంతో పేదలకు పండుగ దూరమైందన్నారు. రాబోయే కాలంలో పేదల ప్రభుత్వం వస్తుందన్నారు. తెలుగుదేశంపార్టీతో స్వర్ణయుగం రాబోతుందని డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# టిడిపి కోవర్టులకు వైకాపాలో స్థానం లేదు

## -మార్కెట్ యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు

పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సారథ్యంలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రగతి వైపుసాగుతూ బలాన్ని పుంజుకుంటోందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా క్షేత్రంలో టిడిపి కోవర్టులను సైతం మళ్ళీ ఆ గూటికే సాగనంపే పరిస్థితి వచ్చిందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వారికి అనుకూలంగా ఉంటూ వైకాపాలో చేరి ధూళిపాళ్ళకు అనుంగు అనుచరులైన



నిడుబ్రోలు నాయకులను మొదట్లోనే కనిపెట్టిన మా రోశయ్య వారికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం వారు ప్రాధాన్యత లేదనే సాకుతో మరలా టిడిపికే చేరారన్నారు. నియోజకవర్గంలో వైకాపా బలహీనపడిందనే దుష్ప్రచారాలు చేస్తూ టిడిపి వారి ఉనికిని చాటుకునేందుకే వారికి కండువాలు కప్పి బూచిగా చూపిస్తున్నారన్నారు. టిడిపిలోని వారే అవసరం కోసం వైకాపాలో చేరి, ఇప్పుడు మళ్ళీ సొంత గూటికే వెళ్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారని, టిడిపి నాటకాలను చూసి ప్రజలు హేళనగా మాట్లాడుకొంటున్నారన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సారథ్యంలోనే పయనిస్తారని చెప్పారు. వైకాపా ఎప్పుడు ప్రజల సంక్షేమాన్ని కోరుకునే పార్టీ అని చెప్పారు. టిడిపి ఎన్ని కుయుక్తులు పన్నినా, వైకాపా ఓటు బ్యాంకు చెక్కుచెదరదన్నారు. ఎమ్మెల్యేగా కిలారి పగ్గాలు చేపట్టాక నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారోప్రజలందరికీ తెలుసన్నారు. 25సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని ఆ ఎమ్మెల్యే రోశయ్య నాలుగున్నరేళ్ళలో చేసి చూపించారన్నారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య చేసిన అభివృద్ధిని జీర్ణించుకోలేని టిడిపి నాయకులు ఉనికి కోసమే పాట్లు పడుతున్నారన్నారు. అయితే ఈపాటికే ఎవరు అభివృద్ధి చేసే నాయకులో, ఎవరు అభివృద్ధి నిరోధకులో ప్రజలు తెలుసుకున్నారన్నారు. సమావేశంలో కొల్లేరు శ్రీనివాసరావు, నన్నపనేని వీరయ్యచౌదరి, చుండూరు వీరయ్య, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు ఎంఏ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, పలగాని రమేష్, గేరా సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నుంచి తెదేపాలోకి భారీ చేరికలు

వినుకొండ,జనవరి14,ప్రభాతవార్త: పట్టణంలోని 2వ వార్డు సీతయ్య నగర్ నుంచి వైకాపాకు చెందిన 50 కుటుంబాలు తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి జీ.వీ ఆంజనేయులు తెదేపా కండువాలు వేసి ఘనంగా



స్వాగతం పలికారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను పూర్తి చేయని సిఎం: జీ.వీ

వినుకొండ,జనవరి14,ప్రభాతవార్త: వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన అఖిలపక్షం సమావేశానికి ముఖ్య





అతిథిగా జీ.వీ ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌కు మోసం చేయడం తప్ప ప్రాజెక్టులు పూర్తి చేయడం చాతకాదన్నారు. ఈ నెల 21న అఖిలపక్షం నేతలతో కలిసి వరికపూడిశెల ప్రాజెక్టు ప్రాంత సందర్శన చేయనున్నట్లు తీర్మానించినట్లు పేర్కొన్నారు. పల్నాడు రోడ్డులో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు హనుమంతరెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు, సీపిఐ నాయకులు మారుతీ వరప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్మా రద్దు చేయాలి: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, జనవరి 14 ప్రభాతవార్తః అంగన్‌వాడీలపై ఎస్మా రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని





పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గమన్నారు. వెంటనే ఎస్మా రద్దు చేయాలని కోరారు. గత ఎన్నికల్లో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను జగన్‌రెడ్డి నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఆయన వెంట సమన్వయ కమిటి సభ్యుడు జీవీ సత్యనారాయణరెడ్డి, రాగిడి ప్రతాప్‌బాబు, మండల మాజీ అధ్యక్షుడు గమిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కల్యాణం



మాచర్ల, జనవరి 14 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం గోదా దేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు

దుర్గి, జనవరి 14, ప్రభాతవార్త : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి తిరునాళ్ళ మహోత్సవాలు, సంక్రాంతిని పురస్కరించుకొని దుర్గిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో చింతపల్లి అరుణ, కొత్తమాసు విజయలక్ష్మీల ముగ్గులు ప్రథమ బహుమతిని దక్కించుకున్నాయి. జి.శార్యణి, మేకల శైలజ ముగ్గులు ద్వితీయ బహుమతిని, యస్.జ్యోతి, యన్.భవాణి ముగ్గులు



మూడవ బహుమతి దక్కించుకున్నాయి. మరో 10 మందికి కనసోలేషన్ బహుమతులను అందచేశారు. కటకం బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను దుర్గి ఎస్సై యస్.కోటయ్య ప్రారంభించారు. పోటీల్లో మొత్తం 331 మంది పాల్గొన్నగా పోటీల్లోని విజేతలకు నగదు బహుమతులను అందచేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా అనంతరామయ్య, ఏడుకొండలు వ్యవహరించారు. కార్యక్రమంలో కటకం చిన్నవెంకయ్య, సొసైటీ అధ్యక్షులు కటకం రామారావు, వెలిదండి శ్రీనివాసరావు, కటకం సత్యనారాయణ, కటకం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# కనులపండువగా కలశయాత్ర

పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త: అయోధ్యరాముని అక్షతల స్పర్శ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బావిరెడ్డివారి వీధిలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయానికి ఆదివారం అక్షతలు వచ్చాయి. శ్రీరామ మందిరం ధర్మకర్త పసుపులేటి శివ కలశాన్ని శిరస్సుపై ధరించి శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ట చేసే రోజు భారతీయులందరికీ



పెద్ద పండుగ అని చెప్పారు. ఇక్కడికి వచ్చిన అక్షతలను భక్తులకు ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఏ ప్రాంతంలో నైనా అక్షతలు అందని వారు 9394827196 వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల సంఘం నాయకులు చలపతిరావు,బావిరెడ్డి సుబ్బారావు, గద్దె రత్తయ్య, దాసరి రమేష్, తాడిశెట్టి గోపిరాజు తదితరులు పాల్గొన్నారు. నోట్ :ఈ వార్తకు 2పిని వాడగలరు. రైటప్:2)అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్న వ్యక్తిని, మద్యం సీసాలను స్వాధీనం చేసుకొన్న సెబ్ అధికారులు

# బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు: సెబ్ సిఐ సుకన్య

పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త: మద్యం బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుకన్య హెచ్చరించారు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇప్పటికే తమ సిబ్బంది అన్ని గ్రామాల్లో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని కొండముది గ్రామంలో దేవరపల్లి పుల్లయ్య అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పుల్లయ్య వద్ద 27మద్యం క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకొన్నారు. సంబందిత వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాలపర్తి గీతిక తదితరులున్నారు.

# టిడిపిలోకి భారీగా వలసలు: ధూళిపాళ్ల

పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త: రాష్ట్రంలో సుపరిపాలన అందించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సుపరిపాలన అందించగలిగిన సత్తా ఒక్క టిడిపికి మాత్రమే ఉందన్న నమ్మకంతోనే వైకాపా నుంచి టిడిపిలోకి వలసలు ప్రారంభమయ్యాయని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని వైకాపాకు చెందిన పలువురు నాయకులు మాజీ



ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి కండువాలను కప్పి వైకాపా నాయకులను పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరినవారిలో గోగినేని రజనీకుమార్,చెన్నుపాటి శ్రీనివాసరావు, తూమాటి రమేష్‌బాబు, నక్కల ప్రసాద్, వరికూటి వెంకటనరసింహారావు, కొర్నేపాటి నాగేశ్వరరావు, గోగినేని సుభాష్, గోగినేని గోపికృష్ణ, నిడుబ్రోలు గోపికృష్ణ, బత్తిన శశిధర్, గౌడ ఉదయ్, బత్తుల మణికంఠ, పాలపర్తి రాంబాబు, మోపర్తి చెంచులు, మున్నంగి నాగేశ్వరరావు, మున్నంగి నాగరాజు, షేక్ షబీర్, అజయ్, ప్రణీత్ తదితరులున్నారు.

# సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న వెంకట్రామిరెడ్డి

మాచర్ల, జనవరి 14 ప్రభాతవార్తః పట్టణంలో వేంచేసియున్న శ్రీఅలివేలుమంగా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సంక్రాంతి వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో వైసీపీ యువజన



విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కుటుంబ సమేతంగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా ఆదివారం కారంపూడిలో భూహక్కు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఐ పార్టీ



ఆధ్వర్యంలో భోగి మంటలలో ప్రతులను తగలబెట్టారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ద్వారా సామాన్యులకు నష్టం జరిగే అవకాశం ఉందని, భూహక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాను ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని, దీనివల్ల మన ఆస్తిని మనమే స్వయంగా అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ ఈ చట్టం వల్ల ధనికులకు మేలు జరుగుతుంది, పేదవానికి అన్యాయం జరుగుతుంది కాబట్టి ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు కూరాకుల వెంకట శివయ్య, మేకపోతు చిన్నకోటిరెడ్డి, ఒప్పిచర్ల కార్యదర్శి హిందూ శ్రీనివాసరావు, కారంపూడి పట్టణ కార్యదర్శి సూర్యహనుమంతరావు, షేక్ సుభాని, తౌకాల్ నాగేశ్వరరావు, నూనె వెంకటేశ్వర్లు, జింకల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భట్టువారిపల్లెలో అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర

కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని భట్టువారిపల్లె గ్రామంలో అయోధ్య శ్రీరాముల వారి అక్షితలు, కరపత్రాలు పంచుతూ ఉత్సవమూర్తులతో ఊరేగింపు



నిర్వహించారు. కోలాట భజన బృందంతో భక్తజనులు, మహిళా భక్తులు నినాదాలతో గ్రామంలోని వాడవాడలా శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి వారు పోసి కొబ్బరికాయలు కొట్టి శోభాయాత్రలో పాల్గొన్నారు. కమిటీవారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భట్టువారిపల్లె గ్రామపెద్దలు, మహిళాభక్తులు, కారంపూడి విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సంక్రాంతి కళ..

## -సందడిగా భోగి --పిండి వంటలతో మహిళలు బిజీ -కేరింతలతో యువత

## సంస్కృతి,సంప్రదాయాలను కాపాడే పండుగలు: ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ

కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగకు తొలి అంకం భోగి పండగ..భోగభాగ్యాలు భోగిపండుగను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.చిన్నా..పెద్దా తేడా లేకుండా అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి ఒంటికి నలుగు పెట్టుకుని,తలస్నానం చేసి భోగిమంటలు వేసారు.కొన్ని గ్రామాల్లో భోగిమంటలు వద్ద కేక్‌లు కట్ చేయగా మరికొన్ని చోట్ల చిన్నారులకు,స్వీట్లు,



చాక్లెట్‌లు పంచిపెట్టారు..కొన్ని గ్రామాల్లో ఒకే దగ్గర భోగిమంటలు వేసి సందడిగా పండుగను జరిపారు.ముఖ్యంగా రైతులు ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించి ధనరాశులు మరిన్ని సమకూరాలని పూజలు చేసారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్,పుష్ప దంపతులు మండల కేంద్రం కొల్లిపరలో చెంచల రామిరెడ్డి స్వగృహం వద్ద జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని బోగొమంటలు వేసి చిన్నారులకు బోగిపళ్ళు పోసారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే తెలుగువారి గొప్ప పండగ అని చెబుతూ కొల్లిపరలో బోగిమంటలు కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సండుగ మనందరి జీవితాల్లో ఆనందాన్ని





నింపాలన్నారు.తెనాలి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఇది ఇలా ఉండగా మహిళలు ఇంటి ముందు రంగవల్లికలు వేసి గొబ్బెమ్మలు పెట్టారు.ఈ పండుగ నేపథ్యం పురస్కరించుకుని ప్రధాన ఆలయాలు అన్నీ భక్తులతో కిటకిటలాడాయి .వేదపండితులు..మంత్రోచ్చరణలు మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి.పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గులు,వంటల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.చిన్నారులకు భోగిపళ్ళు పోశారు.మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గులు పోటీపడి వేశారు.ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయ అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు మాట్లాడుతూ తెలుగు ప్రజల స ంస్కృతి,సంప్రదాయాలను కాపాడటానికి పండుగలు ఎంతో ఉపయోగపడతాయని,వాటిలో అతి ముఖ్యమైనది సంక్రాంతి పండుగ అని అన్నారు.రాష్ట్ర పండుగల ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్రతి మండల కేంద్రంలోనూ ఇటువంటి సంబరాలను ఏర్పాటు చేసారన్నారు.ప్రస్తుత కాలంలో చాలా మంది యువతరం గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోవటంతో ఆచార వ్యవహారాలు,పండుగల ప్రాధాన్యం తగ్గుతోందని దానిని కాపాడడం కోసం ఇటువంటి కార్యక్రమాలు చేస్తునట్లు తెలిపారు.సంస్కృతి,సంప్రదాయాలకు అర్థం,పరమార్ధంతో పాటు ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమాలలో తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,వైసీపీ యూత్ కన్వినర్ ఈదా యశ్వంత్‌రెడ్డి,వైసీపీ నాయకులు కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి:అమోధ్య రామిరెడ్డి


కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుకుంటే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని రాజ్యసభ సభ్యుడు అమోధ్య రామిరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోస్వర్ణోత్సవ కానుకగా పూర్వ విద్యార్థులు నిర్మించిరన అదనపు



గదులను రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి,ఎమ్మెల్యే శివకుమార్ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మర్చి పోకుండా అభివృద్ధి చేసుకోవటం అభినందించదగ్గ విషయమన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశం ఉందన్నారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులేనన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యకోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులను రాజ్యసభ్యుడు రామిరెడ్డి,ఎమ్మెల్యే శివకుమార్ పూర్వ విద్యార్థులతో కలసి ఘనంగా సన్మానించారు,తరువాత కొల్లిపరలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి వృషభరాజముల పుటీ బల ప్రదర్శన పోటీలను,కోడి పందాలను ఎమ్మెల్యే శివకుమార్‌లతో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు అమోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.పండుగ సందర్భంగా ఒక సరదాగా మాత్రమే జరుపు కోవాలని జూదంగా జరుపు కోవటం మంచి విధానం కాదన్నారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ సాంద్రాయాలను విడనాడకుండా ఉండేందుకోసమే కోడి పందాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.సాంప్రదాయాలను అనుచరించే విషయంలో కొన్ని జాగత్రలు కూడా పాటించాలన్నారు.సమాజానికి ఇబ్బంది కలిగే రీతిలో కాకుండా వినోదాత్మకంగా కోడి పందాలను కొనసాగించాలన్నారు.ఎంపిపి భీమవరపు పద్మావతి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,వైసీపీ యూత్ కన్వినర్ ఈదా యశ్వంత్‌రెడ్డి,వైసీపీ నాయకులు కళ్ళం వీరారెడ్డి,నుర్ల కుటుంబరెడ్డి,ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే నృత్య ప్రదర్శనలు

కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త: కళాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే నృత్య ప్రదర్శనలు దోహదపడతాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుదిబండి చిన వెంకటరెడ్డి పేర్కొన్నారు,మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలోని శ్రీకళానిలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు





ఆనందోత్సాహాల మద్య ఘనంగా ప్రారంభమయ్యాయి.భీమవరపు తాతిరెడ్డి ,బొంతు సుబ్బారెడ్డి స్మారక కళా ప్రాంగణంలో అవతు కృష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు,స్వప్నం రాల్సిన అమృతం నాటిక పలువురును ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ కులమత రహితంగా జరుపుకునే పండుగలలో స ంక్రాంతి ఒకటన్నారు.రాష్ట్రస్థాయిలో నృత్య కళాకారులకు పోటీలు నిర్వహించి,కళలను ప్రోత్సహిస్తున్న శ్రీకళానిలయం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న శ్రీకళానిలయం కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.కార్యక్రమంలో శ్రీకళానిలయం కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 'గుంటూరు కారం' మూవీపై షారూఖ్ ఇంట్రెస్టింగ్ పోస్ట్....

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కించిన చిత్రం గుంటూరు కారం.. ప్రస్తుతం మంచి టాక్‌తో థియేటర్లలో కొనసాగుతోంది.. శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో మహేష్‌బాబు మాస్ యాక్టింగ్‌కి అందరి నుంచి మంచి క్రేజ్ లభి



స్తోంది.. తాజాగా గుంటూరు కారం సినిమా గురించి బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ తన ట్విట్టర్‌లో ఒక ఆసక్తికరమైన పోస్ట్‌ను పెట్టారు.. నా ఫ్రెండ్ మహేష్‌బాబు నటించిన యాక్షన్, ఎమోషనల్, మాస్ ఎంటర్‌టైనర్ గుంటూరుకారం మూవీ చూడాలని ఉందని ఈమూని ట్రైలర్‌ను అలాగే హీరో మహేష్‌బాబుని ట్యాగ్ చేశారాయన. అయితే ఈమూవీ చూసిన అనంతరం షారూఖ్ ఎలాంటి రివ్యూ అందిస్తారనే ఆసక్తి అందరిలోనూ ఉంది.. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# దోశలు వేసిన గ్లోబల్‌స్టార్



టాలీవుడ్ స్టార్‌హీరో , మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ తాజాగా దోశలు వేస్తూ కన్పించారు.. ఈ వీడియోను కొణిదెల ఉపాసన సోషల్ మీడియాలో షేర్ చేశారు.. వీరిద్దరు దోశలు వేస్తున్న వీడియోలను ఫ్యాన్స్ జత చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రికి తగ్గట్టుగా కొడుకు రామ్‌చరణ్ కూడ దోశ వేస్తున్న వీడియో పట్ల ఫ్యాన్స్ సంతోషం వ్యక్తంచేస్తున్నారు. హీరో రామ్ చరణ్ మూవీ గేమ్‌చేంజర్‌కు సంబంధించి మేకర్స్ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకపోవటం పట్ల అభిమానులు ఒకింత నిరాశతో ఉనానరు. ఈచిత్రం తర్వాత రామ్‌చరణ్ ఉప్పెన ఫేం దర్శకుడు బుచ్చిబాబుతో మరొక పాన్ ఇండియా మూవీచేస్తున్నారు. ఈచిత్రంపై ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి..

# ప్రభాస్, మారుతి సినిమా విశేషాలు...




తాజాగా పాన్‌ఇండియా హీరో ప్రభాస్ హీరోగా చేస్తున్న పలు చిత్రాల్లో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా దర్శకుడు మారుతితో చేస్తున్నది ఒకటుంది.. మరి ఈసినిమా కంప్లీట్‌గా ఫ్యాన్స్ కోసమే అన్నట్టుగా మేకర్స్ తెరకెక్కిస్తున్నారు.. ఈచిత్రంపై ఇపుడు మంచి బజ్ నెలకొంది..తాజాగా ఈసినిమా ఫస్ట్‌లుక్ టైటిల్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. దీనిపై ఆసక్తికరమైన టాక్ వచ్చింది.. ఈసినిమాకు మేకర్స్ రాజా సాబ్ అనే టైటిల్ రివీల్ చేస్తారనే బజ్ విన్పిస్తోంది.. ఇక ఫస్ట్ లుక్‌గా ఓ మాస్ లుక్ పోస్టర్‌ను ప్రభాస్‌పై విడు దల చేయ న్నారని తెలిసింది.. అయితే వాస్తవం తెలియాల్సి ఉంది.. ఈ సినిమా తో మాళవిక మోహనన్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. ఈచిత్రా న్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తోంది.

# ఆన్‌లైన్‌లో రికార్డుస్థాయి కలెక్షన్లు

యంగ్ అంట్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో, తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన సూపర్‌హీరో మూవీ హను-మాన్.. థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లతో దూసుకు



పోతోంది. ఈచిత్రం ఆన్‌లైన్‌లో ఒకింత విధ్వంసం సృష్టిస్తోంది.. ఈచిత్రం బుక్‌మై షోలో 9.6 ఐఎండిబిలో 9.0, పేటిఎంలో 93శాతం, గూగుల్‌లో 4.9 రేటింగ్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.. హనుమాన్ చిత్రానికి వస్తున్న స్పందన పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మించిన ఈచిత్రంలో అమృత అయ్యర్, వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ తదితరులు నటించారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: అక్కినేని నాగార్జున

కింగ్' నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయమైన ఈచిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో నిర్మించారు.. పవన్‌కుమార్ సమర్పించారు.. నాగార్జునకు జోడీగా ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించిన ఈచిత్రంలో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్, మిర్నమీనన్, రుక్సర్ థిల్లాన్ కీలకపాత్రలు పోషించారు.. సంక్రాంతి కానుకగా ఆదివారం జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించింది.. పర్ఫెక్ట్ సంక్రాంతి మూవీగా ఘన విజయం సాధించింది.. ప్రేక్షకులు, అభిమానుల, విమర్శకుల ప్రశంసలు అందుకుని సంక్రాంతి కింగ్‌గాఅలరిస్తోంది... ఈనేపథ్యంలో యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది.. కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు. మమల్ని ఎంతగానో ఆదరించిన తెలుగు ప్రేక్షకులకులందరికీ ధన్యవాదాలు అని అన్నారు.. చాలా ఆనందంగా ఉన్న నా అభిమానులందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. టీం అంతా ఎంతో కష్టపడి పనిచేసిందన్నారు.. ఇపుడు ఫలితం కూడ అంత గొప్పగా వచ్చిందన్నారు.. ఈసినిమాకు బిగ్గెస్ట్ స్టార్ కీరవాణి గారని మొదటి నుంచి చెబుతున్నానని, ఇపుడు అదే మాట చెబుతున్నా అని అన్నారు. అద్భుతమైన పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చారన్నారు.. ఆయనకు కృతజ్ఞతలు అని తెలిపారు.. కొత్త దర్శకుడు విజయ్ బిన్నీచాలా హార్డ్‌వర్క్‌చేశారన్నారు. రోజుకి రెండు మూడు గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు.. మిగతా సమయం ప్రాజెక్టుమీద పెట్టారన్నారు.తనకి చాలా గొప్ప భవిష్యత్ ఉంటుందన్నారు.. డిఒపి శివేంద్ర హనుమాన్ చేశాడని, అందులో తన వర్క్ గురించి అందరూ గొప్పగా చెబుతున్నారని అన్నారు.. మా సినిమాలో కూడా చాలా చక్కటి వర్క్‌చేశాడని అన్నారు. నరేష్‌తో పనిచేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. తనను చేసిన సీన్స్, డ్యాన్సులు, యాక్షన్ అద్భుతంగా ఉన్నాయన్నారు.



సెకండాఫ్‌లో తమ ఎమోషన్ పండించకపోతే క్లైమాక్స్ ఉండేది కాదని అన్నారు. రాజ్‌తరుణ్ కూడ చక్కని నటన కనబరిచాడని అన్నారు. మిర్నా, రుక్సర్, షబ్బీర్, రావు రమేష్‌గారు,. నాజర్ గారు అందరూ చక్కని పాత్రల్లో ఒదిగి పోయారన్నారు.. ఆషికాకి ప్రత్యేకంగా థాంక్స్ చెప్పాలన్నారు. అలాంటి పాత్ర చేయటం అంత సులువు కాదన్నారు. తన పాత్ర లోని రెండు లేయర్స్‌ను చాలా అద్భుతంగా చేసిందన్నారు. తనకి తెలుగులో చాలా మంచి కెరీర్ ఉంటుందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విజయ్ బిన్ని మాట్లాడుతూ, నా సామిరంగను ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. ఈసినిమాలో వింటేజ్ నాగార్జునగారిని చూపిస్తానని మాటిచ్చాను.. ఇపుడు ప్రేక్షకులు అభిమానుల స్పందన చూస్తుంటే.. చాలా ఆనందంగా ఉందన్నారు. మాట నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా హార్డ్‌వర్క్ చేసి సినిమాను తీశామన్నారు. మా కష్టానికి తగిన ప్రతిభను ప్రేక్షకుల నుంచి వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నన్ను దర్శకుడిగా ఎంచుకున్న నాగార్జున గారికి ధన్యవాదాలు అన్నారు.. నరేష్‌గారికి థాంక్స్ ఆయన సీన్స్ చూసి ప్రేక్షకులు థియేటర్లలో చాలా ఎమోషనల్ అవుతున్నారని అన్నారు.. అషికా రంగనాథ్ ఈసినిమాతో అందరి ఫోన్‌లో వాల్ పేపర్ అయిపోతారని అన్నారు.. ఈ సినిమా ఇంత స్పీడ్‌గా చేయటానికి , ఇంత గొప్ప క్వాలిటీతో రావటానికి కారణం మా నిర్మాత శ్రీనివాసగారు, పవన్‌గారికి ధన్యవాదాలు అన్నారు.. హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ బిన్ని, హీరోయిన్ ఆషికా రంగనాథ్, డిఒపి దాశరధి శివేంద్ర తదితరులు మాట్లాడారు.



## స్టైలిష్ లుక్స్

స్టైలిష్‌కు మారుపేరుగా నిలిచింది అందాల తార శ్రుతిహాసన్.. హిందీ, తెలుగు, తమిళ, మలయాళభాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందింది.. ఇటీవల ఆమె డిఫరెంట్ డ్రెస్‌తో ప్రత్యేకమైన నలుపు చీరను ధరించి, దుపట్టాలాగా స్టేల్ ఏసి, ఆమె బన్ స్టైయిల్‌ను ఎంచుకున్న తీరు ఆకట్టుకుంటోంది... తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఆమె ఫొటోలకు సూర్యాస్తమయాలు, చంద్ర ఆకాశం, రూమినేషన్‌లు అని క్యాప్షన్ పెట్టింది.. అద్భుతమైన రూపానికి క్రెడిట్ ఆమె స్టైలిష్ట్ నయన, అసిస్టెంట్ కాశిష్ సిన్హాకు చెందుతుందని అంటున్నారు.

# 'ఫైటర్' ట్రైలర్ రిలీజ్ డేట్

బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ హీరోగా దీపికా పదుకొనే హీరోయిన్‌గా బాలీవుడ్ యాక్షన్ చిత్రాల స్పెషలిస్టు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ఫైటర్.. ఈచిత్రం




కోసం బాలీవుడ్ ఆడియెన్స్ సహా యాక్షన్ మూవీ లవర్స్ కూడ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రం ఇది వరకే టీజర్‌తో మంచి స్పందన అందుకుంది.. ఇపుడు ఈసినిమా మంచి అవైటెడ్ ట్రైలర్ కట్ పై అప్‌డేట్ బయటకు వచ్చింది.. మేకర్స్ ఈచిత్రం ట్రైలర్‌ను జనవరి 15న మధ్యాహ్నం 12 గంటలకు రిలీజ్ చేయటానికి ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతానికి కేవలం హిందీ రిలీజ్‌కు మాత్రమే స్టిక్ అయి ఉండగా, పాన్‌ఇండియా రిలీజ్‌కు ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు.

# 'భలే ఉన్నాడే' ఫస్ట్‌లుక్ రిలీజ్

దర్శకుడిగా, నిర్మాతగా ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన డైరెక్టర్ మారుతి యూనిక్ కాన్సెప్ట్‌లతో విలక్షణమైన సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్‌తో పాన్‌ఇండియా చిత్రాన్ని రూపొందిస్తున్న ఆయన తన కొత్త ప్రొడక్షన్ వెంచర్‌ను అనౌన్స్‌చేశారు.. మారుతీ టీం ప్రోడక్ట్ సమర్పణలో రవికిరణ్ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్వీ కిరణ్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. విభిన్నమైన సబ్జెక్టుతో ఆకట్టుకుంటున్న యంగ్ హీరో రాజ్‌తరుణ్ ఈ హోల్సమ్ ఎంటర్‌టైనర్‌లో హీరోగా నటిస్తున్నారు. గీతా సుబ్రహ్మణ్యం, పెళ్లిగోల2, యుఅండ్ఐ హలో వరల్డ్ లాంటి విజయవంతమైన వెబ్‌సిరీస్‌లను అందించిన జి.శివసాయి వ్ధన్ ఈచిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స ఈచిత్రం




టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈసినిమాకు భలే ఉన్నాడే' అనే చక్కనటి టైటిల్ పెట్టారు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో రాజ్‌తరుణ్‌ను రాధగా ప్రజెంట్ చేశారు. ఫస్ట్‌లుక్ చాలా ఆసక్తికరంగా ఉంది. రాజ్‌తరుణ్ అందమైన చిరునవ్వుతో నడుస్తున్నపుడు బ్యాగ్రౌండ్‌లో పువ్వులు, అతని డ్రెసింగ్ యాక్సెసరీలు, మేకప్ వస్తువలు కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్‌లను క్రియే ట్ చేస్తుంది.. కృష్ణ పాత్రలో మనీషా కందూ క్ర్ హీరోయిన్‌గా పరిచయం అవుతుండగా, లెజెండరీ ఫిల్మ్ మేకర్ సంగీతం శ్రీనివాస్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. అభిరామి, అమ్ము అభిరామి , లీలా శాంసన్ ఇతర పాత్రల్లో నటించారు..మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నామని మేకర్స్ తెలిపారు.

# 'శ్రీశ్రీశ్రీ రాజవారు' రిలీజ్‌కు సన్నాహాలు

గుర్తుందా శీతాకాలం, రంగమార్తాండ చిత్రాల నిర్మాతగా చిత్రపరిశ్రమలో అందరికీ సుపరిచితమైన చింతపల్లి రామారావు వరుస సినిమాలు నిర్మిస్తూ తెలుగు పరిశ్రమలో దూసుకెళ్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో అశేష ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మీడియాతో ముచ్చటించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. శ్రీవేదాక్షర మూవీస్ పతాకంపై ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ సోలో హీరోగా దర్శకుడు వేగేళ్ల సతీష్ కాంబినేషన్‌లో శ్రీశ్రీశ్రీ రాజావారు నిర్మిస్తున్నారు.. అదిరిపోయే మంచి కమర్షియల్ సినిమా అన్నారు.. ఈనెలలోనే తొలికాపీ సిద్ధం కాబోతోందన్నారు. అలాగే ఈ ఏడాదిలో కన్నడలో ఓ ప్రముఖ స్టార్‌తో భారీసినిమా చేస్తున్నామన్నారు.. అలాగే మరాఠీలో మరో సినిమా నిర్మించబోతున్నామని తెలిపారు. తెలుగులో ఓ స్టార్ హీరోతో ఈఏడాది ఎండింగ్‌లో ఓ భారీ సినిమా నిర్మించబోతున్నామని తెలిపారు నను ఎంత భారీ సినిమాలు చేసినా, మంచి కమర్షియల్ వాల్యూస్‌తో పాటు సమాజానికి మేలు చేసే అంశాలు ఉండేలా సినిమాలు నిర్మిస్తానని తెలిపారు. ఈ క్రమంలో ఏడాదికి మూడు సినిమాలు నిర్మించేలా ప్లాన్‌చేస్తునా న్నమన్నారు.



# మాల్దీవుల నుంచి భారత్ సేనలు వైదొలగాలి



## 15వ తేదీలోపు దేశం వీడాలని అధ్యక్షుడి అల్టిమేటం

**న్యూఢిల్లీ, జనవరి 14:** మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు తమ దేశంలోని భారత సేనలు మొత్తం ఈనెల 15వ తేదీకల్లా వెళ్లిపోవాలని గడువు విధించారు. ప్రధానిమోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మోడీపై ఆదేశ ఎంపిలు ముగ్గురు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దౌత్యపరమైన వివాదాలు కూడాపెరిగాయి. మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంతో మొయిజ్జు ముందునుంచి తనకు అనుకూలం అని భావించిన చైనాతో దోస్తీ కట్టారు. చైనా పర్యటన నుంచి తిరిగిరాగానే మొయిజ్జు ఈప్రకటన చేయడం గమనార్హం. అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారి చైనాకు అధికారికంగా మొయిజ్జు పర్యటించారు. భారత్‌తో నెలకొన్న దౌత్యపరమైన వివాదాల నేపథ్యంలో తమ దేశంనుంచి ఈనెల 15వ తేదీలోపు భారత సైనికబలగాలు మొత్తం వెళ్లిపోవాలని ఆదేశించడం ఇపుడు భారత్‌కు మరింత ఆగ్రహం కలిగిస్తోంది. మాల్దీవులు ఇటీవలే చైనాతో తనసంబంధాలను మరింత మెరుగుపరుచుకుంటున్నది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులు ముగ్గురినీ తొలగించినప్పటికీ మాల్దీవుల్లోని ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే అధ్యక్షుడు మాత్రం మాది చిన్న దేశమే కావచ్చు.కానీ మా దేశ అంతర్గత వ్యవహారాల్లో మరొక దేశం జోక్యంచేసుకుంటే సహించేది లేదని అంతేకాకుండా తమపై పెత్తనంచేయడానికి మేం ఎవరికీ లైసెన్సు ఇవ్వలేదని వెల్లడించి మరింత వివాదాస్పదం అయ్యారు. మాల్దీవుల పబ్లిక్‌పాలసీ కార్యదర్శి మాట్లాడుతూ భారతీయ సైనికసిబ్బంది మాల్దీవుల్లో ఎంతమాత్రం ఉండడానికి వీలులేదని, అధ్యక్షుడు డా.మహనమద్ మొయిజ్జు విధానం అని ఇదే మా ప్రభుత్వ విధానమని కూడా ప్రకటించారు. సుమారు 88 భారతీయ బృందాలు ఇపుడు మాల్దీవుల్లో ఉన్నాయి. తమ గడ్డపై విదేశీ సైన్యం ఎంతమాత్రం ఉండకూడదని అధ్యక్షుడు కూడా గతంలోనే ప్రకటించారు. ఇండియా ఔట్ ప్రచారంతోనే ప్రస్తుత అధ్యక్షుడు అధికారంలోకి రాగలిగారు. ఇందుకోసం భారత్‌కూడా రెండుదేశాలతోకలిపి ఉన్నతస్థాయి కీలక కమిటీని సంప్రదింపులకు నియమించింది.

మొదటి సమావేశం మాలే విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగింది. భారత హైకమిసనర్ మును మహావర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. నజీమ్ మాట్లాడుతూ తాము చెప్పిన గడువుకు భారత్‌వైపునుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదని ఆయన ధృవీకరించారు. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాల్దీవులను పర్యటించి ప్రస్తుత అధ్యక్షుడితో చర్చలు కూడా జరిపారు. అంతకుముందు జరిపిన చర్చల్లో రెండు దేశాలు ఒక ఆచరణ యోగ్యమైన పరిష్కారానికి రావాలని నిర్ణయించారు. భారత్‌లో కూడా తమ సైనిక ప్లాట్‌ఫామ్‌లను అవసరమైతే మాల్దీవులు వినియోగించుకోవచ్చునికూడా ప్రతిపాదించింది. భారత సైనిక సిబ్బంది మాల్దీవుల్లో భారత ప్రాయోజిత రాడాలర్లను, నిఘా వ్యవస్థలను పర్యవేక్షిస్తున్నారు. భారత యుద్ధనౌకలు ఈ ప్రాంతంలో గస్తీకి ఉపకరిస్తున్నాయి. హిందూ మహాసముద్రంలోకి ఏదేశ నౌక వెళ్లాలన్నా మాల్దీవుల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అందుకే హిందూమహాసముద్రానికి గేట్‌వేగా మాల్దీవులను పేర్కొంటుంటారు. ఇటీవలే ధృవ్ హెలికాప్టర్లు, అనేక అత్యవసర పరిస్థితుల్లో మాల్దీవులకు సేవలందించాయి. ఈ దీవుల్లో కొన్నేళ్లుగా భారత సైనికబృందం పని చేస్తోంది.

అంతకుముందు విదేశాంగప్రతినిధి మాట్లాడుతూ రెండుదేశాలకు ఎదురవుతున్న సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కొనేందుకు పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగాజరిగే ప్రచారం మొట్టమొదట ఇబ్రహీం సోలేహ్‌కు ముందున్న అబ్దుల్లా యమీన్ ప్రారంభించారు. అయితే ఆయనపై అవినీతి క్రిమినల్‌కేసులు విచారణ జరిగి 11 ఏళ్ల జైలుశిక్ష పడటంతో ఆయన ఎన్నికల్లో పోటీచేసేందుకు అనర్హత వేటుపడింది. ఆయన మహ్మద్‌మొయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్‌చేసారు. అయితే భారత సైనిక బృందాల స్థానంలో చైనా బృందాలను అక్కడ మోహరింప చేయాలన్న లక్ష్యం తనకు లేదని అయితే తమ గడ్డపై విదేశీ స్థావరాలను అనుమతించమంటూ లౌక్యవాదంతో వ్యవహరిస్తున్నారు.



## మరో బోయింగ్ విమానం అత్యవసర ల్యాండింగ్

**టోక్యో, జనవరి 14:** అమెరికాలో గత వారం అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం డోర్‌ప్లగ్ గగనతలంలో ఊడిపోయిన తర్వాత బోయింగ్ 737 మ్యాక్స్‌లను అన్నిదేశాలు పక్కన పెట్టేసాయి. కానీ ఆ సంస్థకుచెందిన ఇతర విమానాల్లో లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. జపాన్‌లో ఆల్‌నిప్పన్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 737-800 విమానం కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు గుర్తించిన పైలట్లు విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేసారని సంస్థ ప్రకటించింది. సపోరో న్యూచిటోస్‌నుంచి తొయామకు బయలుదేరి విమానం 1182 గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే నాలుగు లేయర్లు కలిగిన కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు వెలుగుచూసాయి. అప్రమత్తం అయిన పైలట్లు విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 59 మంది ప్రయాణీకులు ఉన్నారు. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ 9 శ్రేణిలోనిది కాదని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. అలస్కా విమానఘటన తర్వాత బోయింగ్ 737 మాక్స్ 9 విమానాలను అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ గగనతలంలోకి ఎగునీయకుండా కట్టడిచేసింది. వీటిపై ఆంక్షలను మరికొంతకాలం పొడిగించింది. మరిన్ని భద్రత పరీక్షలకోసం ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. భారత్‌లోనూ వైమానికరంగ నియంత్రణ సంస్థ డిజిసిఎ దీనిపై దృష్టిపెట్టింది. అత్యవసర ద్వారాలను తక్షణమే తనిఖీచేయాలని దేశీయ ఎయిర్‌లైన్స్ సంస్థలకు గత వారం మార్గదర్శకాలు జారీచేసింది. దేశంలో ఈరకం విమానాలు మొత్తం 40వరకూ ఉన్నాయి వీటిని ఆకాశ ఎయిర్22, స్పైస్‌జెట్‌తొమినమది, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తొమ్మిదిచొప్పున నడుపుతున్నాయి.



## అయోధ్యలో హేమామాలిని నృత్య ప్రదర్శన

**న్యూఢిల్లీ, జనవరి 14:** యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఓ ప్రత్యేకత చోటుచేసుకోనుంది. బాలీవుడ్ డ్రీమ్‌గాళ్, బిజెపి నాయకురాలు హేమమాలిని రామాయణం ఆధారిత నృత్యనాటకం ప్రదర్శించనున్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో హేమామాలిని పాల్గొంటున్నారని ఆమె కార్యాలయం ఒక విడియో క్లిప్ విడుదల చేసింది. 'ప్రజలు ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు తొలిసారి అయోధ్య వస్తున్నాను. ఈ నెల 17న అయోధ్య ధామ్‌లో రామాయణం ఆధారిత నృత్య నాటకం ప్రదర్శించనున్నాను' అని ఆ విడియోలో హేమామాలిని తెలిపారు. దీంతోఒక్కసారిగా అభిమా నుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 'ఎప్పటికీ చెక్కుచెదరని అందం' అంటూ ఒకరు ట్వీట్ చేయగా 'చాలాకాలంగా మీ కోసం ఎదురుచూస్తున్నాం' అని మరో యూజర్ సంతోషం వ్యక్తం చేశారు.

హేమామాలిని గత యేడాది నవంబరులో తన లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన సంత్ కబీర్ 525వ జయంతి కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేశారు. ఇటీవల ముంబైలో జరిగిన ఇరా ఖాన్ నూపుర్ షఖెర వివాహ రిసెప్షన్‌లో అలనాటి నటి రేఖతో కలిసి కనిపించారు. బిజెపి నాయకురాలిగా ఆమె 2003లో రాజ్యసభ సభ్యురాలు అయ్యారు. హేమామాలిని భరతనాట్యంలో తనదైన ప్రతిభను చాటుకొంటుండగా, ఆమె కుమార్తెలు ఈషా డియోల్, అహనా డియోల్ ఒడిసీ దాన్సర్లుగా మంచి గుర్తింపు పొందారు. ఖజురహో డాన్స్ ఫెస్టివల్‌లో తల్లీకూతుళ్లు కలిసి నృత్య ప్రదర్శన ఇచ్చారు.



## ఉత్తర ఢిల్లీలో ఇంట్లోనే చలి మంటలు

### పొగతో ఊపిరాడక ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ, జనవరి 14:** చలిని తట్టుకునేందుకు రాత్రి పడుకునే ముందు ఇంట్లో చలి మంటలు వేసుకున్నారు. అయితే, ఆ పొగ వల్ల ఊపిరాడక ఆరుగురు మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రెండు ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. ఉత్తర ఢిల్లీలోని ఓ ఇంట్లో భార్యభర్తలు, 7, 8 యేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు మరణించినట్లు పోలీసులు గుర్తించారు. ఇంటి తలుపు లోపలనుంచి తాళంవేసి ఉండటంతో పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. చలిని తట్టుకునేందుకు శనివారం రాత్రి వేళ చలిమంటలు వేసుకోవడంతో పొగ వల్ల ఊపిరాడక ఆ నలుగురు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, పశ్చిమ ఢిల్లీలోని ఇంద్రపురి ప్రాంతంలో కూడా ఇదే తరహాలో మరో సంఘటన జరిగింది. నేపాల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించారు. వారిని ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించారు. చలిని తట్టుకునేందుకు ఇంట్లో మంట రాజేయడంతో పొగ వల్ల ఊపిరాడక వారు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతులు నేపాల్‌కు చెందిన రామ్‌బహదూర్ (57), అభిషేక్ (22)గా గుర్తించారు. ఈ సంఘటనపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓట్లకోసం మాత్రమే మోడీ మణిపూర్‌లో పర్యటిస్తారు

### భారత్‌జోడో న్యాయ్ యాత్రలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే



**ఇంఫాల్, జనవరి 14:** ప్రధాని మోడీ ఓట్లకోసం మాత్రమే మణిపూర్‌కు వస్తారని, ఇక్కడ కొనసాగుతున్న హింసాత్మక సంఘటనలు ఆయనకు పట్టవని, మణిపూర్‌లో కొనసాగుతున్న అసమర్థ సిఎంను తక్షణమే సాగనంపాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. భారత్ న్యాయ్‌జోడో యాత్రలో పాల్గొన్న ఖర్గే రాహుల్‌తో కలిసియాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు న్యాయ్‌యాత్ర వేదికపైనుంచి పార్టీ మద్దతుదారులతో మాట్లాడుతూ ఇపుడు ప్రధానిమోడీ నిరంతరం రామ్‌రామ్ నామజపంతోనే కొనసాగుతున్నారని దుయ్యబట్టారు. రాజకీయాలను మతంతో కలపకూడదని, ప్రస్తుత బిజెపి అదేచేస్తోందని, మతవిద్వేషాలను రెచ్చగొడుతోందని, తెగలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందుతోందని దుయ్యబట్టారు. బిజెపి పెదాలపై నిరంతరం రామ్ అన్న పదమే తాండవిస్తుందని, ప్రజల్లోకి మత విద్వేషాలను రెచ్చగొట్టకూడదన్నారు. ఓటుబ్యాంకు ప్రయోజనాలకోసం మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న హింసాత్మక వాతావరణం మోడీకి పట్టదని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగాయని, రైతుల హక్కులను అణిచివేసిందన్నారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మణిపూర్‌ను భారత్‌కు ఆభరణంగా సంభోదించేవారని అదే మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు కూడా కొనసాగించారన్నారు.

దేశస్వాతంత్ర్యం కోసం మణిపూర్‌ప్రజలు సాయుధ పోరాటం చేసారని, ఇక్కడిప్రజలు ఎంతో ధైర్యవంతులని దేశ సమైక్యతకు ఎంతోకృషిచేసారన్నారు. శాంతిని ప్రతి ఇంటింటికీ ప్రచారంచేసి ప్రజల్లో స్ఫూర్తిని పెంపొందిస్తున్నారని, ఇందుకోసమే ఆయన 6713 కిలోమీటర్ల భారత్‌జోడో న్యాయ్‌యాత్రను మణిపూర్‌నుంచి ముంబయి వరకూ 67 రోజులపాటు కొనసాగించే నిశ్చయంతో ముందుకువచ్చారని పేర్కొన్నారు. జోడోయాత్ర సందర్భంగా సీనియర్ నాయకులు జైరామ్‌రమేష్, కెసి వేణుగోపాల్, ఇతర ఉత్తరాదిరాష్ట్రాల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులు హాజరయ్యారు.

## భద్రతా వైఫల్యం కేసులో నిందితులకు నార్కో పరీక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 14:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి నిందితులకు జరిపిన నార్కో పరీక్షల్లోమాస్టర్‌మైండ్‌ఎవరో తెలిసిందని సంబంధిత దర్యాప్తు ఏజెన్సీలు పేరొనకంటున్నాయి. డిసెంబరు 13oవ తేదీ పార్లమెంటులోకి దూసుకొచ్చిన డి మనోరంజన్ ఈకుట్రకు సూత్రధారిగా పాలీగ్రాఫ్, నార్కోపరీక్షల్లో తేలినట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈకేసుకు సంబంధించి లలిత్‌ఝా అసలు మాస్టర్‌మైండ్ అని పోలీసులు గతంలోప్రకటించిన సంగతి తెలిసిందే. ఈకేసులో నిందితులుగాఉన్న సాగర్‌శర్మ, మనోరంజన్.డి. అమోల్ షిండే, నీలమ్ ఆజాద్, లలిత్‌ఝా, మహేశ్‌కుమావత్‌ను పోలీసులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరచగా నిందితులకు న్యాయస్థానం పోలీసు కస్టడీ విధించింది. ఈ క్రమంలో నీలమ్‌మినహా ఇతరులకు నార్కోపరీక్షలు నిర్వహించారు. నీలమ్‌మాత్రం ఈపరీక్షలకు అంగీకరించలేదు. డిసెంబరు 8న గుజరాత్‌లో నార్కోపరీక్షలు నిర్వహించినట్లు పోలీసులుతెలిపారు. సాగర్, మనోరంజన్‌కు అదనంగా బ్రెయిన్ మ్యాపింగ్‌పరీక్ష కూడా నిర్వహించారు. దేశంలో నిరుద్యోగిత, మణిపూర్‌సంక్షోభం, రైతులనిరసనల నేపథ్యంలో నింది తులు ప్రభుత్వానికి ఒక సందేశం పనంపించేందుకు ఈచర్యలకు పాల్పడ్డారని పోలీసులు తేల్చారు. ఈకేసుకు సంబంధించి మరికొంత మందిని ప్రశ్నించాల్సి ఉందని, ఫోరెన్సిక్ ఆధారాలుకూడా రావాల్సి ఉందని చెప్పారు. ఈ ఘటనలో నిందితులు మనోరంజన్, డి,సాగర్‌శర్మ, జీరో అవర్ సందర్భంగా పబ్లిక్ గానయలరీలోనుంచి సభమధ్యలోకి ఒక్కసారిగా దూకి పెద్దపెట్టున నినాదాలుచేస్తూ గ్యాస్ కానిస్టర్లు వదిలారు. మరో వైపు పార్లమెంటు బయట అమోల్‌షిండే, నీలమ్ ఆజాద్ గ్యాస్‌క్యానిస్టర్లు వదిలి కలవరం కలిగించారు. అయితే అందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ప్రపంచవ్యాప్తంగా హమాస్ నెట్‌వర్క్

### ఐరోపాలో ఇజ్రాయెలీలపై దాడులకు కుట్ర

**జెరుసలేం, జనవరి 14:** లెబనాన్ కేంద్రంగా ఐరోపా దేశాల్లో హమాస్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఈ వివరాలను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం, ఇంటెలిజెన్స్ సంస్థలైన మొస్సాద్, సిన్‌బెట్‌లు వెల్లడించాయి. ఐరోపాలో ఇజ్రాయెల్ పౌరులు, యూదులపై దాడులు చేయాలనే లక్ష్యంతో ఇవి పనిచేస్తున్నట్లు వివరించాయి. వీటి కార్యకలాపాలను లెబనాన్‌లోని హమాస్ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన సలేహ్ అరౌరి, ఖలీల్ కకూడా హమాస్‌కు చెందిన కీలక నేతలే. డిసెంబరులో హమాస్ సెల్స్‌ను డెన్మార్క్, జర్మనీ, హాలెండ్‌లో అరెస్టు చేశారు. యూదులకు వ్యతిరేకంగా దాడులకు కుట్ర పన్నుతున్నారనే ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అక్టోబరు 7 నాటి దాడి తర్వాత హమాస్ నాయకులు తమ లక్ష్యాల్లో ఉన్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. వెస్ట్‌బ్యాంక్‌లో హింసకు అరౌరి ప్రధాన సూత్రధారి అని వెల్లడించింది. ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమాసియాలోని దేశాల్లో దాడులకు పాల్పడాలన్న హమాస్ కుట్రలను భగ్నం చేయడానికి పని చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. మొస్సాద్, షిన్‌బెట్ ఏజెన్సీలు విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. స్వీడన్‌లోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నారని వెల్లడించారు.

డానిష్ స్ట్రీట్ గ్యాంగ్ ఎల్‌టిఎఫ్‌తో కలసి హమాస్ పనిచేస్తోందని ఇజ్రాయెల్ వెల్లడించింది. మానవ రహిత విమానాలను కూడా హమాస్ సమకూర్చుకొంటోందన్నారు. ఇంతకుమించిన సమాచారం వెల్లడిస్తే విదేశీ దర్యాప్తు సంస్థలకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంది. డానిష్ గ్యాంగ్ లాయల్ టు ఫామిలియా 'ఎల్‌టిఎఫ్'తో హమాస్ సంబంధాలు నడపడంలో ఖలీల్ అల్ ఖరాజ్ కీలక పాత్ర పోషించాడు. నవంబరులో ఇతడిని ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. హమాస్ తరఫున ఎల్‌టిఎఫ్ సంస్థ ఐరోపా దేశాలైన డెన్మార్క్, జర్మనీ, స్వీడన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.



## మాలే మేయర్ ఎన్నికల్లో ప్రతిపక్షం గెలుపు

### మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జుకు షాక్

**మాలె, జనవరి 14:** అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకు షాక్ తగిలింది. రాజధాని మాలే మేయర్ ఎన్నికల్లో ఆయన పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పీఎన్సీ ఘోరంగా ఓడిపోయింది. భారత అనుకూల పార్టీ అయిన మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీ ఘనవిజయం సాధించింది. భారత్‌తో దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. మాలే మేయర్‌గా ఎండిపికి చెందిన ఆదమ్ అజీమ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో దిగేంతవరకూ పదవిలో మొయిజ్జు కొనసాగారు. అజీమ్ గెలుపును మాల్దీవుల మీడియా అఖండ విజయంగా వర్ణించింది. ఎండిపికి ప్రస్తుతం భారత అనుకూల విధానాలను అనుసరించే మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలే నాయకత్వం వహిస్తున్నారు. చైనా అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న మొయిజ్జుచేతిలో అధ్యక్ష ఎన్నికల్లో సోలేహ్ ఓటమి చవిచూసారు. మేయర్ గెలుపు ఎండిపికి రాజకీయంగా కలిసొస్తుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. భారత ప్రధాని మోడీ, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు ఎంపీలు నోరుపారేసుకున్న క్రమంలో ఇరుదేశాల మధ్య దౌత్యవిభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. దీనితో పర్యాటక ఆధారిత దేశమైన మాల్దీవులకు ఎవరూ వెళ్లొద్దని సామాజిక మాధ్యమాల్లో భారత్‌లోని వివిధ వర్గాలనుంచి జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పిలుపునకు వివిధ రంగాల ప్రముఖులనుంచి మద్దతు లభించింది. మాల్దీవులకు బదులు మన లక్షద్వీప్‌నకు వెళ్లాలని నెటిజన్లు ప్రచారం హోరెత్తిస్తున్నారు.

## భారతీయ అమెరికన్ వివేక్ అవినీతిపరుడు, ఆర్థిక నేరగాడు

### అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ విమర్శలు



**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామిపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. తన మద్దతుదారులు ఆయనకు ఓటు వేయొద్దని కోరారు. వివేక్ అవినీతిపరుడని, ఆర్థిక నేరగాడని ఆరోపించారు. మోసపూరిత ప్రచారాలతో తన అనుచరుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 'మీరు అయోవాలో రిపబ్లికన్ పార్టీ అనుచరులైతే.. డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు తెలుపండి. వివేక్‌కు దూరంగా ఉండండి. ఆయనో మోసగాడు' అని ట్రంప్ ప్రచార సలహాదారుడు క్రిస్ లాసివిటా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ఉన్న వివేక్.. మొదటి నుంచి ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నారు. కాలరాడో కోర్టు తీర్పు తర్వాత ట్రంప్ పోటీ చేయకుంటే.. తాను ఎన్నికల బరి నుంచి వైదొలగుతానని ప్రకటించారు. మిగిలిన రిపబ్లికన్ అభ్యర్థులు సైతం పోటీకి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సమయంలో వివేక్ నిర్ణయాన్ని ట్రంప్ మెచ్చుకున్నారు.

డొనాల్డ్ ట్రంప్ విమర్శలపై వివేక్ స్పందించారు. 'నన్ను విమర్శిస్తూ ట్రంప్ చేసిన పోస్టు చూశాను. ఆయన ప్రచార సలహాదారుల సూచనతో ఇలాంటి పరిస్థితి తలెత్తడం దురదృష్టకరం. ఇకపై స్నేహపూర్వకమైన ఆరోపణలు ఏ మాత్రం పనిచేయవని భావిస్తున్నా. ట్రంప్‌పై ప్రతివిమర్శలు చేయాలనుకోవడం లేదు. ఆయన 21వ శతాబ్దపు గొప్ప అధ్యక్షుడు. అయోవా ప్రచారంలో ట్రంప్ మద్దతుదారులను కలిశాను. వారంతా ఆయన అభ్యర్థిత్వంపై ఆందోళనగా ఉన్నారు' అని వివేక్ ట్వీట్ చేశారు.

ప్రస్తుతం అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ ప్రచారంలో అయోవాలో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ఆయనకు 53.6 శాతం మంది మద్దతు తెలుపగా, వివేక్‌కు 7.6 శాతం మంది మాత్రమే అనుకూలంగా ఉన్నారు. సోమవారం పలు మీడియా సంస్థలు అయోవా పోల్ సర్వేలను వెల్లడించనున్న నేపథ్యంలో ట్రంప్ విమర్శలు చర్చనీయాంశంగా మారాయి.

## ఉగ్రచర్యల కట్టడికి జమ్ముకాశ్మీర్‌లో సర్వశక్తి ఆపరేషన్



**శ్రీనగర్, జనవరి 14:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దిశగా పాకిస్థాన్ అమలు చేస్తున్న ప్రణాళికలను అడ్డుకునేందుకు భారత సైన్యం ఆపరేషన్ సర్వశక్తిని ప్రారంభించింది. పీర్ పంజాల్ పర్వతశ్రేణుల్లో దక్షిణాన ముఖ్యంగా రాజౌరి పూంఛ్ సెక్టారులో ఉగ్రవాదాన్ని ఎగదోసేందుకు పాక్ అండఉన్న ఉగ్రమూకలు చెలరేగుతున్నాయి. ఇటీవలి ఉగ్రదాడుల్లో 20 ట్రూపులు హతమయ్యాయి. వారి దుశ్చర్యలను అడ్డుకునే దిశగా భారీ ఎత్తున ఆపరేషన్ సర్వశక్తికి శ్రీకారం చుట్టారు. ఈ ఆపరేషన్‌లోభాగంగాభద్రతా దళాలు పీర్‌పంజాల్ పర్వత శ్రేణులతోపాటు కేంద్రపాలిత ప్రాంతం అంతా ఉగ్రవాదుల ఆచూకీకోసం సంయుక్తంగా విస్తృత గాలింపులు చేపడతాయి. జమ్ము కాశ్మీర్ పోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్, ప్రత్యేక ఆపరేషన్లదళం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు వీరికి సహకరిస్తాయని అధికారులు తెలిపారు. కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండాలని ఉత్తర ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సూచనలుచేసారు. దక్షిణ కాశ్మీర్‌భద్రతకు బాధ్యత వహిస్తున్న సైన్యంలోని విక్టర్‌దళాల ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఉమ్మడి సమీక్షసమావేశం నిర్వహించారు. అంతకు ముందు కుప్వారా జిల్లాలోనిమాచిల్‌సెక్టారు ఫార్వర్డు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్ల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన దళాలు సిబ్బందితో జమ్ముకాశ్మీర్ పోలీసులు సరిహద్దుభద్రతాదళం, బోర్డర్‌రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిదులతోనూ కమాండర్ సంప్రదింపులు జరిపారు.

## షిండే శివసేనలో చేరిన కేంద్రమాజీ మంత్రి మిలింద్ దేవర



**ముంబయి, జనవరి 14:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవర కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సమక్షంలో ఆయన షిండే శివసేన పార్టీలో చేరారు. ఇండియా కూటమి భాగస్వామిగా సౌత్‌ముంబయి స్థానం ఉద్ధవ్‌థాకరే శివసేనకు వెళుతుందన్న సమాచారంతోనే తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న ఐదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచేసుకోక తప్పదని ఆయన అన్నారు. తన తండ్రి కాంగ్రెస్ పార్టీలో 1969లో చేరారని, తనకు తాను 2004లో పార్టీలోచేరానని పేరొనకన్నారు. కాంగ్రెస్, థాకరే శివసేన నిర్మాణాత్మక అంశాలపై పనిచేయడంలేదని, మహారాష్ట్ర ప్రత్యేకించి ముంబయి అభివృద్ధికి షిండే ఆధ్వర్యంలోజరుగుతున్న కృషినిచూసి తాను ఈ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో తనకున్న 55 ఏళ్ల అనుబంధానికి తెరపడింది. ఇన్నాళ్లూ మద్దతుగానిలిచిన కార్యకర్తలు, సహచరులు, పార్టీ నేతలకు ధన్యవాదాలు, అభివృద్ధిబాటలో పయనిస్తున్నానని ట్వీట్‌చేసారు. సీనియర్‌నేత మురళి దేవర కుమారుడైన మిలింద్ దేవర 2004,2009 ఎన్నికల్లో ముంబయి సౌత్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. ఆతర్వాత 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. శివసేననేత అర్వింద్ సావంత్‌చేతిలో ఓడిపోయారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన పార్టీలో దేవర చేరతారని ప్రచారం పెరిగింది. లోక్‌సభ ఎన్నికలకుముందు కాంగ్రెస్ పార్టీకి ఇదో పెద్ద షాక్. మిలింద్ ఒక్కరేకాదు. ఐదేళ్లలో మరో పదిమంది ముఖ్యనేతలు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. కపిల్‌సిబాల్, గులాం నబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియా తదితరులు పార్టీని వీడారు. ముంబయి సౌత్ సీటును ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి కేటాయించడంపై ఆయన అసంతృప్తితో ఉన్నారు. కూటమి భాగస్వామి అటువంట ప్రకటనలు ఆపకపోతే తమ పార్టీకూడా పలుస్థానాలకు అభ్యర్థులనుప్రకటిస్తుందని విమర్శించారు. మిలింద్ దేవరా తండ్రి మురళీ దేవరాకు అన్ని రాజకీయ పార్టీల్లో స్నేహితులు ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. మురళీ దేవరాతో సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాను. ఆయనకు అన్ని రాజకీయ పార్టీల్లో సన్నిహిత మిత్రులు ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం అండగా నిలిచిన ధృడమైన కాంగ్రెస్‌వాది అని మిలింద్‌దేవర చెప్పారు.

## తిరుమల సమాచారం



### వైభవంగా గోదా కల్యాణం

**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం చివరన ముగింపురోజు ఆదివారం సాయంత్రం గోదాదేవి కల్యాణం వేడుకగా నిర్వహించారు. తిరుపతిలోని అన్నమాచార్యకళామందిరంలో టిటిడి ఆధ్వర్యంలో గోదా కల్యాణం వైభవంగా జరిగింది. దేశవ్యాప్తంగా 216 కేంద్రాల్లో నెలరోజుల పాటు పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు.ముందుగా గోదాదేవి రంగనాథస్వామి ఉత్స వర్లను వేదికపై కొలువుదీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగాకల్యాణఘట్టం నిర్వహించారు. అమ్మవారి కల్యాణం వైభవంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో టిటిడి ఎవ్ఎసిఎఒ బాలాజీ,ప్రాజెక్టుల ఏఇఒ శ్రీరాములు, సూపరింటెండెంట్ రామచంద్ర,ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం భక్తులు పాల్గొన్నారు.

### వేడుకగా భోగి తేరు



**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం చివరన భోగిపండుగ సందర్భంగా తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారి భోగితేరు ఆదివారం రాత్రి వేడుకగా జరిగింది. ఆలయ అర్చకులు స్వామిఅమ్మవార్లను భోగితేరుపై కొలువుదీర్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో తేరును ఊరేగించారు.

### రేపు పార్వేట ఉత్సవం: ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,జనవరి 14ప్రభాత వార్త ప్రతినిధి:** మకరసంక్రాంతి పర్వదినం మరుసటిరోజు కనుమపండుగరోజు శ్రీనివాసుడు వేటకు వెళ్ళడం ఆనవాయితీ. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా కనుమపండుగరోజు తిరుమలలోని పార్వేటమండపం వద్ద పార్వేట ఉత్సవం నిర్వహిస్తుంది. మంగళవారం 16వతేదీ మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిమలయప్పస్వామి, కృ ష్ణస్వామి వేర్వేరు పల్లకీల్లో పార్వేటమండపం వేంచేపుచేస్తారు.అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు అనంతరం ఆలయానికి చేరు కుంటారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో జరిగే ఆర్జితసేవలు అష్టదళ పాదపద్మా రాధన, కల్యాణోత్స వం, ఊంజల్సేవ, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేసింది.

# బరి తెగించిన బరులు, యధేచ్ఛగా కోడిపందాలు

## రకరకాల జూద క్రీడలు, హద్దుమీరిన అశ్లీల నృత్యాలు, వేడుకగా భోగి పండుగ

**విజయకుమార్ ఘంటా/ విజయవాడ**

సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను,ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి.పోలీసు హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా ఆ పార్టీ,ఈ పార్టీ అని లేకుండా కోడిపందాల బరులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అధికార పార్టీ,విపక్షపార్టీలు పోటాపోటీ బరులను నిర్వహిస్తున్నాయి. విద్య, వృత్తి నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ సందర్భంగా సొంతూళ్లకు చేరుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని పలు కీలక ప్రాంతాల్లో కోడిపందాల సందడి నెలకుంది. కొవిడ్ను సైతం లెక్కించకుండా పందాలు కాస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా బరుల సమీపంలో వేసిన డేరాల్లో ల్యాప్ల్యాప్ల నుంచి ఆన్లైన్లోంచి బరుల్లో పందాలు చేస్తూ బెట్టింగ్కు పాల్పడుతున్న బ్యాచ్లున్నారు.అంతే కాకుండా బరిలో జరుగుతున్న పందాలను స్క్రీన్లపై కొన్ని శిబిరాల్లో ప్రదర్శిస్తూ పోటీలు నిర్వహించారు.ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు జిల్లాల శివారుల్లో నదీతీరంలోని లంకల్లో సాగుతున్న కోడి పందాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా పందాలు చూసేందుకు తరలివస్తున్నారు.పలు బరుల వద్ద పోటీలను నియంత్రించలేక పోలీసులు చేతులు ఎత్తేసారు. బరులకు తోడు చక్రజూదం.పేకాట.మూజువాణి ఆటలు,ఇతర కార్యక్రమాలకు కొదవ లేదు.దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. తెలుగు వారి పెద్ద పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే చిన్నా పెద్ద అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి బోగి మంటలు



వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి సందడి చేశారు. కరోనా.ప్రకృతి వైపరీత్యాల వలన చోటు చేసుకున్న చేదు జ్ఞాపకాలను భోగిమంటల్లో వేసి.. తీపి గురుతులతో సంక్రాంతికి ఆహ్వానం పలుకుదామని రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ సంబరాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అనంతరం భోగి చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. సాయంత్రం బొమ్మల కొలువు వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తుల వద్ద చిన్న పిల్లలకు భోగి పళ్లు పోస్తామని ఇవో భ్రమరంబా తెలిపారు. సంక్రమణ మహాపర్వానికి ముందురోజు చేసుకునే భోగి పండుగను ఆధ్యాత్మిక నగరి తిరుమలలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. కృష్ణా- గుంటూరు నది తీరంలో అశ్లీలనృత్యాల ప్రదర్శనలు జరిగాయి.ఒక దశలో ఈ ప్రదర్శనల్లో దుస్తులు లేకుండా డ్యాన్స్ లు చేసినట్లు సమాచారం. దెందులూరు, ఆకివీడు, పెదవేగి, కుక్కునూరు, భీమవరం, అయిభీమవరం, వెంప, పాలకొల్లు, లింగపాలెం, చింతలపూడి, జంగారెడ్డి గూడెం, తాడేపల్లిగూడెం, మొగల్తూరు, పోడూరు, కామవరపుకోట, ఏలూరు,భీమివరం, నరసాపురం పందాలు అదురుతున్నాయి. ఈ ప్రాంతాలకు తెలంగాణ, మహారాష్ట్ర, చెన్నయి లతో పాటు విదేశాల నుంచి భారీగా పందెందారులు వచ్చి చేరుతున్నారు. బరుల్లో రూ.లక్ష నుంచి 10 లక్షల వరకు పందెం కడుతున్నారు. కొన్ని చోటల రూ.2లక్షల చొప్పున ముసుగు పందాలు నిర్వహిస్తున్నారు. అయితే పందాల్లోని బరుల్లో దాదాపు అత్యధికశాతం కోళ్ళ కాళ్ళకు కత్తులు కట్టడం వంటి అమానవీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడం,ఉన్నంతలో మాస్కులు ఉంటే పోటీల బరుల దగ్గరకు అనుమతించడం వంటి చర్యలను నిర్వాహకులు చేపట్టారు.కోడిపందాల ప్రాంతంలో జూదం, వ్యభిచారం. పేకాట, గుండాటలను అదుపు చేస్తున్నట్లు ఏపీ పోలీసులు తెలియజేస్తోంది. రాజకీయాంశాల నేపథ్యంలో పోలీసులు వీటిని చూసిచూడనట్లు వదిలేసినా వ్యభిచారం.జూదం. ఆన్లైన్ గాంబ్లింగ్ను పట్టించుకోకపోవడం ఆక్షేపణీయంగా మారింది. ఈ నెల 12నుంచే ఈ పోటీలు జరుగు తున్నాయి. కొన్నిచోట్ల బోగి,సంక్రాంతి రోజుల్లో పందాలు అనుహ్యంగా తారా స్థాయిలో సాగాయి. పందాల మొత్తం రూ.కోట్లలో ఉంది. నందిగామ. జగ్గయ్యపేట.మైలవరం. తిరువూరు, గన్నవరం,జిల్లాలోని నదీ తీర ప్రాంతాల్లో బరులు నిర్వహించారు.ఇదే తరహాలో గుంటూరు జిల్లాల్లోను కోడి పందాల బరులు సాగాయి. గురజాల ప్రాంతంలో హుషారుగా పందాలు సాగాయి. తూర్పు గోదావరి జిల్లాలో కోడిపందాలు సైరా.సై అన్నట్లు సాగాయి. 500లకు పైగా బరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహించారు. వీటికి అనుసంధానంగా పేకాట, గుండాట, ఇతర కార్యక్రమాలు సాగాయి. 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని.. కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని పోలీసులు పదేపదే హెచ్చరించారు. అయినా రాజకీయ ఒత్తిళ్లతో రూ.కోట్ల జూదానికి తెరలేచింది. గుంటూరు జిల్లాలో పెదకూరపాడు, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో 19 బరులు ఏర్పాటయ్యాయి. వీటిలో కోడి పందేలతో పాటు పేకాట కొనసాగింది. పెదకూరపాడు నియోజకవర్గంలోని బలుసుపాడులో ఏర్పాటు చేసిన బరుల వద్దకు వైకాపా ఎంపిలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వల్లభనేని బాలశౌరి, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డితో పాటు పలువురు నాయకులు తరలివచ్చారు. బలుసుపాడు శిబిరం వద్దకు తెలంగాణకు చెందిన తెరాస ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై పందేలు చూశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో గురువారం కోడి పందాలు జోరుగా సాగాయి. దెందులూరు, ఆకివీడు, పెదవేగి, కుక్కునూరు, భీమవరం, అయిభీమవరం, వెంప, పాలకొల్లు, లింగపాలెం, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, తాడేపల్లి గూడెం, మొగల్తూరు, పోడూరు, కామవరపుకోట,ఏలూరు,భీమివరం,నరసాపురం పందాలు అదురుతున్నాయి.ఈ ప్రాంతాలతో పాటుగా కాకినాడ,నరసాపురం,అమలాపురం తదితర ప్రాంతాల్లో భారీగా పందాలు వేశారు.ఈ ప్రాంతాలకు తెలంగాణా,మహారాష్ట్ర,చెన్నయిలతో పాటు విదేశాల నుంచి భారీగా పందెందారులు వచ్చి చేరుతున్నారు.

# 16న లేపాక్షి ఆలయాన్ని సందర్శించనున్న ప్రధాని మోడీ

## ప్రధాని భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్ఎల్ పి.కె.యాదవ్

**లేపాక్షి, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి దేవాలయాన్ని ఈ నెల 16వతేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి సందర్శించనున్నట్లు కలెక్టర్ అరుణ్బాబు తెలిపారు. అదేవిధంగా మోడీ పర్యటనలో కేంద్రమంత్రి నిర్మలాసీతా రామన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిలు కూడా పర్యటలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ అరుణ్బాబు, ఎస్పి మాధవరెడ్డి హెలిప్యాడ్ నిర్మాణం కోసం జవహర్ నవోదయ విద్యాలయం, మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాల, చిలమత్తూరు జాతీయ రహదారి పక్కనే వున్న పల్లపు భూములను పరిశీలించారు. చివరికి లేపాక్షి, చిలమత్తూరు రహదారిలోని పల్లపు భూములను ఎంపిక చేసి నాలుగు హెలిప్యాడ్ల నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. పాలసముద్రం సమీపంలోని నాసిన్ ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోడి ఈ నెల 16న రానున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం లేపాక్షి ఆలయ సందర్శనకు ప్రధాని మోడీ పర్యటన ఖరారు అయింది. ప్రధాని మోడి పర్యటన ఏర్పాట్లను ఏఎస్ఎల్ పికె యాదవ్, కలెక్టర్ అరుణ్బాబు, ఎస్పి మాధవరెడ్డి, టూరిజంశాఖ అధికారి నాగేశ్వరరావు, భారతీయ పురాతత్వ సర్వేక్షణ శాఖ దక్షిణ భారతదేశ రీజినల్ డైరెక్టర్ నవరత్నకుమార్ పాఠక్ తదితరులు పర్యవేక్షణ ఏర్పాట్లను సమీక్షించారు. హెలిప్యాడ్ నుండి ఏ మార్గం ద్వారా ప్రధాని ఆలయానికి తీసుకురావాలో రూట్ మ్యాప్ను ఖరారు చేశారు. హెలిప్యాడ్ నుండి ప్రధానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏ విధంగా చేయాలో సమీక్షించారు. అనంతరం ఆలయంలో ప్రధాని రూట్మ్యాప్లో కూడా ఖరారు చేశారు. ఆలయంలో ఏ విధంగా పూజలు నిర్వహించాలో సంబంధిత అధికారులు దేవాదాయశాఖ అధికారులకు అర్చకులకు సూచించారు. ఆలయ కట్టుబాట్లను ఆలయ పురోహితులు లక్ష్మీనరసింహాశర్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి పర్యటనపై అధికారులతో సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కంజాక్షన్, రూరల్ సిఐ వేణుగోపాల్, తహశీల్దార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షి ఆలయం వద్ద ప్రధాని భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

### నేడు సింహ వాహనంపై అమ్మవారి దర్శనం

**శ్రీకాళహస్తి, జనవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా ఏర్పాటు చేసారు.ఆదివారం వేకువ జామున భోగిమంటలను ఆలయంలోని కోట మండపం వద్ద ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8గంటలకు సంక్రాంతి పండగ సందర్భంగా ప్రదోష మూర్తులుపల్లకి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. గౌరమ్మను సింహ వాహనంపై గ్రామోత్స వం నిర్వహించబడుతుంది. గౌరమ్మను నారద పుష్కరిణి చుట్టు ఉత్స వం నిర్వహించబడుతుందని ప్రకటించారు. మంగళవారం కనుమ సందర్భంగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ సందర్భంగా రాహుకేతుదోష నివారణ పూజలు మినహా అన్ని అర్జిత సేవలను రద్దు చేసినట్లు ప్రకటించారు.కాగా మకర సంక్రాంతి సందర్భంగా 16కాళ్ళ మండపంలో వెలసిన అయ్యప్పకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించబడుతుందని ఆలయాధికారులు వివరించారు.

### వచ్చే సంక్రాంతికి జనం మెచ్చే పాలన

#### వైజాగ్లో భోగి మంటల్లో చీకటి జీవోలు వేసిన పరిటాల సునీత



చీకటి జీవో ప్రతులను భోగి మంటల్లో వేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జనవరి 14 ప్రభా తవార్త బ్యూరో:** జగన్రెడ్డి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి తన పాలన అంతా చీకటి జీవోలు, కక్ష సాధింపులకే పరిమితమయ్యారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత పనుల నిమిత్తం వైజాగ్లో ఉన్న ఆమె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చినచీకటి జీఓలను భోగిమంట్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో అనేక జీవోల ద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కేవలం ప్రజలతో కేవలం ప్రజలతో మాత్రమే కాకుండా వారి పక్షాన నిలబడుతున్న ప్రతిపక్షాలను కూడా అణిచివేసేందుకు దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జీవోలు తీసుకొచ్చాని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ-1 ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రభుత్వం చేశారని విమర్శించారు. ఎన్నోసార్లు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, జీవోలపై హైకోర్టు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో మాత్రం కనీస స్పందన లేదని ఆమె విమర్శించారు. ఈ దుర్మార్గాలన్నీ ఈ భోగి మంటల్లో కాలిపోవాలని, రాష్ట్రాన్ని దుష్టపాలన నుంచి విడిపించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిపౌరుడు ముందుకు రావాలన్నారు. 2025 సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతో షంగా గడుపుకోవాలంటే ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే సంక్రాంతి పండుగకు రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చంద్రబాబు పని చేస్తారని ఆమె అన్నారు.

# సాక్షాత్కరించిన నూరేళ్ల నాటి తిరుమల ఆలయం

## తిరుమలేశుడే దిగివస్తే, ఆ ఆనందం వేరబ్బా!

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగకు ఆ తిరుమలేశుడే మన మధ్యకు వస్తే ఆ ఆనందం వేరుగా ఉంటుంది. దివ్య దర్శ నానికి వరుసలు కట్టించి, తన చెంతకు రప్పించే శ్రీమన్నారాయణుడు, మన ముందు సాక్షాత్కరిస్తే ఆ అలౌకికానందానుభూతిని అక్షరాలు పట్టుకోలేవు. రాష్ట్ర ప్రభుత్వం సీఎంవో ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో అదే జరిగింది. నూరేళ్లనాటి తిరుమలలోని శ్రీవెంకటేశ్వరుని ఆలయ ప్రాంగణ దృశ్యఘ ట్టాన్ని అదే మాదిరిగా టీటీడీ మార్గనిర్దేశంలో ఏర్పాటు చేసారు.తిరుమలలో ఉన్నామా? అనే భావన కలిగించే రీతిలో ఈ ఘట్ట నిర్మాణం జరిగింది.ఆలయంలో తిరుమల వెంకన్న దర్శన మిస్తుంటే భక్తులు పులకింతకు లోనయ్యారు. సీఎం జగన్, ఆయన సతీమణి భారతీ ఇక్కడ స్వామివారికి పూజలు చేసారు. టీటీడీ అర్చక స్వాములు ఈ నమూనా ఆలయంలో స్వామి వారికి వేదమంత్రాల నడుమ అర్చనలు, క్రతువులు నిర్వహించారు.వారు సీఎం జగన్ దంపతులకు వేదాశ్శీస్సులు అందించారు. తెలుగు సంప్రదాయక నృత్యాలు ఈ కళావేదిక ప్రాంగణంలో సుప్రసిద్ద నాట్యకళాకారులు ప్రదర్శించి అలరించారు. ఆంధ్రనాట్యం, పేరణి, భారత నాట్యం, కూచిపూడి నృత్యాలు ఇక్కడ సంప్రదాయక పద్ధతుల్లో ప్రదర్శించారని నిర్వాహణాధికారులు తెలిపారు. వర్ధమాన గాయకులు అద్భుత పాటలు పాడారు. జానపద నృత్యాలను నవీన నాట్యరీతులతో కలగలిపి ప్రదర్శించారు.



వందేళ్లకు పూర్వం టిటిడి నమునా కట్టడం



### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి

**విజయవాడ.జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా కురుమద్దాలిలో ఆదివారం పండుగ పూట విషాదం చోటు చేసుకుంది.రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. పామర్రు మండలం కురుమద్దాలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తానేటి హరిష్, పంది గోవింద్ మృతి చెందారు. బంకు వద్ద పెట్రోల్ కొట్టించుకుని ఈ యువకులు ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. యువకులు మరణవార్త విని వారి కుటుంబాల సభ్యులు కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటనా స్థలంలో పరిస్థితులను సమీక్షించారు. ఘటనకు దారి తీసిన అంశాలపై ఆ పరిసరాలకు చెందిన వారిని, సాక్షులను విచారిస్తూ,సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు.

### చిత్తూరులో ఆగని రైళ్లు.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల్లోనే ప్రముఖ జిల్లాగా పేరుగాంచిన చిత్తూరు జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికీ, రైల్వే శాఖ మాత్రం చిత్తూరు జిల్లా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైల్వే వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని చిత్తూరు మీదుగా తూర్పు-పడమర-దక్షిణాది రాష్ట్రాలకు రైలు రవాణా సదుపాయం ఉంది. రైళ్లు కూడా చిత్తూరు మీదుగా ఆయా ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్న రైళ్లు మాత్రం జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఆపక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది చిత్తూరు పరిస్థితి. చిత్తూరు-కట్పాడిల మీదుగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లి-చెన్నై-మదనపల్లి మధ్య రైళ్లు నడపాలని ఇప్పటికే చాలా రోజుల నుంచి ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే హౌరా-యశ్వంతపూర్-హౌరా మధ్య తిరిగే నెంబర్ 12863/64 డైలీ సూపర్ఫాస్ట్ ఎక్ స్ప్రెస్ తోపాటు, తిరుపతి-రామేశ్వరం-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 16779/80 త్రై వీక్లీ ఎక్స్ప్రెస్ను, ఓఖా-రామేశ్వరం- ఓఖాల మధ్య తిరిగే నెంబర్ 17633/34 వీక్లీ ఎక్స్ప్రెస్ను, హరియ-యశ్వంతపూర్-హరియల మధ్య తిరిగే నెంబర్ 12889/90 వీక్లీ ఎక్స్ప్రెస్ను, హౌరా-పాండిచ్చేరి-హౌరాల మధ్య తిరిగే నెంబర్ 12868/69 వీక్లీ ఎక్స్ప్రెస్ను, కనా ్యకుమారి నుంచి పూణే పూణే వెళ్లే నెంబర్ 16382 జయంతి ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను చిత్తూరులో నిలపాలని ప్రయాణికులు రైల్వే శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే ప్రస్తుతం వేలూరు-చెన్నై- వేలూరుల మధ్య తిరిగే రైలు సర్వీసులను చిత్తూరు/పాకాల వరకు పొడిగించాలని, చిత్తూరు- చెన్నైల మధ్య డైరెక్టర్ రైలు సర్వీసులను నడపా లని, కాట్పాడి-తిరుపతి మధ్య డబుల్లైన్ నిర్మా ణం పనులు చేపట్టాలని, చిత్తూరులో పిసిఆర్ కళాశాల వద్ద ద్విచక్ర వాహన దారుల సౌకర్యార్థం ఆర్యుబి నిర్మించాలని చిత్తూరు వాసులు రైల్వేకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభలతీర్థ మహోత్సవానికి ముస్తాబవుతున్న రుద్రప్రభలు

**అంబాజీపేట,జనవరి 14,ప్రభాతవార్త:** తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాలను పురష్కరించుకుని కోనసీమ వ్యాప్తంగా జరిగే ప్రభల తీర్థం,మహోత్సా వాలకు ఈశ్వర రూపాలతోకూడిన రుద్రప్రభలు ముస్తాబవుతున్నాయి. కోనసీమలో సుమారు 80 గ్రామాల్లో ఈ ప్రభల తీర్థం జరుగుతున్నప్పటికీ సంక్రాంతి మరునాడు కనుమరోజున జగ్గన్నతోటలో నిర్వంహించే తీర్థంలో ఏకాదశరుద్రులను దర్శించుకునేందుకు వేలాదిగా జనం తరలివస్తారు.

**జిల్లాలో ఎత్తైన ప్రభలు:** సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ప్రభలతీర్థ మహోత్స వాలను డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ అంబాజీపేట మండలంతో పాటు జిల్లాలోని పలు ప్రదేశాలలో నిర్వహిస్తారు. మండలంలోని వాకలగరువు,తొండవరం గ్రామాల్లో ఒకేసారి సుమారు 100 నుండి 150 మంది మోసే బరువైన,ఎత్తైన ప్రభలను తయారుచేస్తారు.సుమారు 46 అడుగుల ఎత్తైన ప్రభలను తయారుచేసి కొబ్బరి తోటలు,నీరుపారే కాలువలను దాటుకుంటూ తీర్థం జరిగే ప్రదేశానికి మోసుకువస్తారు.

**జగ్గన్నతోటలో కొలువుదీరే ఏకాదశరుద్రులు వీరే...**

అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు-చెన్నమల్లేశ్వరస్వామి, గంగలకుర్రు అగ్రహారం-వీరేశ్వర స్వామి,పుల్లేటికుర్రు-అభినవ వ్యాఘ్రేశ్వరస్వామి,వ్యాఘ్రేశ్వరం- వ్యాఘ్రేశ్వర స్వామి, మొసలపల్లి- మధుమాసాంత భోగేశ్వర స్వామి,కె.పెదపూడి- మేనకేశ్వరస్వామి, ఇరుసుమండ- ఆనంద రామేశ్వరస్వామి, ముక్కామల- రాఘవేశ్వరస్వామి, వక్కలంక-కాశీ విశ్వేశ్వరస్వామి,అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి,అయినవిల్లి మండలం నేదునూరి నుండి చెన్నమల్లేశ్వరస్వామివార్లు కొలువుదీరుతారు. 9 ప్రభలు రోడ్డు మార్గం ద్వారా తీర్థం జరిగే జగ్గన్నతోటకు రాగా, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం ప్రభలు వరిచేలను త్రొక్కుకుంటూ, పిల్లాకాలువలను దాటుకుంటూ, అప్పరకౌశికను దాటుకుని తీర్థానికి చేరుకుంటాయి. ఈ రెండు ప్రభలు తీర్థానికి వచ్చే,తిరిగి వెళ్ళే దృష్యాలను ఊరి బిగబట్టి వీక్షిస్తారు. తీర్థంలోకి అందరికంటే ముందుగా మొసలపల్లి మధుమాసాంత భోగేశ్వరస్వామి చేరుకుని మిగిలిన ప్రభలకు స్వాగతం పలుకుతారని ప్రతీక. తీర్థంలోకి అన్ని ప్రభలు చేరిన తర్వాత 11 ఈశ్వర రూపాలలో అత్యంత శక్తివంతమైన వ్యాఘ్రేశ్వరుడి అధ్యక్షతన సమావేశం నిర్వహించి లోక కల్యాణార్థం చర్చిస్తారని వేదపండితులు చెబుతారు.అనంతరం వరుసక్రమంలో ప్రభలు తీర్థం జరిగే ప్రదేశాన్ని వీడతాయి.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఎత్తైన ప్రభలు (ఫైల్)

# ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు రక్తహీనత పరీక్షలు

## సంక్రాంతి తరువాత స్క్రీనింగ్ టెస్ట్‌లు ప్రారంభం

## 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పరీక్షలను సంక్రాంతి పండుగ తరువాత నుంచి ప్రారంభించాలని భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూల్స్‌లోని 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించనున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు సంక్షేమ పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించడానికి జిల్లాస్థాయిలో విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఒక నోడల్ బృందాన్ని ఏర్పాటు చేసి అనంతరం స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. జిల్లాను యూనిట్‌గా తీసుకుని మండలాల వారీగా ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్లు ఏర్పాటు చేయనున్నారు. 7 రోజుల్లో జిల్లాలోని అన్ని బడుల్లో ఉన్న విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా టార్గెట్‌ను నిర్ధారించారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా హిమోగ్లోబిన్ కిట్లను ఆయా జిల్లాల టీకా నిర్వహణ అధికారులకు పంపించారు. హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటారు కాబట్టి.. ఆయా జిల్లాలకు ఎక్కువ కిట్లను పంపిణీ చేయగా.. మిగిలిన జిల్లాలకు కొంచెం తక్కువగా కిట్లను పంపించినట్లు తెలిసింది. అయితే విద్యార్థులకు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లను మూడు అంశాలను రికార్డు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. ప్రతి విద్యార్థిని పరీక్షించిన అనంతరం ఆ విద్యార్థికి సంబంధించిన రక్తహీనత స్వల్పంగా ఉందా? మధ్యస్థంగా ఉందా? లేకపోతే తీవ్రంగా ఉందా? అనేది నమోదు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు.

ఇందులో రక్తహీనత తీవ్రంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తక్షణమే వైద్య సేవలను అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.



# ఆంక్షలు ఉన్నా జోరుగా కోడి పందాలు పేకాట జూదాలు

**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో సంక్రాంతి సందర్భంగా ఎన్ని ఆంక్షలు ఉన్నా కోడి పందాలు-పేకాట జూదాలు యధావిధిగా మొదలయ్యాయి. కోర్టులో వేసిన ఫిర్యాదు కారణంగా కోర్టువారి ఆదేశాలతో పందాలు నిరోధిస్తామని ప్రకటించిన పోలీసులు పూర్తిస్థాయిలో ఈశిబిరాలను కట్టడి చేయటంలో విఫలం అవుతు న్నారు. అయితే ఆదివారం భోగి రోజున జగ్గ య్యపేట సర్కిల్ పరిధిలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్లలో రెండు కేసుల వంతున మొత్తం 8 కాక్‌ఫైట్ కేసులు నమోదు చేసినట్లు సిఐ జానకిరామ్ ప్రభాతవార్తకు తెలిపారు. 16 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి 16 కోడిపుంజులను స్వాధీ న పర్చుకున్నట్లు చెప్పారు. చిల్లకల్లు-షేర్‌మ హ్మద్‌పేట- బూదవాడ- జగ్గయ్యపేటల్లో జోరుగా కోడి పందాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. భారీ బెట్టింగ్స్‌తో కత్తులు కట్టి పందాలు జరిపారు. కత్తివేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌనముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడుముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యంపాలైంది. ఒకపక్క పాలకులు, మరోపక్క ఉన్నతాధికారుల ఆదేశాల నడుమ పోలీసులు సత మతమవుతున్న పరిస్థితులు సుస్పష్టం అవుతున్నాయి.

## రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రీఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి.

రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

కాగా ఇటీవల కేంద్రం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్‌ను సవరించిన కారణంగా అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

# రోడ్లపై వాహనాల బారులు

## జాతీయ రహదారులపై ఎడతెగని రద్దీ

## సంక్రాంతి ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. ఈ పండుగను జరుపు కోవడానికి నగర వాసులు భారీ సంఖ్యలో పల్లె బాట పట్టారు. సొంతూళ్లలో పండుగను జరుపుకోవడానికి వ్యక్తిగత వాహనాలలో పయనమయ్యారు. దీంతో జాతీయ రహదారులపై వాహనాల సంఖ్య పెరిగి గంట ప్రయాణానికి గంటల పాటు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై శుక్ర, శని, ఆదివారాల్లో రికార్డు స్థాయిలో వాహనాలు ప్రయాణించాయి. దీంతో రద్దీ తీవ్రమై వాహనచోదకులతో పాటు ప్రయాణికులు కూడా ఇబ్బంది పడ్డారు. సాధారణంగా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్‌కు కారులో ప్రయాణానికి కేవలం గంట సమయం మాత్రమే పట్టేది. కాగా, ప్రస్తుతం సంక్రాంతి రద్దీ నేపథ్యంలో నాలుగు గంటల దాకా పడుతోందని వాహనదారులు వాపోతు న్నారు. సంక్రాంతి ప్రయాణికుల రద్దీతో పాటు ఈ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి దండుమల్కాపురం వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ పనులు జరుగు తుండటం కూడా వాహనదారుల ఇక్కట్లకు కారణమైంది. చౌటుప్పల్ పురపాలిక పరిధిలో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా ముం దుకు సాగాయి. దీంతో వాహనాలను క్రమబద్ధీక రించడానికి పోలీసులు నానాయాతన పడాల్సి వచ్చింది. ప్రధానంగా చౌటుప్పల్ వద్ద అండర్ పాస్ లేకపోవడం కూడా వాహనదారుల ఇబ్బం దులకు కారణమవుతోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్‌ప్లాజా వద్ద శుక్ర, శని, ఆదివారాల్లో దాదాపు లక్షకు పైగా వాహనాలు ప్రయాణించి ఉండవచ్చని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు.

## ప్రభుత్వంపై కుట్రలు చేసే పార్టీని ప్రజలే మట్టి కరిపిస్తారు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు చేసే ఏ పార్టీ అయినా తెలంగాణలో నామ రూపాలు లేకుండా ప్రజలే చేస్తారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా.అద్దంకి దయాకర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లా డుతూ బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బిజెపికి, టిఆర్ఎస్‌కు మధ్య ఉన్న మైత్రిని మరోసారి బయటపెట్టిందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అనైతిక రాజకీయంపై మాకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఈ రెండు పార్టీలకు మించిన రాజకీ యం చేయగల శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలే అన్ని విధాలుగా కాపాడుకుంటారన్నారు. తెలంగాణ ప్రభుత్వంవైపు కన్నెత్తి చూసినా, హాని చేయాలని తలపించినా ప్రజలే సమాధానం చెప్తారన్నారు.




ఆదివారం పెద్దన్నకు పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పిస్తు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నేతలు

# సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నేత కామ్రేడ్ పెద్దన్న ఇక లేరు

## ఉద్యమ సూరీడుకి ఘనంగా అంతిమ యాత్ర

## చివరి శ్వాస వరకు పేదలకు అండగా నిలిచిన నేత

**అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో:** ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, అనంతపురం జిల్లాలో సుదీర్ఘ కాలం ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ పెద్దన్న (75) ఆదివారం ఉదయం వేకువ జామున 2 గంటలకు గుండె పోటుతో మరణించారు. అనంతపురం నగరంలోని నాల్గవ రోడ్‌లో ఆయన స్వగృహం వద్ద పెద్దన్న పార్థివ దేహానికి పలువురు నేతలు, ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, న్యాయవాదులు ఐదుకల్లు రవీంద్రరామ్ కుమార్, రవి, సిపిఎం జిల్లా నేతలు ఓబులు, రాంభూపాల్, వైసీపీ నాయకులు ఫయాజ్, వీర రామకృష్ణారెడ్డి, సిపిఐ నాయకులు లింగమయ్య, రాజారెడ్డి, నారాయణస్వామి, పలు ప్రజా సంఘాలు, ఉద్యమ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. యువకుడిగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి సారథ్యంలో పని చేయడం మొదలెట్టారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా ప్రజా ఉద్యమం కోసం కృషి చేశారు. అనంతపురం పట్టణంలో ఇండ్లు లేని పేదలకు యువజన కాలనీతో మొదలుకొని స్టాలిన్, రజక నగర్, మండ్ల సుబ్బారెడ్డి (ఎంఎస్) నగర్‌వరకు వేలాది మందికి ఇంటి వసతి కల్పించారు. ఎన్‌జిఓ నాయకునిగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేశారు. పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో పంప్ మెకానిక్‌ల రాష్ట్ర సంఘాన్ని, తెలుగు గంగ హెచ్ఆర్ వర్కర్స్ యూనియన్‌లకు సారథ్యం వహించారు. ఆయిల్‌ఫెడ్ కార్మికుల, హమాలీలను ఆర్గనైజ్ చేశారు. రజకవృత్తిదారుల సంఘాలకు బాసటగా నిలిచారు. కోఆపరేటివ్ సొసైటీ నడుపుతున్నారు. గత 2 సంవత్సరాలు నుంచి గుండె సంబంధించిన ఆరోగ్య సమస్యలతో దూర ప్రయాణాలు చేయలేకపోయినప్పటికీ అనంతపురంలోని ప్రజా కార్యకలాపాలలో చివరి క్షణం వరకు పాల్గొన్నారు. కాగా కామ్రేడ్ సి.పెద్దన్న పార్థివ దేహానికి ఘనంగా అంతిమ యాత్ర నిర్వహించి రజకనగర్ పార్క్ స్థలంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# అన్నదాతలను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** అన్నదాతలను నకిలీ విత్తనాలు నట్టేట ముంచుతున్నాయి. తెలంగాణలో కోతలు కోసే సమయం వచ్చినా వివిధ జిల్లాల్లో వరి చేలల్లో సగం పంట మాత్రమే కాపునకు వస్తుండటం రైతుల కంట నీరు తెప్పిస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 1224 రకానికి చెందిన వరి విత్తనాలను కొందరు రైతులు కొనుగోలు చేశారు. మంగళ సీడ్ 1224 రకంలో నకిలీ సీడ్‌లో లాట్ నెంబరు 7796, 7792/3ని కొనుగోలు చేశారు. 150 రోజుల కాలం కలిగిన ఈ విత్తనాలు ఇప్పటికే కోతకు రావాల్సి ఉంది. కానీ చేలల్లో సగం పంట కోతకు రాగా, మరి కొంత ఇప్పుడే పిలకలు వేస్తుండటం గమనార్హం. దీంతో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయినట్లు పలువురు వాపోతున్నారు. వరి చేలుకు పెట్టి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యాతమవుతున్నారు. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు నష్టపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ విధంగానే వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గంలోని చెన్నారావుపేట్ మండలంలోని కొందరు రైతులు పెద్ద మొత్తంలో 1224 వరి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పొలాల్లో ఇంత వరకూ పంట చేతికి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగు చేసిన చేలో సగం కంకులు వేయడంతో తాము నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీనిపై సంబంధిత రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# అన్ని విధాలా అండగా ఉంటా..

## మల్లేశ్ కుటుంబానికి మాజీమంత్రి కెటిఆర్ పరామర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** బిఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో మల్లేశ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కెటిఆర్ మల్లేశ్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి కెటిఆర్ నివాళులర్పించారు. మల్లేశ్ కుటుంబానికి కెటిఆర్ మనోధైర్యం కల్పించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మల్లేశ్ కుటుంబానికి పార్టీ తరఫున రూ.5లక్షల సాయాన్ని అందజేశారు.

# సంక్రాంతికి రికార్డు స్థాయిలో టిఎస్ ఆర్టీసి బస్సులు

## శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది గమ్యస్థానాలకు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతికి టిఎస్ఆర్టీసి బస్సులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క శనివారమే రికార్డు స్థాయిలో 1861 బస్సులను సంస్థ వివిధ ప్రాంతాలకు నడిపింది. అందులో 1127 సిటీ బస్సులు కాగా, మిగతా బస్సులను ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న కరీంనగర్, వరంగల్, విజయవాడ, ఖమ్మం తదితర రూట్లలో తిప్పడం జరిగింది. సంక్రాంతి సందర్భంగా 4484 ప్రత్యేక బస్సులను నడపాలని సంస్థ ప్లాన్ చేయగా, ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో ఈనెల 11, 12, 13 తేదీల్లోనే 4400 ప్రత్యేక బస్సులను నడిపింది.

దీంతో శనివారం వరకు మొత్తంగా 6261 ప్రత్యేక బస్సులను నడపడం జరిగింది. ఆదివారం కూడా 652 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా, మధ్యాహ్నం వరకు 450 బస్సులను సంస్థ తిప్పింది. కాగా, శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది ప్రయాణికులను సంస్థ సిబ్బంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగా అందులో సగం మంది మహిళా ప్రయాణికులే ఉన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో సంక్రాంతికి ఎలాంటి ఘటనలు జరురగకుండా ప్రశాంతంగా ప్రయాణికులను సొంతూళ్లకు సంస్థ చేర్చింది. తొలిసారిగా బస్‌భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచింది. సంక్రాంతికి ప్రశాంతంగా ప్రజలను సొంతూళ్లకు చేర్చడంలో పాలుపంచుకుంటున్న టీఎస్ఆర్టీసీ సిబ్బంది, అధికారులు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారనీ భవిష్యత్తులోనూ ఇదే తరహా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తారని ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం



**వేములవాడ, ప్రభాతవార్త:** దేవుడు అందరివాడని.. రాజకీయాలకు వాడుకోవడం సరికాదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా వేములవాడకు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రైతులు బాగుండాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడంపై మండిపడ్డారు. హిందూ సంస్కృతి ఉన్న ప్రతీ ఒక్కరూ దేవుళ్లను గౌరవిస్తారని, బిజెపి మాత్రం దేవుడు తమ సొంతం అన్నట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. దేశంలో ఆరు శాస్త్రాలు, 18 పురాణాలు, 12 ద్వాదశ, 12 జ్యోతిర్లింగాలు, 4వేదాలు, నలుగురు జగద్గురులు ఉన్నటువంటి దేశంలో వాళ్ల చేతుల మీదుగా రామాలయం ప్రారంభం చేయాల్సి ఉండగా, ప్రధానమంత్రి చేయడం బాధాకరమని అన్నారు. పవిత్ర భారత దేశంలో దేవుళ్లను రాజకీయాలకు వాడుకుంటున్నారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ హిందువులకు వ్యతిరేకమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యాకోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలి

## మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 14, ప్రభాతవార్త:** వృత్తి విద్యా ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేసి ఆర్.కృష్ణయ్య చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు 2008లో పూర్తి ఫీజులు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టారని, కాగా 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సగం గోంతు కోస్తూ ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టిందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందలాది ఉద్యమాలు చేపట్టినా పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ఇప్పుడైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను అమోదించి విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేయాలని ఆయన మంత్రిని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, ఇతర డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దుర్గమ్మ సన్నిధిలో భోగి సంబరాలు



భోగి సంబరాల్లో ఆలయ అధికారులు, బోర్డు సభ్యులు, వైదిక కమిటీ

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో సంక్రాంతి సంబరాల్లో భోగి సందర్భంగా ఉదయం ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, పాలక మండలి సభ్యులు మరియు వైదిక కమిటీ సభ్యులు, ఆలయ ఇంజనీర్లు, ఆలయ ఈవో మరియు సహాయక ఈవో, పర్యవేక్షలు మరియు ఇతర సిబ్బంది మహా మండపం ఏడవ అంతస్తులో పెద్ద రాజగోపురం ఎదురుగా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, బొమ్మల కొలువు ప్రారంభించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు బొమ్మల కొలువు వివిధ వర్ణముల ముగ్గులు, అయోధ్య రామమందిరం ముగ్గు, ఎద్దుల బండి, కోడిపుంజులు, రైతు, నాగలి, గుడిసె, రోకలి, చెరుకు గడలి ముగ్గు తదితరాలతో పండుగ సంబరాల్లో భక్తులు కూడా విశేషముగా పాలుపంచుకున్నారు. సాయంత్రం 5 గంటలకు పెద్ద రాజగోపురం ఎదురుగా ఉన్న స్థలంలో చిన్న పిల్లలకు బోగిపళ్లు పోశారు. డా.కప్పగంతు రామకృష్ణ ప్రవచనం చేయగా, అనంతరం ఆయనకు ఆలయ ఈవో కె.ఎస్ రామారావు అమ్మవారి చిత్రపటం అందచేశారు.

**గోదాదేవి కల్యాణం :** ఇంద్రకీలాద్రి దిగువ భాగం రైల్వేస్టేషన్ సమీపంలో పూర్ణానందం పేటలో శ్రీకోదండ రామ శ్రీ ఆంజనేయస్వామివార్ల దేవస్థానంలో ఆదివారం సంక్రాంతి పండుగ సంబరాల్లో బోగి పండుగ రోజున ఆలయార్చకులు రాఘవ గోపి, అగ్నిహోత్రం నారాయణాచార్యులు, షణ్ముఖశర్మ, వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మరియు ప్లానింగ్ కమీషన్ ఛైర్మన్ మల్లాది విష్ణు పాల్గొని కళ్యాణ మూర్తులకు వస్త్రప్రదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాలుపంచుకున్నారు.

## సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా

# రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలి

### ఫోన్‌లో మంత్రి ఉత్తమ్‌ను కోరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా రైతుల ప్రయోజనాల కోసం రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం ఫోన్‌లో కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్‌ల నుంచి 1.50 టిఎంసిల నీటిని పంప్ చేయాలని కోరారు. సిద్దిపేట రైతాంగం యా సం గి పంటకు సాగునీరు లేక అందోళన చెందుతు న్నారని వెంటనే రంగ నాయకసాగర్‌లోకి నీటిని విడుదల చేయాలని కోరా రు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రిని కలిసి రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. 45 నుంచి 55 వేల ఎకరాల పంట దిగుబడి పెరిగి సాగునీరు లేక రైతాంగం ఆందోళన ఉన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఫోన్‌లో వివరించారు. గత మూడు యేండ్ల నుంచి జిల్లాలోని సాగు భూములకు రంగ నాయకసాగర్ ద్వారా సాగునీరు అంద జేయడం జరిగిందని దీంతో పంట దిగుబడి పెరిగి రైతులు సంతోషం నిండిందన్నారు. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్‌లో లేక రైతులు అందోళన చెందు తున్నారని వివరించారు. యాసంగికి నీరు అందించాలంటే 3 టిఎంసిల నీరు ఉండాలని కానీ ప్రస్తుతం రంగ నాయకసాగర్ రిజర్వాయర్‌లో 1.50 టిఎంసి మాత్రమే ఉందన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత ఉన్న మిడ్ మానేరు నుంచి లేదా అనంతగిరి రిజర్వాయర్ నుంచి వెంటనే 1.50 టిఎంసిల నీటిని రంగ నాయకసాగర్‌లో పంపింగ్ చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో చర్చించి నీటి పంపింగ్‌కు అదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు మాజీమంత్రి హరీశ్‌రావు తెలిపారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి

## ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ సెక్రటరీ జనరల్ సదానందంగౌడ్


**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 30 యేళ్లకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తాను విద్యా, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి సదానందంగౌడ్ తెలిపారు. సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు కర్నూల్‌లో జరగగా.. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్న సదానందంగౌడ్‌ను సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి అనేక ఉద్యమాలతోపాటు ప్రభుత్వాలకు సలహా సూచనలు ఇస్తుందని సదానందం తెలిపారు. కాలానుగుణంగా విద్యలో, బోధనలో, తరగతి గదుల మౌలిక సదుపాయాలు తదితర అంశాల మీద విస్తృతంగా పరిశోధనచేసి ఆ పత్రాలను సమాజం, ప్రభుత్వాల ముందు ఉంచుతుందన్నారు. నిరంతరం అధ్యయనశీలిగా క్షేత్రస్థాయిలో సమస్యలను సదానందం గౌడ్ స్వయంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో సత్సంబంధాలను కలిగి ఉన్నారని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి తెలిపారు. ఇది ఎస్‌టీయూ టీఎస్‌కి లభించిన గౌరవమని అభివర్ణించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆయనకు శుభాకాంక్షలు తెలిపిందన్నారు.




# టి20ల్లో కెప్టెన్ రోహిత్ రికార్డ్!

**ఇండోర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టి20 క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న రెండో టి20లో హిట్‌మ్యాన్ ఈ ఫీట్‌సాధించాడు. 2007లో భారత్ తరపున అంతర్జాతీయ టి20లత్లోకి అరంగేట్రంచేసిన హిట్‌మ్యాన్ తాజా మ్యాచ్‌తో 150 టి20 మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడినప్లేయర్లలో రోహిత్‌శర్మ తర్వాత ఐర్లాండ్‌ప్లేయర్ స్టిర్లింగ్ ఉన్నాడు. ఇప్పటివరకూ స్టిర్లింగ్ 134 మ్యాచ్‌లు ఆడగా మరోఐర్లాండ్ ప్లేయర్ డాకర్లల్ 128 మ్యాచ్‌లు పాకిస్థాన్ బ్యాటర్ షోయబ్ మాలిక్ 124, న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్తిల్ 122 తర్వాత స్థానాల్లో ఉన్నారు. 2010లోనే అంతర్జాతీయ టి20ల్లోకి అరంగేట్రంచేసిన కోహ్లీ ఇప్పటివరకూ 116 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ 44 పరుగులుచేస్తే టి20ల్లో అత్యధిక పరుగులుసాధించిన టీమిండియా కెప్టెన్‌గా రికార్డుసాధిస్తాడు. మరో 147పరుగులుచేస్తే టి20ల్లో నాలుగువేల పరుగులు మార్క్‌ను అందుకున్న రెండో భారత ప్లేయర్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ కోహ్లీ మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేస్తే టి20ల్లో విజయవంతమైన కెప్టెన్‌గా రోహిత్ రికార్డు సాధిస్తాడు.

# క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ తన కెరీర్‌లో చివరి బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్ ముగించాడు. 2022లతో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్ తాజాగా క్రికెట్ ఆటకే వీడ్కోలు చెప్పాడు. బిగ్‌బాష్ లీగ్ ప్రారంభం అయినప్పటినుంచి గత 13 సీజన్లుగా మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టుకు ఆడాడు. ముందురోజు మెల్‌బోర్న్ రెనెగేడ్స్, మెల్‌బోర్న్ స్టార్స్ జటమల్ధ్య జరిగిన మ్యాచ్ పించ్‌కెరీర్‌లో చివరిమ్యాచ్.దీనితో రెనెగేడ్స్ యాజమాన్యం పించ్‌కు ఘన వీడ్కోలు పలికింది. పించ్ తన ప్రొఫెషనల్‌క్రికెట్‌కు వీడ్కోలు పలికితే మేనేజ్‌మెంట్ ఆతడి జెర్సీకి కూడా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఇక ఫించ్ ధరించే ఐదోన ఎంబరు జెర్సీని గ్యాలరీలో ప్రదర్శిస్తామని వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో ఒక ఆటగాడిజెర్సీని మరెవ్వరికీ కేటాయించకపోవడం అనేది ఇదే తొలిసారి. ఫించ్ చివరిమ్యాచ్ సందర్భంగా మెల్‌బోర్న్‌లోని డాక్‌ల్యాండ్స్ స్టేడియాన్ని జెర్సీ రంగు అయిన ఎరుపురంగులోకి మార్చేసింది. చివరిసారిగా ఎంట్రీ సందర్భంగా గ్రౌండ్‌లో విస్తృత ఏర్పాట్లుచేసింది. అయితే తన చివరిమ్యాచ్‌లో ఫించ్ డకౌట్ అయ్యాడు. మూడు బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే పెవిలియన్ చేరాడు. మ్యాచ్ తర్వాత ఫిచ్ భావోద్వేగానికి లోనయ్యాడు. కొత్తతరం క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వాల్సిన టైమ్ వచినచందని, మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టుభద్రమైన చేతుల్లో ఉందని అన్నాడు.

# ఫైనల్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

**కౌలాలంపూర్:** మలేసియా ఓపెన్ 2024 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరరెడ్డి, చిరాగ్‌శెట్టిల పోరాటం ఫైనల్‌లో ముగిసింది. అనుకోని తప్పిదాలతో ఫైనల్‌మ్యాచ్‌లో ఓడిన భారత ద్వయం తృటిలో టైటిల్ వదిలేసుకుని రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచినచంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత ద్వయం 21-9, 18-21, 17-21 తేడాతో చైనాజ ఓడీ లింగ్‌వు కెంగ్ వాంగ్‌చాంగ్ చేతిలో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో తొలిసెట్‌ను గెలుచుకుని జోరుచూపించిన భారత ద్వయం అనూహ్యంగా



చివరిరెండుసెట్లలో ఓటమి పాలయింది. తొలిసెట్‌లోనే భారత ద్వయం ఆధిపత్యం చెలాయించింది. సూపర్‌గేమ్ ప్లాన్‌తోవచ్చిన సాత్విక్ చిరాగ్‌చైనా జోడీ బలహీనతలపై దెబ్బకొడుతూ పాయింట్లు సాధించారు. పదేపదే ప్రత్యర్థి శరీరాలపై దాడిచేసిన భారత జోడీ వారు తప్పిదాలుచేసేలా ఒత్తిడి తెచినచంది. దాంతో భారత్ ద్వయం 21-9తో తొలిసెట్ సాధించింది. రెండోసెట్‌లో చైనాజోడీ నేలకు కొట్టిన బంతిలాగా పుంజుకుంది. భారత ఆటగాళ్ల బలహీనతలను టార్గెట్‌చేస్తూ పాయింట్లు సాధించింది. సెకండ్‌సెట్ ఫస్టాఫ్ ముగిసేసరికి చైనా జోడీ 11-6తో భారీ ఆధిక్యం సాధించింది. ఈక్రమంలో వరుసపాయింట్స్‌సాధించిన భారత్ ద్వయం ఆధిక్యాన్ని 14-12కు తగ్గించింది. ఇక్కడినుంచి మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఇరుదేశాల జట్లు నువ్వానేనా అన్నట్లు ఆటను కొనసాగించారు. దాంతో ఒక్కో పాయింట్‌తో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. దాంతో చైనా ఆధికన్యం 19-18వరకూ ఒక్కపాయింట్‌గానే మారింది. ఈపరిస్థితుల్లో చైనా జోడీలో పట్టుదలమరింతపెరిగి వరుసగా రెండుపాయింట్లు సాధించి 21-18తో సెట్‌ను కైవసంచేసుకుంది. ఇక డిసైడర్ సెట్‌లో కూడా ఇరుదేశాల ఆటగాళ్లు హోరాహోరీ తలపడ్డారు. చైనా జోడీ 21-17తో మూడోసెట్ గెలవడంతో మ్యాచ్‌ను టైటిల్‌ను గెలుచుకుంది.

# ఐపిఎల్‌కోసమే ఇషాన్‌కిషన్ డ్రామాలు

## పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ చురకలు




**ముంబయి:** టీమిండియా యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ ఐపిఎల్‌కోసమే డ్రామాలడుతున్నాడని పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ చురకలు వేసాడు. కెరీర్‌ప్రారంభంలోనే ఇషాన్‌కు మానసిక అలసట ఏమిటి అని ప్రశ్నించాడు. ఐపిఎల్ 2024లో ఫ్రెష్‌గా బరిలోకి దిగేందుకు ఆతడు మానసిక అలసట పేరిట డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించాడు. అంతర్జాతీయక్రికెట్‌కంటే ఆతనికి ఐపిఎల్ ఎక్కువైందని మండిపడ్డాడు. మానసికంగా అలిసిపోయానని తనకు విశ్రాంతికావాలని దక్షిణాఫ్రికా పర్యటననుంచి ఇషాన్ కిషన్ తప్పుకున్నాడు. మిత్రులతో దుబాయ్‌లో చిల్ అయిన ఇషాన్ ఎలాంటి అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతిలో పాల్గొనడం కూడా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇండియా ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరంగా ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటంలేదు. దీనితో ఇంగ్లండ్‌సిరీస్‌కు ఇషాన్‌ను పక్కనపెట్టారు. ఆతనిస్థానంలో ధ్రువ్ జురెల్‌కు ఛాన్స్ ఇచ్చారు. ఈక్రమంలోనే పాక్‌క్రికెటర్ ఇషాన్ నాటకాలు ఆడుతున్నాడని విమర్శించాడు. కెరీర్‌లో6 ఉన్న ఆటగాడు మానసిక అలసటకు గురికావడం ఏంటో నాకు అర్థం కావడంలేదని, భారత జట్టులోరోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మానసిక అలసటకు గురవుతున్నారని ఐపిఎల్‌తోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కూడా ఆడుతున్నారని గుర్తుచేసాడు. కానీ వారుఎప్పుడూ మానసిక అలసటతో విశ్రాంతి తీసుకోలేదని అన్నాడు. ఐపిఎల్‌కోసమే కిషన్ బ్రేక్ తీసుకున్నట్లు అనుమానంగా ఉందని భారత్ జట్టుకంటే ఐపిఎల్ ఆడటమే ఆతడు గొప్పగా భావిస్తున్నాడనిపిస్తోందని చురకలువేసాడు.



# జొకోవిచ్‌కు గట్టిపోటీ ఇచ్చిన టీనేజర్ ప్రిజిమిక్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగినప్రపంచనెంబర్‌వన్ సీడ్ నొవాక్ జొకోవిచ్‌కు తొలి రౌండ్‌లోనే గట్టిపోటీ ఎదురయింది. క్రోయేషియాకుచెందిన 18 ఏండ్ల కుర్రాడు డినో ప్రిజిమక్ సెర్బియా ఆటగాడికి అంత ఈజీగా లొంగలేదు. మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత రాడ్ లీవర్‌ఎరీనాలో ఆదివారంజరిగిన పురుషుల తొలిరౌండ్ మ్యాచ్‌లో జకోవిచ్ 6-2, 6-7. 6-3,6-4 తేడాతోప్రిజిమిక్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు.

తొలతిసెట్ ఓడిపోయిన తర్వాత క్రోయేషియా కుర్రాడు పుంజుకని అద్భుతపోరాటపటిమతో రెండోసెట్‌ను సొంతంచేసుకోవడంతోపాటు తర్వాతకూడా జొకోను పరుగులుపెట్టించాడు. జోకో గెలిచినా ప్రిజిమిక్ పోరాటం ఫ్యాన్స్‌ను కట్టిపడేసింది. సుమారు నాలుగు గంటలపాటు ఈ మ్యాచ్ కొనసాగింది. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జొకో టెన్నిస్‌లో అరంగేట్రం చేసేనాటికిప్రిజిమిక్ పుట్టలేదు. 2005లోజొకోగ్రాండ్ స్లామ్‌టోర్నీల్లో తొలిమ్యాచ్ ఆడాడు.

అప్పటికి డినో వయసు సరిగ్గా ఏడునెలలు మాత్రమే. తన అనుభవం కంటే తక్కువ వయసున్న కుర్రాడితో ఆడిన జొకో తొలిరౌండ్‌లో అందరూ అనుకున్నట్లే దూకుడుగా ఆడాడు. కానీ రెండో రౌండ్‌లో ప్రిజిమిక్ పుంజుకుని జొకోకు షాక్ ఇచ్చాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాత జొకో ప్రిజిమిక్‌పై ప్రశంసలు కురిపించాడు. ప్రిజిమిక్‌కు ఇదే గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ కావడం గమనార్హం.




# ప్రామాణిక తగ్గింపులపై బడ్జెట్ కసరత్తులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** ప్రతిసారీ బడ్జెట్‌లో ఆదా యపు పన్ను తగ్గింపుపై జీతాల వర్గం ఎన్నో ఆశలు పెట్టుకుని, ఎన్నికల సంవత్సరం కాగానే అంచనాలు మరింతగా పెరుగుతాయి. జీతం పొందిన తరగతికి ఆదాయపు పన్నులో అతిపెద్ద ఉపశమనం స్టాండర్డ్ డిడక్షన్. ఇందులో చివరి మార్పును 2019 మధ్యంతర బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ చేశారు. ఇప్పుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1 ఫిబ్రవరి 2024న మధ్యంతర బడ్జెట్‌ను సమ ర్పించబోతున్నప్పుడు, ఆమె జీతాలు తీసుకునే వర్గాల వారికి ఈ ఉపశమనాన్ని పెంచుతారా? లేదా అన్నది చూడాలి. జీతం పొందిన వ్యక్తులు స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం దీని పరిమితి రూ.50వేలు. ఇప్పుడు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే పన్ను చెల్లింపుదారులకు కూడా ఉంది. ప్రజలు ఎలాంటి రుజువు లేకుండా తమ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం నుండి స్టాండర్డ్ డిడక్షన్ క్లెయిమ్ చేసుకోవచ్చు. కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయంపై 'జీరో టాక్స్'. వాస్తవంగా రూ.7.5 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను రహితంగా చేస్తుంది. ఇందిరా గాంధీతో అనుబంధం స్టాండర్డ్ డిడక్షన్‌కి మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కూడా సంబంధం ఉంది. ఆమె ప్రభుత్వ హయాంలో 1974 బడ్జెట్‌లో తొలిసారి స్టాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. మొదట్లో జీతాలు, పెన్షనర్ల పన్ను భారాన్నీ



తగ్గించేందుకు తీసుకొచ్చారు. కానీ 2004-2005లో, ఆదాయపు పన్ను ప్రక్రియను సులభతరం చేయడానికి పన్ను వ్యవస్థ నుంచి తొలగించారు. అయితే 2018లో ప్రభుత్వం దానిని పునరుద్ధరించింది. 2018 సంవత్సరంలో స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.40 వేలుగా ఉంచారు. 2019 బడ్జెట్‌లో దీనిని రూ.50 వేలకు పెంచ గా, 2023 బడ్జెట్‌లో 'కొత్త పన్నుల విధానం'లో కూడా ఈ ప్రయోజనం కల్పించబడింది. ఆదాయ పన్ను చట్టం 1961, సెక్షన్ 16 ప్రకారం స్టాండర్డ్ డిడక్షన్ అంటే పన్ను చెల్లింపుదారులకు అందించే ఫ్లాట్ తగ్గింపు ఇది వ్యక్తి మొత్తం ఆదాయంతో సంబంధం లేకుండా మినహాయింపు ఇచ్చే స్థిర మొత్తం. ప్రస్తుతం దీనిని రూ.50 వేలకు నిర్దేశించారు. భారతదేశంలో స్టాండర్డ్ డిడక్షన్ 1974లో ప్రవేశపెట్టారు. అయితే తర్వాత నిలిపివేయబడింది. యూనియన్ బడ్జెట్ 2018 దీనిని తిరిగి ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇది జీతం పొందే వ్యక్తులు, పెన్షనర్‌లకు ఇది అందుబాటు లో ఉంది. ప్రభుత్వ సంస్థ, ప్రైవేట్ కంపెనీ లేదా మరేదైనా యజ మాని నుంచి జీతం లేదా పెన్షన్ పొందే వ్యక్తు లు రూ.50వేలు స్టాండర్డ్ డిడక్షన్‌లను క్లెయిమ్ చేయవచ్చు. పాత పన్ను విధానాన్ని ఎంచుకునే వారు స్టాండర్డ్ డిడక్షన్‌ని క్లెయిమ్ చేశారని గమ నించాలి. అయితే 2023-24 ఆర్థిక సంవత్స రం నుంచి, ఈ మినహాయింపు కొత్త పన్ను విధానంలో కూడా అందుబాటులో ఉంటుంది.

# క్రిప్టోలపై విరుచుకుపడ్డ భారత్!

**ముంబై, జనవరి 14:** క్రిప్టోల్లో భారీ నష్టా లు పొందే ప్రమాదం ఉన్నప్పటికీ చాలా మంది వాటిని విడిచిపెట్టడం లేదు. అయితే భారత ప్రభుత్వం మాత్రం వీటిని ప్రోత్సహించే ఉద్దేశ్యంలో అస్సలు లేదు. ఈ క్రమం లో బినాన్స్, కుకోయిన్, ఒకెఎక్స్‌తో సహా మొత్తం 9 విదేశీ క్రిప్టో ఎక్స్ఛేంజీ లు, వర్చువల్ డిజిటల్ అసెట్ సర్వీసెస్ ప్రొవై డర్ల కోసం వెబ్ ప్లాట్ ఫారమ్‌లకు యాక్సెస్ ను భారత్ బ్లాక్ చేసింది. ఈ సంస్థలు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయు) ఇచ్చిన షోకాజ్ నోటీసులను పాటించకపోవడంతో తాజా పరిమాణం వచ్చింది. ఈ వారం ప్రారంభం లో ఆపిల్ తన యాప్ స్టోర్ నుంచి బినాన్స్, కుకోయిన్, ఒకెఎక్స్ వంటి ఆఫ్‌షోర్ క్రిప్టో ఎక్ఛేంజీలను తొలగించింది. వాస్తవానికి క్రిప్టో ఎక్ఛేంజీ సంస్థలు భారత మనీలాండరింగ్ చట్టాలను పాటించనందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి షోకాజ్ నోటీ సులు వచ్చాయి. త్వరలోనే ఈ యాప్‌ల ఆండ్రాయిడ్ వెర్షన్‌లు కూడా తీసివేయబడే అవ కాశం ఉందని నేషనల్ డైలీ నివేదించింది.



డిసెంబరు 28, 2023న ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ భారత దేశంలోని సదరు సంస్థల వ్యాపార కార్యకలా పాల గురించి వివరణ కోరింది. ఈ క్రమంలో వారి అనధికార కార్యకలాపాల గురించి, మనీలాండరింగ్ నిరోధానికి సంబంధించి చట్టాలను పాటించక పోవడం గురించి ఆందోళనలకు హైలైట్ చేసింది.

# ఆ రెండు కంపెనీల కొనుగోలుకు టాటా ఆసక్తి

**ముంబై, జనవరి 14:** దేశీయంగా టాటా గ్రూప్ అనేక వ్యాపారాల్లో కొనసాగుతున్న సంగతి విదితమే. అయితే తాజాగా మార్కెట్లో పెద్ద వాటాను కలిగి ఉన్న రెండు కంపెనీలను కొనుగోలు చేయాలని చూస్తోంది. ముందుగా టాటా కన్జ్యూమర్ కేపిటల్ ఫుడ్స్ కంపెనీలు దక్కించుకునేందుకు పెద్ద ప్రకటన చేసింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ చింగ్స్ సీక్రెట్, స్మిత్ అండ్ జోన్స్ బాండ్లను రూ.5,100 కోట్లకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దశలవారీగా 100శాతం ఈక్విటీ వాటాను దక్కించుకునేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. దీని ద్వారా కంపెనీ ఇన్‌స్టాంట్ ఫుడ్స్ విభాగంలో వేగంగా ముందుకు సాగాలని చూస్తోంది. ఇదే క్రమంలో టాటాలు ప్యాకేజ్డ్ ఆర్గానిక్ టీలు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ సప్లిమెంట్ల వ్యాపారంలో ఉన్న ఆర్గానిక్ ఇండియాను రూ.1,900 కోట్లను కొనుగోలు చేసేందుకు కచ్చితమైన ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు కూడా ప్రకటించారు. 75శాతం ఈక్విటీ షేర్ హోల్డింగ్‌ను ముందస్తుగా స్వాధీనం చేసుకుంటా మని, మిగిలిన 25శాతం వాటాను వచ్చే మూడేళ్ల లోగా తీసుకుంటామని కేపిటల్ ఫుడ్స్ కొనుగోలు గురించి టాటా కన్స్యూమర్ తెలిపింది.




వేగంగా మార్కెట్లో పెరుగుతున్న ఆర్గానిక్ ఉత్పత్తుల కేటగిరీ లో తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో పెంచుకునేందుకు తాజా డీల్ కంపెనీకి ఎంతగానో కలిసిరానుంది. ప్రస్తుతం చింగ్స్ సీక్రెట్ దేశీయ చైనీస్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉంది. చట్నీలు, బ్లెండెడ్ మసాలాలు, సాస్‌లు, సూప్‌ల వ్యాపారం లో కంపెనీకి దేశీయంగా పెద్ద మార్కెట్ ఉంది. కేపిటల్ ఫుడ్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వర్గాలలో గృహ వినియోగం కోసం ప్రత్యేకమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో బలమైన గొడుగు ప్లాట్ ఫారమ్ బ్రాండ్‌లను కలిగిఉంది. కేపిటల్ గూడ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేటగిరీల మొత్తంపరిమాణం రూ.21,400 కోట్లుగా అంచనా వేయబడింది. 2024 కోసం కేపిటల్ గూడ్స్ అంచనా టర్నోవర్ సుమారు రూ.750-770 కోట్లు అని, ఆర్గానిక్ ఇండియా అంచనా టర్నోవర్ సుమారు 360-370 కోట్ల రూపాయలని టాటా కన్స్యూమర్ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14